సూర్య 18 వ వసంతంలోకి...
www.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సోమవారం | 7 ఏప్రిల్ 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 166

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, చైత్ర శుద్ధ దశమి రా.11.14, పుష్యమి ఉ.10.00 వర్జ్యం రా.11.04 నుంచి 12.42 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.26 నుంచి 1.15 వరకు తిరిగి మ.2.53 నుంచి 3.42 వరకు



భారత ప్రధాన భూభాగాన్ని రామేశ్వరంతో కలుపుతూ అత్యాధునిక సాంకేతికతతో నిర్మించిన పాంబన్ వంతెన దేశవ్యాప్తంగా వాణిజ్యం, ఆర్థికాభివృద్ధి పెరగడానికి దోహదపడుతుందని, తమిళనాడులో పర్యటకాభివృద్ధి జరుగుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. ఈ సందర్భంగా కోస్తాతీరం రామేశ్వరంలో రూ.8.300 కోట్ల విలువైన నేషనల్ హైవే ప్రాజెక్టులకు శంకుస్థాపన, పూర్తయిన పనులను ప్రధాని ఆదివారం ప్రారంభించారు.

## పాంబన్ బ్రిడ్జితో శరవేగంగా
# పర్యాటకాభివృద్ధి

### సంతకమైనా తమిళంలో చేయండి : మోడీ వ్యంగ్యాస్త్రాలు

- పాంబన్ బ్రిడ్జ్‌ను జాతికి అంకితమిచ్చిన ప్రధాని
- రామేశ్వరం-తాంబరం కొత్త రైలును ప్రారంభించిన మోడీ
- వైద్య విద్యను తమిళ భాషలో అందించాలని సూచన
- తమిళ నేతలపై మోడీ చురకలు
- స్థానిక పేదలకు ప్రయోజనం చేకూరుతుందన్న ప్రధాని మోడీ



6 లో

## ట్రంప్, మస్క్‌కు వ్యతిరేకంగా యూఎస్ అంతటా భారీ నిరసనలు

- వాషింగ్టన్ డీసీలో రోడ్లపైకి వేలాదిగా జనం
- మొత్తం 50 రాష్ట్రాల నుంచి తరలివచ్చిన అమెరికన్లు
- ట్రంప్ నిర్ణయాలతో దేశంలో ద్రవ్యోల్బణం, నిరుద్యోగం పెరుగుతుందని ఆందోళన

6 లో

భారత స్టార్టప్‌ల కోసం
## ప్రత్యేక హెల్ప్‌లైన్



6 లో

- ప్రారంభించిన కేంద్ర వాణిజ్య మంత్రి
- భారత స్టార్టప్‌ల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ నెంబర్
- సమస్యలకు పరిష్కారంగా రూ. 10,000 కోట్ల విలువైన రెండవ దశ ఫండ్స్

ప్రధాని మోడీ పర్యటనకు
## సీఎం స్టాలిన్ డుమ్మా



6 లో

- నియోజకవర్గాల పునర్విభజన, హిందీ భాషా వివాదాల నేపథ్యంలో ఆసక్తికర పరిణామం
- ఇటీవల కేంద్రానికి, తమిళనాడు ప్రభుత్వానికి మధ్య పెరిగిన అంతరం

## వైభవంగా శ్రీ సీతారామ కల్యాణ
# మహోత్సవం





భద్రాచలంలో శ్రీ సీతారామ స్వామి వారిని దర్శించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు. మిథిలా స్టేడియంలో శ్రీ సీతారామస్వామి వారి తిరుకల్యాణ మహోత్సవానికి హాజరై ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు.

## సీపీఎం కొత్త ప్రధాన కార్యదర్శిగా ఎంఏ బేబీ

- కేరళ నుంచి ఈ పదవి అందుకున్న రెండో వ్యక్తిగా గుర్తింపు
- బేబీకి శుభాకాంక్షలు చెప్పిన స్టాలిన్, పినరయి, శశి థరూర్



6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# ఆక్వా రైతును ఆదుకోవాలి

- ట్రంప్‌తో చర్చలు జరపండి
- కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు సీఎం లేఖ

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లేఖ రాశారు. అమెరికా సుంకాల కారణంగా నష్టపోతున్న ఆక్వా రంగానికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సుంకాల నుంచి ఆక్వా ఉత్పత్తులు మినహాయింపు పొందేలా ప్రయత్నాలు చేసి రైతులను ఆదుకోవాలని కేంద్రమంత్రిని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీడీపీలో మత్స్య రంగం కీలకమైన భూమిక పోషిస్తోందని, ఆక్వా రైతులకు సంక్షోభ సమయంలో అండగా నిలవాలని సీఎం చంద్రబాబు లేఖలో పేర్కొన్నారు. భారతదేశం నుంచి వెళ్లే సముద్రపు ఆహార ఎగుమతులపై అమెరికా ప్రభుత్వం 27 శాతం దిగుమతి సుంకం విధిస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారత్ నుంచి అమెరికాకు 2.55 బిలియన్ డాలర్ల విలువైన సముద్రపు ఆహార ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయి. వీటిలో రొయ్యలే 92 శాతం వాటా కలిగి ఉన్నాయి. అమెరికా దేశానికి రొయ్యల ఎగుమతిలో కీలకమైన భారత్‌పై 27 శాతం దిగుమతి సుంకం విధించడంతో ఆక్వా రైతాంగం నష్టపోతోంది. ఈక్వెడార్ వంటి ఎగుమతిదారులపై కేవలం 10 శాతం పన్ను మాత్రమే విధిస్తోంది అమెరికా. ఇది మన దేశానికి పరోక్షంగా నష్టం చేస్తూ.. వారికి అనుకూలంగా మారుతోంది.



3 లో

రాష్ట్రంలో ఐదు రోజులు
## పాటు వర్షాలు



2 లో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మార్చి నెలలో ఎండలు దంచికొట్టాయి. అయితే గత రెండు, మూడు రోజుల నుంచి రాష్ట్రంలో పలు చోట్ల వర్షాలు పడుతున్నాయి. మార్చి నెలలో పలు చోట్ల 40 నుంచి 42 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అంటే ఏ రేంజ్ ఎండలు దంచికొట్టాయో అర్థం చేసుకోవచ్చు. గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలు రాష్ట్ర ప్రజలు ఉక్కపోత నుంచి కాస్త ఉపశమనం పొందారు. ఇప్పటికే కాకినాడ, అనకాపల్లి, శ్రీకాకుళం, పల్నాడు, బాపట్ల, గుంటూరు తదితర ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసిందని వాతావరణ శాఖ కేంద్రం తెలిపింది.

ట్రంప్ దెబ్బకు రొయ్య
## రైతులు గగ్గోలు



2 లో

- గోదావరి జిల్లాల్లోని రొయ్యల రైతులపై పిడుగు
- పడిపోయిన ధర
- 40 కౌంట్ రొయ్యల ధర కిలో రూ.200
- ఆందోళనలో ఆక్వా రైతులు
- మారుమూల గ్రామాల్లోనూ ట్రంప్ సుంకాల ప్రభావం

## అంతా ఇంతే!




మనక్కూడా తెల్లకార్డు తీసుకోమంటే విన్నారా?

ఏపీ అభివృద్ధి పథంలో
## ముందుండాలి



2 లో

ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి పథంలో ముందుండాలని హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. విజన్-2047, పీ-4 విధానంతో బంగారు కుటుంబాలను అభివృద్ధి లోకి తీసుకురావాలన్నదే సీఎం లక్ష్యమని స్పష్టం చేశారు. తిరుమల శ్రీవారిని కుటుంబసమేతంగా ఆమె దర్శించుకున్నారు. వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో మంత్రి అనిత స్వామివారి సేవలో పాల్గొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఆమెకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామివారిని హోంమంత్రి దర్శించుకొని మొక్కులు చెల్లించారు.

## బీసీ హక్కుల కోసం
# పోరాటం ఉధృతం

- 50 శాతం జనాభా ఉన్న బీసీలను అన్ని పార్టీలు మోసం చేస్తున్నాయి
- బీసీ రిజర్వేషన్లు సాధించేంతవరకు పోరాటం
- దేశవ్యాప్త కులగనన చేసేంతవరకు అవిశ్రాంతంగా పోరాటం
- ఓబీసీ ఆజాది దీక్షకు సంఘీభావం : ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న
- బీసీ బిల్లును పార్లమెంట్లో ఆమోదించి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలి
- ఓబీసీల రిజర్వేషన్లు సాధించేంతవరకు పోరాడుతాం
- బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపకులు జక్కని సంజయ్




వివరాలు లోపలి పేజీల్లో

దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని, తెలంగాణ బిసి బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించి 9వ షెడ్యూల్ లో చేర్చాలని బీసీ ఆజాది జేఏసీ నేత బత్తుల సిద్ధేశ్వర్,ఓబీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపకులు జక్కని సంజయ్ ఆమరణ దీక్ష చేపట్టారు.

రహదారులకు భూసేకరణ
## వేగవంతం



2 లో

- తెలంగాణలో నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారులు
- భూసేకరణలో ఆలస్యంపై కేంద్రం ఆందోళన
- జాతీయ రహదారి ప్రాజెక్టులకు రాష్ట్ర సహకారం అవసరం
- సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాసిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జాతీయ రహదారి ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతూ కిషన్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డికు లేఖ




# అప్పు చేయడంలో జగన్ కంటే బాబు ఘనుడు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గత 11 ఏళ్లలో బీజేపీ ఏం చేయలేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. భారతీయ జనతా పార్టీ ఏమీ చేయకపోగా.. ముస్లింలను అడ్డం పెట్టుకుని ప్రజల్ని రెచ్చగొడుతున్నారు. వక్ఫ్ బిల్లుపై బీజేపీది వైసీపీతో లోపాయకారి ఒప్పందం అని ఆరోపించారు. వక్ఫ్ బిల్లుకు రెండు సభలలో అనుకూలంగా ఓటేసి మోసం చేయలేదని టీడీపీ ఎలా అంటుంది.. ఇక, పవన్ కళ్యాణ్ ను ఏం అనలేం.. ఆయనకు రాసిచ్చిన స్క్రిప్ట్ చదివాడు అని సీపీఐ రామకృష్ణ పేర్కొన్నారు. అయితే, పేద ముస్లింల కోసమే వక్ఫ్ బిల్లు తెచ్చారని పవన్ కళ్యాణ్ కు స్క్రిప్ట్ రాసిచ్చారు అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తెలిపారు. ఇప్పుడు ముస్లింలు, రేపు క్రైస్తవులు.. బీజేపీ ఎవరినీ వదిలి పెట్టదు అని మండిపడ్డారు.

రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని అప్పుడన్న మీరు జగన్ ను మించిపోయారు అప్పు తేవడంలో.. రాష్ట్ర అప్పుల పైనా శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్టు అని.. కేంద్ర ప్రభుత్వ గ్రాంటు అని చెప్పి ఇప్పుడు అమరావతి నిర్మాణానికి అప్పులు తెస్తున్నారని ఆరోపించారు. ఏపీలో అన్ని ప్రభుత్వ కార్పొరేషన్ల మీద అప్పులు తీసుకొస్తున్నారు..

ఆర్థిక సంవత్సరం ప్రారంభమైన రెండు రోజులకే 5 వేల రూపాయల కోట్లకు పైగా అప్పులు చేశారు.. జర్మనీ నుంచీ కూడా అప్పు తెచ్చారా చంద్రబాబు.. అమరావతి రాజధాని ఒక్కదాని కోసం 62 వేల కోట్ల రూపాయల అప్పు తెచ్చారని సీపీఐ రామకృష్ణ చెప్పుకొచ్చారు.

# ఆక్వా రైతును ఆదుకోవాలి

● ట్రంప్‌తో చర్చలు జరపండి ● కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు సీఎం లేఖ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లేఖ రాశారు. అమెరికా సుంకాల కారణంగా నష్టపోతున్న ఆక్వా రంగానికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సుంకాల నుంచి ఆక్వా ఉత్పత్తులు మినహాయింపు పొందేలా ప్రయత్నాలు చేసి రైతులను ఆదుకోవాలని కేంద్రమంత్రిని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీడీపీలో మత్స్య రంగం కీలకమైన భూమిక పోషిస్తోందని, ఆక్వా రైతులకు సంక్షోభ సమయంలో అండగా నిలవాలని సీఎం చంద్రబాబు లేఖలో పేర్కొన్నారు. భారతదేశం నుంచి వెళ్లే సముద్రపు ఆహార ఎగుమతులపై అమెరికా ప్రభుత్వం 27 శాతం దిగుమతి సుంకం విధిస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారత్ నుంచి అమెరికాకు 2.55 బిలియన్ డాలర్ల విలువైన సముద్రపు ఆహార ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయి. వీటిలో రొయ్యలే 92 శాతం వాటా కలిగి ఉన్నాయి. అమెరికా దేశానికి రొయ్యల ఎగుమతిలో కీలకమైన భారత్‌పై 27 శాతం దిగుమతి సుంకం విధించడంతో ఆక్వా రైతాంగం నష్టపోతోంది. ఈక్వెడార్ వంటి ఎగుమతిదారులపై కేవలం 10 శాతం పన్ను మాత్రమే విధిస్తోంది అమెరికా. ఇది మన దేశానికి పరోక్షంగా నష్టం చేస్తూ.. వారికి అనుకూలంగా మారుతోంది. దీనికి తోడు మన దేశ ఎగుమతిదారులు ఇప్పటికే 5.77 శాతం కౌంటర్ వెయిలింగ్ డ్యూటీ (గ్రా) భారాన్ని మోస్తున్నారు. అన్ని సుంకాలను కలుపుకుంటే ఈక్వెడార్‌కు భారతదేశానికి మధ్య సుంకాల వ్యత్యాసం దాదాపు 20 శాతం ఉంటోంది. ట్రంప్ సర్కార్ విధించిన కొత్త సుంకం ఏప్రిల్ 5, 2025 నుంచి అమల్లోకి వచ్చింది. దీని కారణంగా అమెరికా దేశానికి వెళ్లే అన్ని ఎగుమతులపైనా ఈ భారం పడుతోంది. గతంలో వచ్చిన ఆర్డర్లకు సంబంధించిన ఉత్పత్తులు ప్యాకింగ్ చేయబడి కోల్డ్ స్టోరేజ్‌లు, పోర్టుల్లో ఉన్నాయి. కొత్త నిబంధనల కారణంగా ఈ ఉత్పత్తులపై సుంకాల భారం పడుతోంది. యూరోపియన్ యూనియన్‌లో భారతీయ ఎగుమతిదారులు 50 శాతం తనిఖీ రేట్లు, 4 నుంచి 7 శాతం వరకూ దిగుమతి సుంకంతో సహా నాన్-టారిఫ్ అడ్డంకులను ఎదుర్కొంటున్నారు. కానీ, వియత్నాం వంటి దేశాలు ఈయూతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ ) కింద జీరో డ్యూటీ పొందుతున్నాయి. ఈ కారణంగా వియత్నాం వంటి దేశాలు యూరోపియన్ మార్కెట్‌ను సమర్థవంతంగా ఆక్రమిస్తున్నాయి. వియత్నాం, థాయిలాండ్, జపాన్ దేశాలు భారతదేశం నుంచి సీఫుడ్ కొనుగోలు చేసి వాటిని ప్రాసెస్ చేసి అమెరికాకు ఎగుమతి చేస్తాయి. అయితే నేడు తుది ఉత్పత్తులపై విధించిన అధిక ట్యాక్సుల కారణంగా ఆ దేశాలూ మనకు ఇచ్చిన ఆర్డర్లను రద్దు చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో శీతల గిడ్డంగులూ నిండిపోవడంతో చేతికి వచ్చిన ఆక్వా పంట ఎక్కడ ఉంచాలో తెలియని గందరగోళ పరిస్థితిలో రైతాంగం ఉంది. మరోవైపు ఇంకా పంట సిద్ధంగా ఉంది. 27 శాతం సుంకాల కారణంగా రైతుల నుంచి పంట సేకరించడం ఎగుమతిదారులు నిలిపివేశారు. ఈ పరిణామాలు రాష్ట్ర ఆక్వా రంగాన్ని సంక్షోభంలోకి నెట్టివేస్తున్నాయి. ఆక్వా రైతులు, హేచరీలు, ఫీడ్ మిల్లులు, ప్రాసెసర్లు, ఎగుమతిదారులు ఇలా అందరికీ సమస్యలు ఎదురయ్యాయి. సుంకాల నుంచి రొయ్యలను మినహాయింపు జాబితాలో చేర్చేలా అమెరికా ప్రభుత్వంతో చర్చలు జరపాలని కోరుతున్నా. సకాలంలో మీరు దీనిపై జోక్యం చేసుకుని సమస్య పరిష్కరిస్తే ఆక్వాపై ఆధారపడిన లక్షలాది మంది జీవనోపాధిని కాపాడవచ్చు అంటూ లేఖ రాశారు.







# పాస్టర్ ప్రవీణ్ మృతిపై హేట్ స్పీచ్‌లు

● మాజీ ఎంపి హర్షకుమార్‌తో సహా పలువురిపై కేసులు

● సామాజిక మాధ్యమాలపై పోలీసుల ప్రత్యేక ఫోకస్

అమరావతి : పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం విషయంలో క్రమక్రమంగా మీడియా, సోషల్ మీడియా హడావిడి కాస్త తగ్గింది. ఆందోళనకారులు కూడా కాస్త చల్లబడ్డారు. అయితే అప్పటికే జరగాల్సిందంతా జరిగిపోయింది. సోషల్ మీడియాలో ఎవరికివారు విశ్లేషకులైపోయారు. అది ప్రమాదం కాదు, హత్యేనంటూ తీర్మానించేశారు. ఆ హత్య ఎలా జరిగిందో కూడా వివరిస్తున్నట్టుగా మాట్లాడారు. ప్రవీణ్ పగడాల సీసీ టీవీ ఫుటేజీలు బయటకొచ్చేంత వరకు మీడియా, సోషల్ మీడియాలో అది ప్రమాదం కాదు, హత్యేనంటూ హోరెత్తిపోయింది. కానీ సీసీ టీవీ ఫుటేజీలు బయటపడిన తర్వాత ఈ కేసులో చిక్కుముడులు ఒక్కొక్కటే వీడుతున్నాయి. పోలీస్ విచారణపై తమకు నమ్మకం ఉందని ఎక్కువగా స్పందించవద్దని కుటుంబ సభ్యులే చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు వరుస కేసులు నమోదవడం విశేషం.

**హర్షకుమార్ పై కేసు :** ప్రవీణ్ పగడాల మరణం తర్వాత సోషల్ మీడియాలో హేట్ స్పీచ్ వైరల్ గా మారింది. కొంతమంది తీవ్రంగా స్పందించారు. మతాలను మధ్యలోకి తీసుకొచ్చారు. గతంలో వార్నింగ్ లు ఇచ్చినవారే ఇప్పుడు చంపేసి ఉంటారని అనుమానించారు. సీసీ టీవీ ఫుటేజీలు బయటకొచ్చిన తర్వాత కూడా ఇది ముమ్మాటికీ హత్యేనంటూ మాజీ ఎంపీ హర్షకుమార్ చేసిన వ్యాఖ్యల్ని పోలీసులు సీరియస్ గా తీసుకున్నారు. అది హత్యే అయితే అందుకు మీ దగ్గరున్న ఆధారాలు చూపండి అంటూ నోటీసులిచ్చారు. హర్షకుమార్ కూడా తగ్గేది లేదన్నారు. అసలు అది హత్య కాదంటూ మీ దగ్గర ఉన్న ఆధారేంటో చూపెట్టాలన్నారు. తాను రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ ద్వారా వివరాలు రాబడతానని చెబుతున్నారు.

**పోలీసుల ప్రత్యేక ఫోకస్ :** హర్షకుమార్ సంగతి పక్కనపెడితే.. క్రిస్టియన్ సామాజిక వర్గం నుంచి కూడా కొంతమంది పాస్టర్లు, ఇతర సంఘాల నేతలు ప్రవీణ్ పగడాల మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన మృతి విషయంలో ఏపీ పోలీసులు నిజాలు దాచిపెడుతున్నారని కూడా ఆరోపించారు. సోషల్ మీడియాలో వీడియోలను పోస్ట్ చేశారు. ఈ ఆరోపణలన్నిటినీ పోలీసులు నిశితంగా గమనించారు. అసత్య ప్రచారం చేయొద్దని, మత విద్వేషాలు రెచ్చగొట్టొద్దని గతంలోనే పోలీసులు విజ్ఞప్తి చేశారు. అయినా కూడా కొంతమంది మరింత దూకుడుగా వ్యవహరించారు. అప్పటికప్పుడు పోలీసులు సంయమనం పాటించారు. ప్రవీణ్ పగడాల మృతిపై ఆందోళనలు కాస్త సద్దుమణిగిన తర్వాత ఆరోపణలు చేసిన వారిపై దృష్టి పెట్టారు. మత విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడిన వారిపై కూడా వారు ఫోకస్ పెంచారు. వారందరికీ ఇప్పుడు నోటీసులిస్తున్నారు. ఆయన మృతి విషయంలో ఏమైనా కొత్త విషయాలు తెలిస్తే తమకు సమాచారం అందించాలంటున్నారు. అదే సమయంలో మరింత దూకుడుగా వ్యవహరించి, తీవ్రమైన వ్యాఖ్యలు చేసిన వారిపై పోలీసులు కేసులు పెట్టారు.

## కన్నుల పండువగా సీతారాముల
# కల్యాణ మహోత్సవం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థంలోని శ్రీరామస్వామి వారి దేవస్థానంలో ఆదర్శ దంపతులు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. వందలాదిమంది భక్తులు జేజేలు పలుకుతుండగా శ్రీరామచంద్రుడు సీతమ్మవారి మెడలో మాంగల్య ధారణ చేశారు. ముత్యాల తలంబ్రాలు పోశారు. ఈ అపూర్వ దృశ్యాలను చూసి భక్తులు పరవశించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సతీసమేతంగా అధికార లాంఛనాలతో శ్రీ సీతారాములకు పట్టువస్త్రాలను, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. సంప్రదాయానుసారం ఆలయ అనువంశిక ధర్మకర్త, మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు, ఆయన తనయ, విజయనగరం ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు తో కలిసి స్వామివారికి మధు పర్కాలు సమర్పించారు. ఎప్పటిలాగే సింహాచలం వరాహ లక్ష్మీ నృసింహస్వామి క్షేత్రం నుంచి పట్టు వస్త్రాలను, మంత్రి శ్రీనివాస్, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు దంపతుల చేతుల మీదుగా, సింహాచలం ఈవో సుబ్బారావు అందజేశారు. మంత్రి కొండపల్లి, ఎంపీ కలిశెట్టి దంపతులు కళ్యాణ మండపంలో కూర్చొని పరిణయ వేడుకను కనులారా తిలకించారు. అంతకుముందు రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి దంపతులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మెన్ డాక్టర్ డివిజి శంకరరావు, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ, ఆయన సతీమణి, మాజీ ఎంపీ ఝాన్సీ లక్ష్మి, ఎమ్మెల్సీ డాక్టర్ సురేష్ బాబు, దేవాదాయ శాఖ డీసీ సుజాత, ఏసి శిరీష, ఆర్డీవో డి.కీర్తి, రామతీర్థం ఆలయ ఈవో వై.శ్రీనివాస్, తహసీల్దార్ సుదర్శన్, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఐదు రోజులు పాటు వర్షాలు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మార్చి నెలలో ఎండలు దంచికొట్టాయి. అయితే గత రెండు, మూడు రోజుల నుంచి రాష్ట్రంలో పలు చోట్ల వర్షాలు పడుతున్నాయి. మార్చి నెలలో పలు చోట్ల 40 నుంచి 42 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అంటే ఏ రేంజ్ ఎండలు దంచికొట్టాయో అర్థం చేసుకోవచ్చు. గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలు రాష్ట్ర ప్రజలు ఉక్కపోత నుంచి కాస్త ఉపశమనం పొందారు. ఇప్పటికే కాకినాడ, అనకాపల్లి, శ్రీకాకుళం, పల్నాడు, బాపట్ల, గుంటూరు తదితర ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసిందని వాతావరణ శాఖ కేంద్రం తెలిపింది. అత్యధికంగా కాకినాడ జిల్లా వేలంకలో 56.25 మిల్లీ మీటర్ల వాన పడినట్లు వివరించింది. అయితే, సౌత్ అండమాన్ సమీపంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో రాష్ట్రంలో మరోసారి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ కేంద్రం తెలిపింది. రాష్ట్రంలో ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటాయని, కొన్ని జిల్లాల్లో అయితే ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడతాయని పేర్కొంది. అంతేగాక పలు చోట్ల పిడుగులు కూడా పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.

ఉపరితల ఆవర్తనం కొనసాగుతుండడంతో రాష్ట్రంలో మరో ఐదు రోజుల పాటు కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. అయితే కొన్ని ఎండలు కొట్టే అవకాశం ఉందని తెలిపారు. గరిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. నేడుకొన్ని ప్రాంతాల్లో పిడుగులు పడతాయని చెప్పారు. వర్షాలు పడే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భారీ వర్షాలు పడే సమయంలో జనాలు జాగ్రత్తగా ఉండాలని.. సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని చెప్పారు. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడుతున్న సమయంలో రైతులు, ప్రజలు చెట్ల కింద ఉండొద్దని.. పిడుగులు పడే అవకాశం ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.

# ఏపీ సర్కార్ బడుల్లో కోడింగ్ క్లాసులు

అమరావతి : కోడింగ్పై పట్టు ఉన్న ఇంజినీరింగ్ కాలేజీల విద్యార్థులకే సాఫ్ట్వేర్ జాబ్లు వస్తుంటాయి. ఇలాంటి స్కిల్స్ను స్కూల్ స్థాయిలోనే ఈ-కామర్స్ దిగ్గజ సంస్థ అమెజాన్ అందిస్తోంది. దేశవ్యాప్తంగా 8 రాష్ట్రాల్లో నిరుపేద విద్యార్థులకు కంప్యూటర్ స్కిల్స్ను నేర్పిస్తూ మెరికల్లా తీర్చిదిద్దుతోంది. అమెజాన్ ఫ్యూచర్ ఇంజినీర్ పేరిట ప్రభుత్వ స్కూళ్లలో ఉపాధ్యాయులు, విద్యార్థులకు ట్రైనింగ్ ఇస్తోంది. ఈ మేరకు గతేడాది రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన సమగ్రశిక్ష, లీడర్షిప్ ఫర్ ఈక్విటీ, క్వెస్ట్ అలయన్స్ అనే స్వచ్ఛంద సంస్థలతో కుదుర్చుకుంది. పైలట్ ప్రాజెక్టుగా విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో ట్రైనింగ్ మొదలుపెట్టింది. 248 మందికిపైగా ఉపాధ్యాయులు, 7,381 మంది విద్యార్థులకు కోడింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సులను ఆన్లైన్, ఆఫ్లైన్లలో నేర్పించింది. తొలి ఏడాది ట్రైనింగ్ పూర్తి చేసుకున్న వారిలో ప్రతిభావంతులను గుర్తించి వారి స్కిల్స్ను మదించేలా విశాఖలో హ్యాకథాన్ను నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొనడానికి వచ్చిన ప్రభుత్వ స్కూల్ పిల్లలకు స్టార్ హోటల్లో బస ఏర్పాటుచేశారు. విజేతలకు ల్యాప్టాప్, ట్యాబ్లు, టీవీలను బహుమతులుగా ఇచ్చారు. కంప్యూటర్, కోడింగ్ స్కిల్స్ను అందిపుచ్చుకోవడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ఉపాధ్యాయులకు 6 నెలలపాటు ఫిర్కీ అనే ఆన్లైన్ ప్లాట్ఫాం వేదికగా కంప్యూటర్ స్కిల్స్ నేర్పించారు. వీరు ఓవైపు నేర్చుకుంటూనే, మరోవైపు తరగతి గదిలో విద్యార్థులకు వాటిని పరిచయం చేశారు.

# ట్రంప్ దెబ్బకు రొయ్య రైతులు గగ్గోలు



● గోదావరి జిల్లాల్లోని రొయ్యల రైతులపై పిడుగు ● పడిపోయిన ధర ● 40 కౌంట్ రొయ్యల ధర కిలో రూ.200

● ఆందోళనలో ఆక్వా రైతులు ● మారుమూల గ్రామాల్లోనూ ట్రంప్ సుంకాల ప్రభావం

ఏపీ స్టేట్ బ్యూరో,సూర్య ప్రధాన ప్రతినిధి : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న ఒక నిర్ణయం భారతీయ రొయ్యల పరిశ్రమను తీవ్రంగా కుదిపేస్తోంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గోదావరి జిల్లాల్లో రొయ్యల సాగు చేస్తున్న రైతులు ఊహించని సంక్షోభంలో కూరుకుపోయారు ట్రంప్ ప్రభుత్వం భారత్‌పై విధించిన భారీ దిగుమతి సుంకల కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్ పడిపోవడంతో, దేశీయంగా రొయ్యల ధరలు ఒక్కసారిగా పతనమయ్యాయి. ఈ పరిణామంతో గోదావరి జిల్లాల్లో కిలో రొయ్యల ధర ఏకంగా రూ.40కు చేరుకోవడం రైతులకు కన్నీరు తెప్పిస్తోంది. భారత్ నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే సముద్ర ఆహార ఉత్పత్తుల్లో రొయ్యలు ప్రధానమైనవి. ట్రంప్ హయాంలో భారత్‌పై 26 శాతం దిగుమతి సుంకాలు విధించడంతో ఈ పరిశ్రమ తీవ్ర ఒత్తిడికి గురైంది. అంతేకాకుండా అదనంగా 27.83 శాతం సుంకాలు విధించే అవకాశం ఉండటంతో, అమెరికాలో భారతీయ రొయ్యల ధరలు మరింత పెరిగే సూచనలు కనిపించాయి. దీంతో అమెరికన్ దిగుమతిదారులు కొనుగోళ్లకు వెనుకడుగు వేయడంతో, మన దేశం నుంచి జరిగే రొయ్యల ఎగుమతులు గణనీయంగా తగ్గాయి. ఈ పరిణామం దేశీయ మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపింది. ఎగుమతులు తగ్గిపోవడంతో రొయ్యల నిల్వలు పెరిగిపోయాయి. దీంతో ధరలు దారుణంగా పడిపోయాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో రొయ్యల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. తాజా సమాచారం ప్రకారం, పశ్చిమ గోదావరి జిల్లాలో కిలో రొయ్యల ధర కేవలం రూ.40కి పడిపోయింది. ఒకప్పుడు లాభాలు తెచ్చిపెట్టిన రొయ్యలు ఇప్పుడు రైతులకు భారంగా మారాయి. భారతదేశం నుంచి విదేశాలకు ఎగుమతి అయ్యే మాంస ఉత్పత్తుల్లో రొయ్యలు మూడవ స్థానంలో ఉండటం గమనార్హం. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో సుమారు 1.20 లక్షల ఎకరాల్లో రొయ్యల సాగు జరుగుతోంది. ఇక్కడ ఏటా దాదాపు 4 లక్షల టన్నుల రొయ్యలు ఉత్పత్తి అవుతుండగా, అందులో 3.5 లక్షల టన్నుల వరకు విదేశాలకు ఎగుమతి చేస్తారు. అమెరికా ప్రతీకార చర్యగా సుంకాలు విధించడంతో ఈ ఎగుమతులపై పెను ప్రభావం పడింది. ధరల పతనం ఏ స్థాయిలో ఉందో చెప్పడానికి ఒక ఉదాహరణ. బుధవారం కిలో రూ.240గా ఉన్న 100 కౌంట్ రొయ్యల ధర, గురువారం నాటికి ఏకంగా రూ.200కు పడిపోయింది. సాధారణంగా 40, 30, 20 కౌంట్లు ఉండే రొయ్యలను ఎక్కువగా అమెరికాకు ఎగుమతి చేస్తారు. ట్రంప్ విధించిన సుంకాలను కారణంగా చూపుతూ, వ్యాపారులు ఈ రొయ్యల ధరను కిలోకు రూ.30 నుంచి రూ.40 వరకు తగ్గించడంతో రైతులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. పెట్టుబడి కూడా తిరిగి రావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితి గోదావరి జిల్లాల్లోని వేలాది మంది రొయ్యల రైతుల జీవితాలను అతలాకుతలం చేస్తోంది. అధిక పెట్టుబడులు పెట్టి సాగు చేసిన రొయ్యలకు సరైన ధర లభించకపోవడంతో వారు ఆర్థికంగా చితికిపోతున్నారు. ఈ సంక్షోభం నుంచి గట్టెక్కడానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. రొయ్యల ఎగుమతులను పెంచడానికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని, రైతులకు ఆర్థిక సహాయం అందించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. మొత్తానికి, డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న ఒక నిర్ణయం కారణంగా గోదావరి జిల్లాల్లో రొయ్యల రైతులు తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. ఒకప్పుడు బంగారు పంటగా భావించిన రొయ్యలు ఇప్పుడు వారి కష్టాలకు కారణమవుతున్నాయి. ఈ పరిస్థితిని చక్కదిద్దడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాలి.

# అడవి తల్లి బాటకు అంకురార్పణ




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం సరికొత్త కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతోంది. అడవి తల్లి బాట పేరుతో గిరిజన గ్రామాల్లో పూర్తి స్థాయిలో రోడ్లను అభివృద్ధి చేసేందుకు ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి చొరవతో అడుగులు పడబోతున్నాయి. దీని నిమిత్తం అల్లూరు సీతారామరాజు జిల్లాలో రెండు రోజులపాటు ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పర్యటించనున్నారు. 7వ తేదీ ఉదయం విశాఖపట్నం విమానాశ్రయం నుంచి నేరుగా అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగూడ మండలం పెదపాడు గ్రామానికి చేరుకుంటారు. పెదపాడు గ్రామంలోని గిరిజన ఆవాసాలను సందర్శించడంతోపాటు అడవి తల్లి బాట పేరిట చేపట్టే రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి అక్కడే బహిరంగ సభలో పాల్గొంటారు. 8వ తేదీ ఉదయం అరకు మండలం, సుంకరమిట్ట చేరుకుని అక్కడ నిర్మించిన ఉడెన్ బ్రిడ్జికి ప్రారంభోత్సవం చేస్తారు. అక్కడి నుంచి విశాఖపట్నం ఇందిరాగాంధీ జూలాజికల్ పార్కుకు చేరుకుంటారు. అక్కడ ఎకో టూరిజంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. రాష్ట్రంలో పర్యటక అభివృద్ధి, ఎకో టూరిజంకు ఉన్న అవకాశాలపై చర్చిస్తారు. గిరిజన గ్రామాల మధ్య అనుసంధాన రోడ్ల అభివృద్ధి, రాష్ట్రంలో ఎకో టూరిజం ప్రోత్సాహంపై ఆయన ప్రధానంగా దృష్టి సారించనున్నారు.

# ఏపీ అభివృద్ధి పథంలో ముందుండాలి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి పథంలో ముందుండాలని హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. విజన్- 2047, పీ-4 విధానంతో బంగారు కుటుంబాలను అభివృద్ధిలోకి తీసుకురావాలన్నదే సీఎం లక్ష్యమని స్పష్టం చేశారు. తిరుమల శ్రీవారిని కుటుంబసమేతంగా ఆమె దర్శించుకున్నారు. వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో మంత్రి అనిత స్వామివారి సేవలో పాల్గొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఆమెకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామివారిని హోంమంత్రి దర్శించుకొని మొక్కులు చెల్లించారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు బాగుండాలని ప్రార్థించినట్లు అనిత తెలిపారు. శ్రీరామనవమి నాడు శ్రీవారిని దర్శించుకోవడం ఎంతో భాగ్యమని హోంమంత్రి అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు శనివారం రాత్రి తిరుమలలోరి భూవరాహ స్వామి ఆలయాన్ని హోంమంత్రి అనిత దర్శించుకున్నారు.

# గ్రోత్ రేట్‌లో ఏపీ రెండో స్థానం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దేశంలో గ్రోత్ రేట్ రాష్ట్రాల్లో టాప్ లిస్ట్ లోకి ఆంధ్రప్రదేశ్ వచ్చింది.. 2024-25 సంవత్సరానికి గ్రోత్ రేట్ లో రెండవ స్థానంలో ఏపీ నిలిచింది ..కాన్ స్టంట్ ప్రైసెస్ లో 8.21 శాతం గ్రోత్ రేట్ తో దేశంలో రెండో స్థానంలో ఏపీ.. 9.69 శాతం గ్రోత్ రేట్ తో దేశంలో మొదటి స్థానంలో తమిళనాడు.. ఆంధ్రప్రదేశ్ గ్రోత్ రేట్ ను నిర్ధారిస్తూ సెంట్రల్ మినిస్ట్రీ ఆఫ్ స్టాటిస్టిక్స్ అండ్ ప్రోగ్రాం ఇంప్లిమెంటేషన్ నివేదిక విడుదల చేసింది. ఇక, ఏడాది కాలంలో 2.02 శాతం పెరిగి 8.21 శాతంగా నమోదు అయింది. కరెంట్ ప్రైసెస్ విభాగంలో 12.02 శాతంగా ఎపి గ్రోత్ రేట్.. ఏపీ వృద్ధిరేటు దేశంలో రెండో స్థానానికి చేరడంపై ఆంధ్రప్రదేశ్ ఈజ్ రైజింగ్ అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలతో రాష్ట్రం గాడిన పడడంతో పాటు కాన్ఫిడెన్స్ పెంచేలా వృద్ధి రేటు సాధించామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వ్యవసాయం, పరిశ్రమలు, సేవలు, ఇంధన రంగం సహా పలు రంగాల్లో తీసుకొచ్చిన పాలసీలతో మెరుగైన ఫలితాలు వస్తున్నాయని వెల్లడించారు. గ్రోత్ రేట్ వృద్ధి రాష్ట్ర ప్రజల సమిష్టి విజయం అంటూ అభినందనలు తెలిపారు. బంగారు భవిష్యత్ కోసం కలిసి ప్రయాణాన్ని కొనసాగిద్దామని రాష్ట్ర ప్రజలకు సీఎం పిలుపునిచ్చారు.

# కార్పొరేట్ కంపెనీలకు వక్ఫ్ భూములు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్ర ప్రదేశ్ లోని వందల ఎకరాల వక్ఫ భూములు లీజుల పేరిట ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్ళబోతున్నాయా? ప్రైవేట్ వ్యక్తులు.. కార్పొరేట్ కంపెనీలకు ఈ భూములను కట్టబెట్టేందుకు ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు శుక్రవారం నాడు పిలవడం చర్చనీయాంశంగా మారింది. దేశం అంతా వక్ఫ సవరణ బిల్లు పై చర్చ సాగుతున్న సమయంలోనే ఆంధ్ర ప్రదేశ్ వక్ఫ బోర్డు జారీ చేసిన నోటిఫికేషన్ పలువురిని షాక్ కు గురి చేసింది. ముఖ్యంగా చట్ట సవరణ జరుగుతున్న సమయంలో ఈ నోటిఫికేషన్ వెలువడటం అన్నది అత్యంత కీలకంగా మారింది. విపక్షాల ఆందోళనల మధ్య కేంద్రం అటు లోక్ సభలో..ఇటు రాజ్య సభలో వక్ఫ సవరణ బిల్లును ఆమోదింప చేసుకుంది. ఇక రాష్ట్రపతి ఆమోదమే తరువాయి. అయిన వెంటనే ఇది అమలులోకి రానుంది. కేంద్రంలోని ఎన్డీయే సర్కారులో భాగస్వాములుగా ఉన్న టీడీపీ, జనసేన లు కూడా ఈ బిల్లుకు మద్దతు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఒక వైపు పార్లమెంట్ లో ఈ వక్ఫ చట్ట సవరణ జరిగిన కొద్ది గంటల వ్యవధిలోనే ఆంధ్ర ప్రదేశ్ వక్ఫ బోర్డు తమ అధీనంలో ఉన్న వక్ఫ ఆస్తులను అభివృద్ధి చేసేందుకు ప్రైవేట్ కంపెనీలను ఆహ్వానిస్తూ ఆసక్తి వ్యక్తీకరణ ( ఈఓఐ) నోటిఫికేషన్ జారీ చేసింది. దేశీయ, అంతర్జాతీయ సంస్థలు తమ ఆసక్తిని తెలుపవచ్చు అని నోటిఫికేషన్ లో పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వక్ఫ బోర్డు ఆస్తులను దీర్ఘకాలిక లీజ్ ప్రాదిపదికన లేదా పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ (పీపీపీ) విధానంలో అభివృద్ధి చేయటానికి అవకాశం ఉంది అని ఆప్షన్ ఇచ్చారు. రాష్ట్రంలో వక్ఫ భూములు ఎకరం నుంచి రెండు వందల ఎకరాల వరకు ఉన్నాయని తెలిపారు. ఈ భూములను వాణిజ్య అవసరాలకు, సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు, ఇతర అవసరాలకు వినియోగించు కోవచ్చని ఆ నోటిఫికేషన్ లో పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా వక్ఫ భూములపై పలు వివాదాలు ఏర్పడి ఆ భూమి హక్కులే చర్చనీయాంశంగా మారిన సమయంలో నోటిఫికేషన్ విలువడటం కొత్త అనుమానాలను రేకెత్తిస్తోంది.

# సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి సాదర వీడ్కోలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుపతి జిల్లా రెండు రోజుల పర్యటన ముగించుకుని రేణిగుంట విమానాశ్రయం నుండి తిరుగు పయణమైన గౌ. భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి సాదర వీడ్కోలు పలికారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విజిలెన్స్ రిజిస్ట్రార్ శ్రీనివాస శివరాం, చిత్తూరు జిల్లా ఉమ్మడి డిస్ట్రిక్ట్ ప్రిన్సిపల్ జడ్జి ఈ. భీమారావు, తిరుపతి మూడవ అదనపు జిల్లా జడ్జి గురునాథ్, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, జ్యుడీషియల్ ప్రోటోకాల్ సూపరింటెండెంట్ ధనుంజయ నాయుడు తదితరులు గౌ. భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి సాదర వీడ్కోలు పలికిన ఈ సందర్భంగా గౌ. భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గారికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ గారు ఎంతో ప్రసిద్ధి గాంచిన ఏర్పేడు మండలం మాధవమాల ఉడ్ కార్వింగ్ ఆర్టిజాన్ క్లస్టర్ నందు తయారు చేయబడిన శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమ జ్ఞాపికను, అలాగే శ్రీకాళహస్తి కలంకారి క్లస్టర్ నందు తయారు చేయబడిన కలంకారి క్యాన్వాస్ ను అందించారు. ఉత్తమ హ్యాండీ క్రాఫ్ట్ ఉడ్ కార్వింగ్ అవార్డ్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రపంచ పర్యాటక దినోత్సవం - 2024 సందర్భంగా తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం మాధవమాల హ్యాండీ క్రాఫ్ట్ ఉడ్ కార్వింగ్ ఎంపిక కాబడి ఆం.ప్ర ముఖ్యమంత్రి వర్యుల చేతుల మీదుగా అవార్డు పొందడం జరిగిందని, అలాగే జిల్లాలోని శ్రీకాళహస్తి కలంకారి క్లస్టర్ వాటి ప్రాశస్త్యాన్ని కలెక్టర్ వివరించారు.



# లక్షలాదిమంది విశ్వాసం పొందిన ఘనత 'బీజేపీ'ది..

**బీజేపీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు చెప్పిన 'పవన్ కల్యాణ్'**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దేశవ్యాప్తంగా లక్షలాది మంది విశ్వాసాన్ని పొందిన పార్టీగా భారతీయ జనతా పార్టీ అభివృద్ధి చెందిందని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ కితాబిచ్చారు. బీజేపీ46వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. బీజేపీ నేతలకు, కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నట్టు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి, లాల్ కృష్ణ అద్వానీ వంటి దూరదృష్టి గల నాయకుల నేతృత్వంలో బీజేపీ ప్రయాణం ప్రారంభమైందని వెల్లడించారు. స్వాతంత్ర్యానంతర భారతదేశంలో ప్రజాస్వామ్యబద్ధమైన ప్రత్యామ్నాయాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ పార్టీ ఏర్పడిందని తెలిపారు. జాతీయ సేవ ప్రాతిపదికన రూపుదిద్దుకున్న ఒక ఆదర్శం, దేశవ్యాప్తంగా కోట్లాది మంది విశ్వాసాన్ని పొందిన పార్టీగా అభివృద్ధి చెందిందని కొనియాడారు. నేడు జేపీ నడ్డా నాయకత్వంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా వ్యూహాత్మక ముందు చూపుతో, బీజేపీ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించింది.కేంద్రంలో వరుసగా మూడు పర్యాయాలు సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

ఈ శుభ సందర్భంలో, బీజేపీ జాతీయ నాయకత్వానికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరికి, దేశ నిర్మాణానికి అంకితమైన కార్యకర్తలందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అంటూ పవన్ కల్యాణ్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

# వైభవంగా భద్రాద్రి రాముని కళ్యాణం

**● రామ నామ స్మరణలతో మారుమోగిన భద్రాద్రి ● ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు**



భద్రాద్రికొత్తగూడెం బ్యూరో , సూర్య (మేజర్ న్యూస్ ) : జగదానంద కారకుడు, జగదభిరాముడు, భక్తకోటి తీరొక్క పేరుతో పిలుచుకునే భద్రాద్రి రాములోరి కల్యాణ వేడుక ఆదివారం భద్రాచలంలో కనుల పండువగా సాగింది. అభిజిత్ లగ్నంలో రాముడు, జగన్మాత సీతమ్మ మెడలో మాంగళ్యధారణ చేశారు. ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. దేవదేవుడి కల్యాణవైభోగాన్ని కనులారా వీక్షించిన భక్తజనం పులకించారు.లోక కల్యాణంగా భావించే శ్రీ సీతారాముల కల్యాణం భద్రాచలంలో అంగరంగ వైభవంగా సాగింది. తెల్లవారుజామున 2 గంటలకు ఆలయాన్ని తెరిచి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం తిరువారాధన, ఉదయం 4 నుంచి 5 గంటల వరకు మూలవర్లకు అభిషేకం నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ధ్రువమూర్తుల కళ్యాణం నిర్వహించారు. ఈ క్రతువు ముగిసిన తర్వాత కళ్యాణ



మూర్తులకు అలంకరణ చేసి మిథిలా మండపానికి ఊరేగింపుగా తీసుకువచ్చారు. మిథిలా మైదానంలో కిక్కిరిసిన భక్తజన సందోహం మధ్య ఉదయం 10:30 గంటలకు వేదమంత్రోచ్చారణల నడుమ కల్యాణ ఘట్టం ప్రారంభమైంది. మొదట మేళతాళాలు, భక్తుల జయజయద్వానాల మధ్య కల్యాణమూర్తులను ఊరేగింపుగా కల్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చారు. అనంతరం స్వామివారికి ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దంపతులు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.కల్యాణ క్రతువులో తిరుకల్యాణానికి సంకల్పం పలికి సర్వవిఙ్ఞాన శాంతికి విశ్వక్సేన ఆరాధన నిర్వహించారు. ఆ తర్వాత కల్యాణానికి ఉపయోగించే సామాగ్రికి సంప్రోక్షణ తర్వాత రక్షా బంధనం నిర్వహించి యోక్త్రధారణ చేశారు. 12 దర్భలతో ప్రత్యేకంగా అల్లిన తాడును సీతమ్మవారి నడుముకు అలంకరించారు. యోక్త్రధారణ చేయడం ద్వారా గర్భస్త దోషాలు తొలుగుతాయని చెబుతారు. సీతారాములకు రక్షాబంధనం కట్టి స్వామి గృహస్త ధర్మం కోసం యజ్ఞోప వితరణ చేసి, కన్యావరుణ నిర్వహించి తాంబూలాది సత్కారాలు అందించారు. శ్రీరాముడికి సీతమ్మ తగిన వధువని పెద్దలు నిర్ణయించి ఇరువంశాల గోత్రాలు పఠించారు. స్వామివారి పాదప్రక్షాళన చేసి మహాదానాలు సమర్పించారు. భక్త రామదాసు సమర్పించిన పచ్చల హారం సహా పలు అభరణాలను స్వామి, అమ్మవారికి అలంకరించారు.కల్యాణ వైభవాన్ని చాటిచెప్పేలా చూర్ణికను పఠించిన అనంతరం వేద మంత్రోచ్చరణాలు మారుమోగుతుండగా జిలకర్ర, బెల్లం మిశ్రమాన్ని సీతారాముల శిరస్సుపై ఉంచారు. జగత్ కల్యాణ శుభ సన్నివేశాన్ని కనులారా వీక్షించి భక్తులు తన్మయత్వం పొందారు. లోకమంతా వేయికళ్లతో ఎదురుచూసిన సీతమ్మవారి మెడలో శ్రీరామచంద్రుడు మాంగళ్యధారణ చేశారు. జగదభిరాముడు మూడుముళ్లు వేసిన క్షణాన ముల్లోకాలు మురిశాయి. లక్షలాది సంఖ్యలో తరలివచ్చిన భక్తుల రామనామస్మరణ మధ్య ఆ జగదభిరాముడు జానకమ్మను మనువాడాడు.రాముడు దోసిట తలంబ్రాలు నీలపురాసులుగా జానకి దోసిట తలంబ్రాలు మనిమాణిక్యాలై సాక్ష్యాత్కరించిన వేళ మిథిలా మైదానం భక్తి పారవశ్యంలో ఓలలాడింది. శ్రీరామనవమి సందర్భంగా కల్యాణ కాంతులతో కళకళలాడిన పురుషోత్తముడికి సోమవారం పుష్కర సామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవం జరగనుంది.మిథిలా స్టేడియానికి చేరుకున్న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దంపతులు, స్వామి వారికి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించారు. ఉప ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, దేవాదాయశాఖ. మంత్రి కొండా సురేఖ,రాష్ట్ర రెవెన్యూ గృహ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ, జౌళి సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, మధ్య ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నరహరి, నల్గొండ, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, పోరిక బలరాం నాయక్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, భద్రాచలం, పినపాక, సత్తుపల్లి, వైరా, ఇల్లందు, కొత్తగూడెం శాసనసభ్యులు, దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్,ముందుగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలు మేళతాళాలతో స్వాగతం పలికారు.స్వామి వారి కళ్యాణ వేడుకలకు తెలంగాణ హై కోర్ట్ జడ్జి జస్టిస్ సూరేపల్లి నంద, ఎపి హై కోర్టు జడ్జి కృష్ణ మోహన్, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల జడ్జీలు రాజ గోపాల్, వసంత్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.కళ్యాణ మహోత్స వాన్ని వీక్షించడానికి వచ్చే భక్తులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ నేతృత్వంలో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఉదయం 5 గంటలకు సెక్టార్ కు చేరుకుని సెక్టార్ లో ఏర్పాట్లను పర్యవేక్షించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వేడిమి దృష్ట్యా భక్తులు ఇబ్బందులు. పడకుండా మిథిలా స్టేడియం చల్లదనంగా ఉండేవిధంగా మిస్ట్ ఫాగ్ ఏర్పాటు చేశారు. ఎస్పీ రోహిత్ రాజు నేతృతంలో పోలీస్ యంత్రాంగం పట్టిష్ట బందో బస్తు ఏర్పాట్లు చేసింది.













## మన్యంలో డిప్యూటీ సీఎం పవన్ పర్యటన

**● నేటి నుంచి అడవి తల్లి బాట పేరుతో పవన్ పర్యటన**
**● అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెండు రోజులు పర్యటన**
**● గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలకు శ్రీకారం**



అరకు : గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం సరికొత్త కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతోంది. అడవి తల్లి బాట పేరుతో గిరిజన గ్రామాల్లో పూర్తి స్థాయిలో రహదారులను అభివృద్ధి చేసేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈనెల 7 నుంచి అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెండు రోజులు పాటు పర్యటించనున్నారు.ఈ నెల 7వ తేదీ ఉదయం విశాఖపట్నం విమానాశ్రయం నుంచి నేరుగా అల్లూరి సీతారామరాజు జిల్లా దుంబ్రిగూడ మండలం పెదపాడు గ్రామానికి చేరుకుంటారు. పెదపాడు గ్రామంలోని గిరిజన ఆవాసాలను సందర్శించడంతోపాటు అడవి తల్లి బాట పేరిట చేపట్టే రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి అక్కడే బహిరంగ సభలో పాల్గొంటారు.

ఉడెన్ బ్రిడ్జికి ప్రారంభోత్సవం: ఏప్రిల్ 8వ తేదీ ఉదయం అరకు మండలం, సుంకరమిట్ట చేరుకుని అక్కడ నిర్మించిన ఉడెన్ బ్రిడ్జికి ప్రారంభోత్సవం చేస్తారు. అక్కడి నుంచి విశాఖపట్నం ఇందిరాగాంధీ జూలాజికల్ పార్కుకు చేరుకుంటారు. అక్కడ ఎకో టూరిజంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి, ఎకో టూరిజంకు ఉన్న అవకాశాలపై చర్చిస్తారు.

## భద్రాద్రి రాముడికి టిటిడి పట్టు వస్త్రాలు

**సమర్పించిన టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు**



భద్రాచలం/తిరుమల : శ్రీ రామనవమి పర్వదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని భద్రాచలంలో శ్రీసీతారాముల కల్యాణాన్ని పురస్కరించుకుని స్వామి, అమ్మవారికి ఆదివారం టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు పట్టువస్త్రాలు సమర్పించారు.

ప్రతి సంవత్సరము టీటీడీ తరువున పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సందర్భంగా ముందుగా భద్రాచలం ఆలయం వద్దకు చేరుకున్న టీటీడీ ఛైర్మన్ కు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఈవో శ్రీమతి ఎల్ .రమాదేవి ఆలయ సాంప్రదాయాలతో స్వాగతం పలికారు. పట్టువస్త్రాలు సమర్పించిన అనంతరం టీటీడీ ఛైర్మన్ దంపతులు సీతారాముల కల్యాణంలో పాల్గొన్నారు.

అంతకుముందు స్థానిక ఐటీసీ అతిథి గృహం వద్ద టీటీడీ ఛైర్మన్ ను తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కలెక్టర్ శ్రీ జితేష్ పాటిల్ లు శాలువాలతో సత్కరించారు.

## త్వరలో పట్టాలెక్కనున్న అమరావతి రైల్వేలైన్



:ఏపీ స్టేట్ బ్యూరో,సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ రాజధాని పనుల్లో భాగంగా అమరావతి మీదుగా వెళ్లే ఎర్రుపాలెం-నంబూరు రైల్వేలైన్ నిర్మాణానికి రంగం సిద్ధమవుతోంది. సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఆయన కార్యాలయ అధికారులు భూసేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టారు. కొంత భాగం భూసేకరణ కొలిక్కి రావడంతో పనులు పట్టాలెక్కించేందుకు రైల్వేశాఖ సమాయత్తమవుతోంది. తొలుత 27 కి.మీ. మేర ట్రాక్తో పాటు కృష్ణానదిపై వంతెన నిర్మాణానికి రెండు నెలల్లో టెండర్లు పిలిచేలా కార్యాచరణ సిద్ధం చేసింది.

**ప్రారంభమైన ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలు**

# ఘనంగా ధ్వజారోహణం

## శాస్త్రోక్తంగా ప్రారంభమైన ముత్యాల తలంబ్రాల తయారీ



కడపః కడపజిల్లా ఒంటిమిట్టలో కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా కీలకఘట్టమైన ధ్వజారోహణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. టీటీడీ వేద పండితులు, అర్చకుల వేదమంత్రాల మధ్య వృ ఎషభ లగ్నంలో ఈ కార్యక్రమం జరిగింది. స్వామి అమ్మవార్లకు టీటీడీ సిబ్బంది పట్టువస్త్రాలు సమర్పించారు. దీనిని తిలకించేందుకు తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. శ్రీరామనవమిని పురస్కరించుకుని కోదండ రాముడిని దర్శించుకున్నారు.

మరోవైపు స్వామి వారి కల్యాణంలో వాడే ముత్యాల తలంబ్రాల తయారీ శాస్త్రోక్తంగా ప్రారంభమైంది. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ నెల 11న సీతారాముల కల్యాణం జరగనుంది. ఇందులో ముత్యాల తలంబ్రాలను వినియోగించనున్నారు. శ్రీవారి సేవకులతో టీటీడీ వీటి తయారీ ప్యాకింగ్ను ప్రారంభించింది. బ్రహ్మోత్సవాల్లో సేవలందించేందుకు కడప, అన్నమయ్య జిల్లాల నుంచి 425 మంది శ్రీవారి సేవకులు వచ్చారు.ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కల్యాణ వేదిక వద్దకు తలంబ్రాలను తెచ్చారు. బియ్యం, పసుపు, నెయ్యి కలిపి తలంబ్రాలు తయారు చేసి వాటితో పాటు ముత్యం, కంకణం ఉంచి ప్యాకెట్లను సిద్ధం చేస్తున్నారు. లక్షకు పైగా తలంబ్రాల ప్యాకెట్ల తయారీలో వారు భాగస్వామ్యమయ్యారు. కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో ప్రశాంతి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్జిత సేవలు తాత్కాలికంగా రద్దు : మరోవైపు శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఆర్జిత సేవలను తాత్కాలికంగా రద్దు చేసినట్లు ఆలయ తనిఖీ అధికారి నవీన్కుమార్ పేర్కొన్నారు. అర్చన, అంతరాలయం ప్రవేశం, సీతారామలక్ష్మణ మూలవరులకు అభిషేకం, స్వర్ణ పుష్పార్చన సేవలను నిలిపేసినట్లు చెప్పారు. ఉత్సవాలు ముగిసిన అనంతరం ఆర్జిత సేవలకు అనుమతిస్తామని, ఈ విషయాన్ని భక్తులు గమనించి సహకరించాలని కోరారు.

ఒంటిమిట్ట శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాలకు శనివారం నాడు శాస్త్రోక్తంగా వేదపండితులు అంకురార్పణ చేశారు. ఉత్సవమూర్తులను పట్టువస్త్రాలు, పుష్పమాలికలు, ఆభరణాలతో సుందరంగా అలంకరించారు. రంగ మండపంలో ఉత్సవాలకు అంకురార్పణకు శ్రీకారం చుట్టారు. గణపతి పూజ, సభా అనుజ్ఞ, విశ్వక్సేన ఆరాధన, భగవత్ సంకల్పం, వాసుదేవ పుణ్యాహావాచనం, రక్షాబంధనం, ఆచార్య రుత్విక్ వరణం, పవిత్ర పుట్ట మన్ను సేకరణ, సమర్పణ, అంకురార్పణ, గరుడ ప్రతిష్ఠ, అంకురార్పణ హోమం, పూర్ణాహుతి పూజలు నేత్రపర్వంగా సాగాయి.

## ఏపీకు 750 బస్‌లు

**పీఎం ఇ బస్ సేవా పథకం కింద రానున్న బస్‌లు**




ఏపీ సూర్య ప్రధాన ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వం పీఎం ఇ బస్ సేవా పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా 10 వేల ఎలక్ట్రిక్ బస్సుల్ని ప్రవేశపెడుతోంది. మొత్తం 20 వేల కోట్లతో పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యం ద్వారా బస్సులు అందుబాటులో తీసుకొస్తోంది. వివిధ రాష్ట్రాల్లోని ఆర్టీసీలకు కాంట్రాక్టర్ల ద్వారా వీటిని నడపనున్నారు. కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ ఈ పథకాన్ని పర్యవేక్షిస్తుంది. ఏపీలో మొత్తం 11 నగరాలు ఈ పథకానికి అర్హత సాధించాయి. ఈ 11 నగరాల్లో మొత్తం 1050 ఎలక్ట్రిక్ బస్సుల్ని అందించనుంది. మొదటి దశలో 750 ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయి. పూణేకు చెందిన పిన్నాకిల్ మొబిలిటీ సొల్యూషన్స్ సంస్థ టెండర్ దక్కించుకుంది.తొలి దశలో వస్తున్న 750 బస్సుల్లో 100 బస్సులు విశాఖపట్నంకు మంజూరు కాగా అందులో 50 సింహపురి డిపోకు, 50 గాజువాక డిపోకు కేటాయించారు. విజయవాడకు మరో 100 బస్సులు కేటాయించారు. గుంటూరుకు 100 బస్సులు, నెల్లూరుకు 100, కర్నూలుకు 50 బస్సులు వస్తున్నాయి. ఇక కాకినాడ, రాజమండ్ర, కడప, అనంతపురం డిపోలకు 50 బస్సుల చొప్పున మంజూరయ్యాయి. తిరుపతి, మంగళగిరి డిపోలకు చెరో 50 బస్సుల కేటాయించారు. ఈ బస్సులకు ఛార్జింగ్ స్టేషన్లను ఆయా డిపోల్లోనే ఏర్పాటు చేయనున్నారు.ఈ బస్సుల్లో రెండు కేటగిరీలున్నాయి. ఒకటి 12 మీటర్ల పొడవు, మరొకటి 9 మీటర్ల పొడవు కలిగి ఉన్నాయి. వీటిలో 9 మీటర్ల పొడవు ఉన్న బస్సులకు కిలోమీటర్కు 62.17 రూపాయల చొప్పున సదరు కాంట్రాక్టర్కు ఆర్టీసీ చెల్లిస్తుంది. ఇక 12 మీటర్ల పొడవు ఉన్న బస్సుకు కిలోమీటర్కు 72.55 రూపాయల చొప్పున ఆర్టీసీ చెల్లిస్తుంది.

## వైభవంగా రాములోరి కళ్యాణ వేడుకలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : శ్రీరామనవమి వేడుకలను ఏపీలో ఘనంగా నిర్వహించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల్లో రాములోరి కళ్యాణం ఘనంగా జరిగింది. తిరుమలలో శ్రీరామ నవమి వేడుకలు వైభవంగా నిర్వహించారు టీటీడీ అధికారులు. శ్రీరామ నవమిని పురస్కరించుకుని ఉదయం 9 నుండి 11 గంటల వరకు రంగ్నాయ్కుల మండ్పంలో శ్రీ సీతా లక్ష్మణ సమేత హనుమంతుల వారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. తిరుమలలో సీతారామ స్వాములవారికి స్నపన తిరుమంజనం ఇందులో భాగంగా ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో అర్చకులు రంగనాయక మండపంలో, వేదమంత్రోచ్చరణల నడుమ అభిషేకం చేశారు. సాయంత్రం 6.30 నుండి రాత్ర 8 గంటల వరకు హ్నుమంత వాహ్నసేవ జరగనుంది. ఆ త్రువాత రాత్ర 9 నుండి 10 గంటల నడుమ బంగారువాకిలి చెంత శ్రీరామనవమి ఆస్థానాన్ని వేడుకగా టిటిడి అధికారులు నిర్వహించారు.

తిరుపతిలోని కోదండరామాలయంలో భక్తుల రద్దీ అంతేకాదు తిరుపతిలోని కోదండరామాలయం రామనామస్మరణలతో మారుమ్రోగుతోంది. శ్రీరామ నవమి సందర్భంగా ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది.

భక్తుల కోసం టిటిడి ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు మంచినీరు, మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. వివిధ రకాల పుష్పాలు, విద్యుత్ దీపాలంకరణలతో ఆలయాన్ని ముస్తాబు చేశారు. శ్రీరామనవమి పర్వదినం కావడంతో ఆలయంలో మూలవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. మధ్యాహ్నం ఆస్థానాన్ని నిర్వహించారు.

ఈరోజు రాత్ర హనుమంతవాహసేవను నిర్వహించనున్నారు.

# వైద్యారోగ్య కార్యాలయంలో అవినీతి తిమింగలాలు

**● అవినీతికి అడ్డాగా మారిన సిక్కోలు డీఎంహెచ్‌వో కార్యాలయం ● చిన్నస్థాయి సిబ్బంది నుంచి అధికారుల వరకు అవినీతి దందా**



శ్రీకాకుళం : ఉద్యోగ నియామకాలు, బదిలీలు, డివ్యుటేషన్లు, సర్వీస్ రిజిస్టర్ల అప్గ్రేడ్, ఇలా ఒకటేమిటి ఏ పని చేయాలన్నా సరే చేయి తడపాల్సిందే! ఆఖరికి మెడికల్ లీవ్ తర్వాత తిరిగి విధుల్లో చేరాలన్నా అధికారులకు దక్షిణ చెల్లించాల్సిందే! లేకుంటే దస్త్రం ముందుకు కదలదు. సిక్కోలు వైదార్యారోగ్య శాఖలో అడుగడుగునా అవినీతి తాండవిస్తోంది. తాజాగా డీఎంహెచ్వోతో పాటు క్యాంప్ క్లర్క్ లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడటం వాస్తవ పరిస్థితికి అద్దం పడుతోంది.

ఏసీబీకి చిక్కిన లంచాధికారులు: శ్రీకాకుళం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖకు అవినీతి మకిలి పట్టింది. డీఎంహెచ్వో కార్యాలయం అక్రమాలకు అడ్డాగా మారిందని కొన్నాళ్లుగా ఆరోపణలు వెల్లువెత్తుతూనే ఉన్నాయి. చిన్నస్థాయి సిబ్బంది నుంచి అధికారుల వరకు పనికో ధర నిర్ణయించి డబ్బులు దండుకోవడం నిత్యకృత్యంగా మారింది. కళ్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీనియర్ అసిస్టెంట్గా పనిచేస్తున్న దివ్యాంగురాలు కాంతమ్మ కొంతకాలంగా సెలవులో ఉన్నారు. ఆమెను తిరిగి విధుల్లోకి చేర్చుకునేందుకు డీఎంహెచ్వో లంచం డిమాండ్ చేశారు. కాంతమ్మ ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో వీరి అవినీతి బండారం బయటపడింది. డీఎంహెచ్వో బాలమురళీకృష్ణతో పాటు క్యాంపు క్లర్క్ సురేష్ కుమార్ ఈ నెల 3వ తేదీన కాంతమ్మ నుంచి 20 వేలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు అడ్డంగా దొరికిపోయారు.

డీఎంహెచ్వో కార్యాలయంలో ఓ అధికారి అక్రమాలకు అడ్డూ అదుపూ లేకుండా పోయింది. ఉన్నతాధికారులతో చేతులు కలిపి పెద్ద మొత్తంలో దోచేస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఎంఎస్వో, ఎఫ్ఎన్వో, సహాయకుల నియామకంలో చేతివాటం చూపినట్లు సమాచారం. ఉద్యోగ పదోన్నతుల విషయంలో సీనియర్లను పక్కనపెట్టి మరీ ముడుపులు ఇచ్చిన జూనియర్లకే ప్రమోషన్లు. ఇక డిప్యుటేషన్లోనూ పైసలిచ్చినవారికే పచ్చజెండా. మెరిట్ లిస్టో పేరుంటే సరిపోదు. చేయి తడిపినోళ్లకే కొలువులు. నియామకాల్లో అన్యాయం జరిగిందంటూ ఎంతో మంది ఫిర్యాదులు చేశారంటే అవినీతి ఎంత పెద్దమొత్తంలో జరుగుతోందో తెలుస్తోంది.

## శ్రీవారిని దర్శించుకున్న సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మొదటిసారిగా తిరుమలకు విచ్చేసిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా ఆదివారం ఉదయం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు.జస్టిస్ సంజీవ్ ఖన్నాకు ఆలయ మహాద్వారం వద్ద టీటీడీ ఈవో జె.శ్యామల రావు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అర్చకులు మేళతాళాల మధ్య వేద మంత్రాలు నడుమ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి సంప్రదాయబద్ధంగా ఇష్టికఫాల్ స్వాగతం పలికారు.స్వామివారి దర్శనం తరువాత భారత ప్రధాన న్యాయమూర్తి ని అర్చకులు శేష వస్త్రం కప్పిన అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందజేశారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4 సోమవారం 7 ఏప్రియల్ 2025

suryaeditpage@gmail.com

## అతడు..



వేయి చంద్రోదయాలు చూసిన వాడు
వేవేల గ్రంధాలయాలు మోసిన వాడు
ఎన్ని ఇంద్రధనుస్సులు దాచినాడో
కన్నులలో వెన్నెలనెంత నింపినాడో,
ఆ గొంతులో ఎన్ని సెలయేళ్ళో,
వెండి గిన్నె లాంటి ఆ గుండె నిండా
ఏ అత్తరు పరిమళాలో?
ఆ అనుభవానికి శిరస్సు వంచాను
అడగక పోయినా అభినందించాను
చిత్రం! ఆ మోముపై
నెలవంకయినా పూయలేదు
పలకరింపు తాకిన ఆ సరస్సు పై
చిరు ప్రకంపనైనా కానరాదు
వెనుతిరిగిన నేనిప్పుడు
పసి మోముకై వెదకాలి
ఋతువుల కొలతలు పక్కన పెట్టి,
సహజంగా ఉదయించే
నగవులను దర్శించి
మానవ సంగీతమై ప్రవహించాలి.

**డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ.**
**9440836931.**

## శిశిరమా ఏమిటిది?



ఓ శిశిరమా ఎందుకే ఆకులంటే చిరాకు
ఆకులన్ని రాలుస్తావు
మోడుబారిన కొమ్మను చూసి సరదా
పడతావు
ఎంత కఠిన హృదయం నీది
కఠిన శిలలుకూడ శోకిస్తాయే
జాలిలేని పాషణానివా నీవు
వసంతం చూడు
నేలమ్మ పచ్చచీర ధరించినట్లు
కొమ్మలు చిగురించి పచ్చదనం నింపుతుంది
అని శిశిరాన్ని ఒకరోజు అడిగేశా
అప్పుడు ఆ శిశిరం ఇలా చెప్పింది
ఓ వసంత ప్రేమికుడా
చిగురుటాకులను స్వాగతించడానికే
పండు టాకులను రాల్చేది
నేటి చిగురుటాకే
రేపటి పండుటాకు
అది రాలి కొత్తచిగురుకు
బాట వేయడం
సృష్టి ధర్మం
రేపటి ముస్తాబుకు బూజుదులపడం నాపని
నన్ను నిందిస్తావేమిటి మిత్రమా!
ఆరు ఋతువులు ఆరు భిన్న ప్రక్రియలు
మీ జీవితం అంతే
ప్రకృతి అన్ని ఋతువులను సమంగా
ఆస్వాదించినట్లు
మీరు సుఖదుఃఖాలను సమంగా
ఆస్వాదించండి అని
మంచి క్లాస్ పీకిందండోయ్
శిశిరం నిజమేకదా!

**డా వి.డి.రాజగోపాల్**
**9505690690**

## రామాయణ రసామృతం

అయోధ్యలో రామయ్య
కాశీలో కొలువైన శివయ్య
బృందావనంలో కన్నయ్య
ఏడు కొండల్లో వెంకన్న
భగవత్ కొవెలలు వేరైనా..
రూపురేఖలు రకరకాలైనా..
లోక కల్యాణమే పరమ లక్ష్యం !
సింహాచల గిరి శ్రేణుల్లో..
ఆదిశేషుని ఏడు పడగలు
సప్తగిరుల ప్రకృతి మాలలు
వేంకటాద్రి గిరి శిరస్సున..
వెలిసె వడ్డికాసుల వెంకన్న
అలివేలు తిరుమల దేవర్
అన్నమయ్య కీర్తించిన బాలాజీ !
మనో మందిర పంజరంలో..
'రామ'చిలుకను నిలుపుదాం
మందర గరళ గళ విధ్వంసం
రామాయణ అప్రియ కొనసాగింపు
శకుని ఆజ్యం పోసిన భారతం
శుర్పణఖ కామవాంఛ గాయమే..
సోదర రావణవధకే అంకురార్పణ !
శ్రీనివాసుడి తిరుమల వారధి
వెంకటేశ్వరుడి సల్లని సన్నిధి
భక్తుల పాలిట బాలాజీ పెన్నిధి
ఆపన్నుల వితల అమృత కలశం
వరదరాజే వరాలు ఇచ్చే దైవం
కోర్కెలు తీర్చే అమృత అక్షయ పాత్ర
కొత్తపల్లి స్వయంభూ స్వామి చెంత !

**మధుపాళీ**
**9949700037**

## పుస్తకాల తోటలో (33)

**డా: అమ్మిన @ 77298 83223**




అచ్చంగా బాలసాహితీ వికాస కృషిలో తల మునకలవుతున్న విశాఖ బాల సాహితీ మూర్తి, "కొల్లూరు స్వరాజ్యం వెంకట రమణమ్మ", బాల సాహిత్యాన్ని అన్ని మూలల్లో ముట్టిన ఈ పంతులమ్మ తన విశ్రాంత జీవితం మొత్తం తెలుగు బాల సాహిత్యానికే అంకితం చేసిన సౌజన్య శిరోమణి, 14 వసంతాలుగా ప్రతిఫలాపేక్ష లేకుండా ఉత్తరాంధ్ర నుంచి "బాల బాట" పిల్లల మాసపత్రిక వెలువరిస్తున్న ధీర నారి, ఒకపక్క పత్రిక నిర్వహణ చూసుకుంటూనే మరోపక్క వేసవి సెలవుల్లో పిల్లల్లో సృజనాత్మకత పెంచే కార్యక్రమాలు చేపడుతూ సమయం చిక్కినప్పుడల్లా వివిధ ప్రక్రియలో పిల్లల కోసం రచనలు చేస్తూ పుస్తకాలు ప్రచురిస్తున్న ఆదర్శమూర్తి రమ-ణమ్మ గారు వెలువరించిన పుస్తకాలలో ఒకటి "బాల బృందావనం" బాలగేయ సంపుటి, 32 గేయాలు గల ఈ సంపుటిలోని ప్రతి గేయం భావి పౌరులకు దేశభక్తిని, శ్రమ విలువను, చాటిచెబుతూ సామాజిక సాంస్కృతిక వివరాలు విశేషాలు అందంగా వివరించాయి,

సాధారణంగా తూనీగలను బంధించి అల్లరి చేయడం పిల్లల సహజ లక్షణం, కానీ రచయిత్రి రమణమ్మ అందుకు భిన్నంగా ఒక చిన్నారి తేనెటీగను బంధించకుండా దానికి కావలసినవన్నీ సమకూర్చి అది స్వేచ్ఛగా తిరగాడుతుంటే చూస్తూ ఆనందిస్తాను, అని తేనెటీగను వేడుకుంటూ ఆహ్వానించే చక్కని గేయం ద్వారా జీవ కారుణ్యంలోని అందం ఆనందం పసి మనసులకు చక్కగా బోధించారు. అలాగే చదువు వల్ల కలిగే ఉపయోగాన్ని విలువను "చక్కగ చదివితే" బుల్లి గేయం ద్వారా ఎంచక్కా చెప్పారు, అలాగే మన దేశ సంస్కృతి సాంప్రదాయాల్లో భాగమైన దసరా, దీపావళి, ఉగాది, మొదలైన పండుగలలోని పరమార్థం గురించి అలతి అలతి పదాలతో అందమైన గేయాల రూపంలో ఆంగ్ల మీడియం విద్యార్థులకు సైతం చక్కగా అర్థమయ్యే సరళ తెలుగులో వ్రాశారు. దేశభక్తికి ఆలవాలమైన స్వచ్ఛభారత్, జై వీర సైనిక, నాదేశం, వంటి గేయాల ద్వారా ఆబాల గోపాలానికి దేశ ప్రేమ ఎలా కలుగుతుందో తెలియాలి అంటే అందులోని అక్షరమాధుర్యం ప్రత్యక్షంగా ఆస్వాదిస్తూ చదవాల్సిందే మరి!. అమ్మ భాషలోని గొప్పదనం అక్షరాల రవళితో రంగరించి ఎంత బాగా వ్రాసారో మార్చుకు చూద్దాం..

**"అమ్మ భాష మిన్నరా/ అస్తిత్వం నిలుపరా!/ కుక్షి నింపు నెపమునా/ కాలరాసి పోకురా..."** అంటూనే..... **అమ్మ భాష నొదులుకొని/ పరపంచలు ఎలారా!/ ఎంత మేధ చూపిన/ సేవ ఎంత చేసినా/ భారతీయ సంతతివే/ భవితవ్యం మరవకురా!/ అంటూ హెచ్చరిక చేస్తూ....**

**తెలుగు భాష మనదిరా/ తెలివి పెంపు చేయురా/ తెలుగు ఘనత తెలియరా/ తెలుగు పలుకు పలకరా!/** అంటూ తెలుగు భాష యొక్క గొప్పతనం చిన్నారుల మనసులకు హత్తుకు పోయేలా అందమైన అక్షరావళి సాయంగా గేయీక రించారు,

ప్రతి ఒక్కరి బాల్యానికి చిరునామాలైన కాగితం పడవల గురించి, ఆరోగ్యానికి అవసరమైన పళ్ళు, పెరటి తోట, అందాలు పిచ్చుకలు, బాతుల సోయగాలు, బార్లు తీరిన మొక్కల వైభవం, ఇలా మనం నిత్యం చూసే చిన్న చిన్న అంశాలనే అందమైన గేయాలుగా మలచి అటు బావి గేయ రచయితలకు మార్గదర్శనం చేస్తూనే.... చిన్నారుల మనసుల్లో వారికి ఇష్టమైన గేయాల రూపంలో చెరగని ముద్ర వేసిన బాలబాట రమణమ్మ గారి అక్షరకృషి అందరికీ ఆదర్శనీయం అభినందనీయం.

బాల బృందావనం (బాల గేయాలు) రచన: కొల్లూరు స్వరాజ్యం వెంకటలక్ష్మి, పేజీలు:36, ధర: 60/- రూ, ప్రతులకు:- రచయిత్రి, శివ నారాయణి నిలయం,7-1-67/3, మసీదు ఎదురుగా విశాఖపట్నం-530 017, చరవాణి: 93472 11537.

## జంబూద్వీపంలో భారతవర్షం కర్మభూమి



**వనం జ్వాలా నరసింహారావు**
**80081 37012**

**కం॥ చదివెడిది భాగవతమిది,**
**చదివించును కృష్ణు, డమృతఝరి పోతనయున్**
**చదివినను ముక్తి కలుగును,**
**చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై**

వర్షాలన్నింటిలోను భారత వర్షమే కర్మక్షేత్రం. ఏ వర్షంలో ఎవరు ఎలాంటి సుఖదుఃఖాలను అనుభవించినా దానికి కారణాలైన పుణ్యకర్మలనీ, పాప కర్మలనీ ఆచరించే స్థలం భారత వర్షం. మిగతా ఎనిమిది వర్షాలు పుణ్యకర్మలను అనుభవించే స్థానాలు. పుణ్యకర్మలను అనుభవించే స్థానానికి స్వర్గం అని పేరు. ఆ కర్మలో కొంతమేరకు కర్మఫలాన్ని అనుభవించి, మిగులు ఉండగా జీవులు భూమిని చేరుతూ ఉంటారు. అలా చేరి, మిగిలి ఉన్న పుణ్యఫలాలను అనుభవిస్తారు. వాటిని భౌమ స్వర్గాలని అంటారు. అలాంటి భౌమ స్వర్గాలు ఎనిమిది వర్షాలు. దానికి మూలమైన పుణ్యాన్ని ఆచరించే స్థానం భారత వర్షం. ఇక శ్రేష్టమైన భారత వర్షం కథ ఏమిటంటే:

స్వాయంభవ మనువుకు ప్రియవ్రతుడు అనే కొడుకు జన్మించాడు. అతడికి అగ్నీధ్రుడు అనే కుమారుడు పుట్టాడు. అతడికి నాభి అనే వాడు పుట్టి బాలి చక్రవర్తితో స్నేహం చేశాడు. సమస్త భూమండలాన్ని పాలించాడు నాభి. అతడికి ఋషభుడు అనే సద్గుణవంతుడైన కొడుకు పుట్టాడు. అతడి కొడుకుల్లో పెద్దవాడైన భరతుడు ఘోరమైన తపస్సు చేసి, మనస్సును సంసార బంధాల నుండి మళ్లించి చివరకు వాసుదేవుడిని చేరుకున్నాడు. ఆ పుణ్యాత్ముడు ఏలిన భూమండలానికి అతడి పేరుమీద 'భారతవర్షం' అని ఏర్పడి, క్రమేపీ జగత్ప్రసిద్ధం అయింది.

ఇలావృతం మొదలుగా గల తొమ్మిది వర్షాలలోనూ భగవానుడైన నారాయణుడు అవతరించి, నిత్యం లోకాలను అనుగ్రహిస్తూ, లోకులందరికీ జ్ఞానం ఇస్తాడు. ఇలావృత వర్షానికి అధిపతి త్రిపురాలను హరించిన రుద్రుడు. భద్రాశ్వ వర్షానికి అధిపతి భద్రశ్రవుడు. హరి వర్షానికి అధిపతి నరసింహస్వామి. కేతుమాల వర్షంలో భగవానుడు కామదేవుడు (ఈయన్నే ప్రద్యుమ్నుడు అని అంటారు) అనే పేరుతో లక్ష్మీదేవికి ప్రీతి కలిగిస్తూ ఉంటాడు. ఈ వర్షానికి అధిపతులు ప్రజాపతైన సంవత్సురిడి కుమార్తెలు, కుమారులు. కొడుకులు పగళ్లు, కూతుర్లు రాత్రులు. రమ్యక వర్షానికి అధిదేవత మత్స్యరూపంలో ఉంటాడు. అతడు హరే! ఈ వర్షాధిపతి మనువు. ఇతడు మత్స్యమూర్తిని ఆరాధిస్తుంటాడు. ఇక హిరణ్మయ వర్షం అధినేత కూర్మావతార రూపుడైన పద్మగర్భుడు శ్రీమహావిష్ణువు. పితృదేవతల అధిపతైన అర్యముడు హిరణ్మయవర్ష పాలకుడు. ఉత్తర కురు భూములకు వరాహదేవుడు అధిపతి. భూదేవి అతడికి పూజ చేస్తుంటుంది. కింపురుష వర్షానికి సీతాలక్ష్మణ సమేతుడైన శ్రీరామభద్రుడు అధిపతి. భారత వర్షానికి అధిపతి నారాయణుడు. బదరికాశ్రమంలో నరుడితో కలిసి తపస్సు చేశాడు. భారత వర్షంలో ఎన్నో పుణ్యశైలాలు, గంబీరంగా ప్రవహించే అనేక నదులు ఉన్నాయి. అవి....

పుణ్యశైలాలు: మలయ పర్వతం, మంగళ ప్రస్థం, మైనాకం, ఋషభం, కూతకం, కొల్లకం, సహయం, వేదగిరి, ఋష్యమూకం, శ్రీశైలం, వేంకటాద్రి, మహేంద్రం, వారిధరం, వింధ్యపర్వతం, శుక్తిమత్పర్వతం, ఋక్ష గిరి, పారియాత్రం, ద్రోణపర్వతం, చిత్రకూటం, రైవతకం, కుకుభం, నీలగిరి, గోకాముఖం, ఇంద్రకీలం, రామగిరి మొదలైనవి.

పవిత్ర నదులు: పైన చెప్పిన పర్వతాలకు పుత్రికలైన పుణ్యనదులు: చంద్రపట, తామ్రపర్ణి, కృతమాల, వైహాయాసి, కావేరి, వేణి, పయస్విని, పయోద, శర్కరావర్త, తుంగభద్ర, కృష్ణవేణి, భీమరథి, గోదావరి, నిర్వింధ్య, పయోష్ణి, తాపి, రెవ, సురస, చర్మణవతి, వేదస్మృతి, ఋషికుల్య, త్రిసోమ, కౌశికి, మందాకిని, యమునా, సరస్వతి, దృషద్వతి, గోమతి, సరయువు, భోగవతి, సుషోమ, శతద్రువు, చంద్రభాగ, మరుద్వరుధ, వితస్త, అసిక్ని, విశ్వ అనే మహానదులు. నర్మదానది, సింధువు, శోణ అనే నదాలు భారత వర్షంలో ప్రవహిస్తున్న మహా ప్రవాహాలు. వీటిల్లో పవిత్రంగా స్నానాలు చేస్తే మానవులు ముక్తిని పొందుతారు.

భారత వర్షం ఎంతో ఉత్తమమైనదని మహాపురుషులు స్తుతిస్తారు. భారత వర్షంలో జన్మించిన వారి భాగ్యాన్ని వర్ణించి చెప్పడం సాధ్యం కాదు. భారత వర్షంలో శ్రీహరి ఎన్నో అవతారాలను ఎత్తి, జీవులకు తత్త్వం ఉపదేశించాడు. అందువల్ల భారత వర్షంలోని జనులకు సాధ్యం కానిదేదీ లేదు. నారాయణుడిని స్మరించడం వల్ల సకల పాపాలు నశిస్తాయి. భారత వర్షంలో ఒక్క క్షణకాలం మనఃపూర్వకంగా సర్వ సంగ పరిత్యాగం చేస్తే, అతడు పురుష శ్రేష్టుడు అవుతాడు. ఒక్కమాటలో చెప్పాలంటే, భారత వర్షం మోక్షాన్ని పొందడానికి అనువైన కర్మ భూమి, యజ్ఞాభూమి.

ఏడు వర్షాల ప్లక్ష ద్వీపం

జంబూ ద్వీపానికి చుట్టూ లక్ష యోజనాల మేర ఉప్పు సముద్రం చుట్టి ఉన్నది. ప్లక్ష ద్వీపానికిచుట్టూ చెరకు రసం నిండిన సముద్రం ఉన్నది. అది రెండు లక్షల యోజనాల మేర చుట్టి ఉన్నది. ద్వీప మధ్య భాగంలో ప్లక్షం అనే జువ్వి చెట్టు ఉన్నది కాబట్టి ఈ ద్వీపానికి ప్లక్ష ద్వీపం అన్న పేరు వచ్చింది. అగ్నిదేవుడు దీనికి అధిపతి. (ప్రియవ్రతుడి కొడుకు ఇధ్మజిహ్వుడు దీని పాలకుడు). ఈ ప్లక్ష ద్వీపాన్ని ఏడు వర్షాలుగా విభజించడం జరిగింది. అవి శివ, యశస్య, సుభద్ర, శాంత, క్షేమ, అమృత, అభయ అనేవి.

ఈ సప్త వర్షాలకు సప్త కుల పర్వతాలున్నాయి. వాటి పేర్లు: మణికూటం, వజ్రకూటం, ఇంద్రసేనం, జ్యోతిష్మంతం, ధూమ్రవర్ణం, హిరణ్యగ్రీవం, మేఘమాలం. ఈ వర్షాలకు సప్త మహానదులున్నాయి. అవి: అరుణ, నృమ్ణ, అంగిరసి, సావిత్రి, సుప్రభాత, ఋతంబర, సత్యంభర అనేవి. ప్లక్ష ద్వీపానికి ముందు, జంబూద్వీపానికి మధ్య లవణ సముద్రం ఉన్నట్లే, ప్లక్ష శాల్మలీ ద్వీపాలకు మధ్యలో ఇక్షురస జలంతో నిండిన ఇక్షురస సముద్రం ఉన్నది. ఇది రెండు లక్షల యోజనాల విస్తీర్ణం కలిగి ఉంటుంది. ఇక్షురస సముద్రానికి రెట్టింపు వైశాల్యం కలిగినది శాల్మలీ ద్వీపం.

శాల్మలీ ద్వీపంలో శాల్మలీ వృక్షం (బూరుగు చెట్టు) విస్తీర్ణం ప్లక్ష ద్వీపం విస్తీర్ణమంత ఉంటుంది. ఈ వృక్షం వల్లనే ఆ ద్వీపానికి శాల్మలీ అన్న పేరొచ్చింది. ఈ వృక్షం మూలంలో, వేదాలే అవయవాలుగా ఉన్న పతత్రి రాజు-పక్షిరాజు గరుత్మంతుడు నివసిస్తూ ఉంటాడు. శాల్మలీ ద్వీపానికి యజ్ఞబాహువు పాలకుడు. ఇతడు ప్రియవ్రతుడి కొడుకు. యజ్ఞబాహువు తన ఏడుగురు కొడుకుల పేర్లతో ఏడువర్షాలను విభజించి వారికిచ్చాడు. అవి: సురోచనం, సామనస్యం, రమణకం, దేవబర్హం, పారిభద్ర, అప్యాయనం, అభిజ్ఞాతం అనేవి. ఈ వర్షాలలో సరిహద్దు పర్వతాలు ఏడు ఉన్నాయి. అవి: సురస, శతశృంగ, వామదేవ, కుంద, ముకుంద, పుష్పవర్ష, శతశ్రుతులు అనేవి. ఏడునదులు అక్కడ ప్రవహిస్తున్నాయి. అవి: అనుమతి, సినీవాలి, సరస్వతి, కుహువు, రజని, నంద, రాకలు అనేవి.

శాల్మలీ ద్వీపానికి చుట్టూ సురా సముద్రం ఉంది. దాని విస్తీర్ణం నాలుగు లక్షల యోజనాలు. సురా సముద్రానికి చుట్టూ కుశ ద్వీపం ఉన్నది. దాని విస్తీర్ణం ఎనిమిది లక్షల యోజనాలు. కుశ ద్వీపం చుట్టూ ఘృత సముద్రం ఉన్నది. ఆ ద్వీపంలో దేవతలు నిర్మించిన కుశస్తంబం ఉన్నది. ఆ స్తంబం ఉండబట్టే దాని పేరు కుశ ద్వీపం అని వచ్చింది. కుశ ద్వీపానికి ప్రియవ్రతుడి కొడుకు హిరణ్యరేతసుడు అధిపతి. యితడు తన కొడుకుల పేర్లతో వర్షాల్ని విభజించి ఏర్పాటు చేశాడు. కుశ (ద్వీప) వర్షం లో బభ్రువు, చతుశ్ళ0గం, కపిల, చిత్రకూటం, దేవానీకం, ఉర్ధ్వరోమం, ద్రవిణం అనే ఏడు పర్వతాలున్నాయి. రసకుల్య, మధుకుల్య, శ్రుతవింద, మిత్రవింద, దేవగర్భ, ఘృతచ్యుత, మంత్రమాల అనే ఏడు మహానదులు ఉన్నాయి.

కుశ ద్వీపానికి చుట్టుకుని ఘృతసముద్రం ఉన్నది. దాని వైశాల్యం ఎనిమిది లక్షల యోజనాలు. దానికి అవతల పదహారు లక్షల యోజనాల విస్తీర్ణంతో క్రౌంచ ద్వీపం ఉంది. దాని మధ్యలో క్రౌంచం అనే ఒక పర్వతం ఉంది. దీని మూలంగానే ఆ ద్వీపానికి ఆ పేరొచ్చింది. ఈ ద్వీపానికి అధిపతి కూడా ప్రియవ్రతుడి మరో కొడుకు ఘృతవృష్టుడు. తనకొడుకులైన ఆమోద, మధువహ, మేఘవృష్ణ, సుధామ, ఋషిజ్య, లోహితార్ణ, వనస్పతులానే వారి పెళ మీద వర్షాలను ఏర్పాటు చేశాడు. ఆ వర్షం (క్రౌంచ ద్వీపం) లో శుక్ల, వర్ధమాన, భోజన, ఉపబర్హణ, నంద, నందన, సర్వతోభద్ర ము అనే ఏడు పర్వతాలుబీ అభయ, అమృతౌఘ, ఆర్యక, తీర్థవతి, తృప్తిరూప, పవిత్రవతి, శుక్ల అనే ఏడు నదులున్నాయి.

క్రౌంచ ద్వీపాన్ని చుట్టుకుని పాల సముద్రం ఉన్నది. దాని విస్తీర్ణం పదహారు లక్షల యోజనాలు. దానిలో శాక ద్వీపం ఉన్నది. ఇది 32 లక్షల యోజ నాల విస్తీర్ణంతో ఉన్నది. ఆ ప్రదేశమంతా శాక వృక్ష సుగంధంతో నిండి ఉండడం వల్ల ఆ ద్వీపానికి శాక ద్వీపం అన్న పేరొచ్చింది. ప్రియవ్రతుడి కొడుకైన మేధాతిథి ఈ శాక ద్వీపానికి అధిపతి. ఇతడి ఏడుగురు కొడుకుల పేర్ల మీద వర్షాలను విభజించి పట్టం కట్టాడు. అవి: పురోజన, పవమాన, ధూమ్రానీక, చిత్రరథ, బహురూప, విశ్వాధార. ఈ శాక ద్వీపానికి ఏడు సరిహద్దు పర్వతాలున్నాయి. అవి: ఈశాన, ఉరుశృంగ, బల భద్ర, శతకేసర, సహస్ర స్రోత, దేవపాల, మహానస అనేవి. ఈ



### శ్రీ మహాభాగవత కథ-30

ద్వీపం లో అనఘ, ఆయుర్ద, ఉభయసృష్టి, అపరాజిత, పంచనది, సహస్రసృతి, నిజధృతి అనే సప్త మహానదులున్నాయి.

శాక ద్వీపాన్ని ఒరుసుకుంటూ చుట్టూ పెరుగు సముద్రం ఉన్నది. దాంట్లో పుష్కర ద్వీపం ఉన్నది. దీని విస్తీర్ణం 64 లక్షల యోజనాలు. ఇది మహాద్వీపం. దీంట్లో పదివేల బంగారు రేకులతో పద్మం ఉన్నది. ఇది బ్రహ్మదేవుడి పీఠం. పుష్కర ద్వీపం మధ్యన మానసోత్తరం అనే పర్వతం ఉన్నది. ఇది వర్షాల మధ్య సరిహద్దు గిరిలాగా ఉంటుంది. మానసోత్తర పర్వతం ఎత్తు పదివేల యోజనాలు. వైశాల్యం కూడా అంతే. దీనికి చుట్టూ నాలుగు పురాలున్నాయి. అవి: ఇంద్ర, అగ్ని, వరుణ, కుబేరు లోకపాలకుల పురాలు. ఈ పర్వతానికి పైన సంవత్సరాత్మకమై సూర్యరథ చక్రం మేరు ప్రదక్షిణం చేస్తూ ఉంటుంది. అది ఒకసారి ప్రదక్షిణం చేసే కాలమే అహోరాత్రం అనబడుతుంది. ప్రియవ్రతుడి కొడుకు వీతిహొత్రుడు పుష్కర ద్వీపానికి అధిపతి. అతడి ఇద్దరి కొడుకుల పేర్లమీద రమణక, దాతక అనే రెండు వర్షాలుగా ఈ ద్వీపాన్ని విభజించడం జరిగింది.

ఇదీ, శుద్ధోదక సముద్రం వరకు ఉండే సప్తద్వీప రూపంగా ఉన్న భూమండల వర్ణన.

పుష్కర ద్వీపాన్ని చుట్టుకుని 64 లక్షల యోజనాల విస్తీర్ణంతో శుద్ధోదక సముద్రం ఉన్నది. ఈ సముద్రానికి అవతల లోకాలోకం అనే పర్వతం ఉన్నది. ఇది వెలుగుకు, చీకటికి మధ్యన ఉండడం వల్ల దీనికి లోకాలోకం అన్న పేరు వచ్చింది. శుద్ధోదక సముద్రానికి, లోకాలోక పర్వతానికి మధ్యలో ఎనిమిది కోట్ల ముప్పై తొమ్మిది లక్షల యోజనాలకు విస్తరించి బంగారు రంగులో అద్దంలాగా ఒక ప్రదేశం ఉన్నది. అది దేవతలు ఉండడానికి వీలుగా ఉంటుంది. అక్కడ నేలమీద పెట్టిన ఏ వస్తువైనా తిరిగి తీసుకోవడం కుదరని పని. అక్కడి నుండి లోకాలోక పర్వతం ఎనిమిది కోట్ల యోజనాలు. సూర్యుడు మొదలుకుని ధ్రువుడి వరకు ఉండే జ్యోతిర్మండలం కిరణాలకు (లోకాలకు) సరిహద్దుగా ఉన్నందున, ఆ తరువాత మొత్తం ఆలోకం (చీకటి) ఉన్నందున, దానికి లోకాలోక పరవటం అన్న పేరొచ్చింది.

సప్త ద్వీపాలతో కూడిన భూమండలం మొత్తం విస్తీర్ణం ఏభై కోట్ల యోజనాలు. దాంట్లో నాల్గవ వంతు లోకాలోక పర్వతం ప్రమాణం. దీంట్లో సకల జగద్గురువైన బ్రహ్మ అంతర్యామిగా ఉంటాడు. బ్రహ్మదేవుడు, ఋషభం, పుష్కరచూడం, వామనం, అపరాజితం అనే పేర్లుకల నాలుగు దిగ్గజాలను లోకాలను రక్షించడానికి అక్కడ నిలిపి ఉంచాడు. భగవంతుడు సకల లోకాలను రక్షించడానికి లోకాలోక పర్వతం మీద కల్పాంతం వరకు వేచి ఉంటాడు.

వివిధాలైన ఈ లోకయాత్రలన్నీ భగవంతుడి చిచ్ఛక్తిస్వరూపిణి అయిన యోగమాయా విరచితాలే! ఇలా అనేక మంత్ర రహస్యాలతో ఆ లోకాలోక పర్వత శిఖరం మీద ఉన్న భగవంతుడికి తప్ప ఆ పర్వతానికి ఆవల వైపు ఇతరులెవ్వరికీ సంచరించడానికి వీలుపడదు. సూర్యుడు బ్రహ్మాండమధ్యంలో ఉన్నాడు. సూర్యుడి నుండి అండగోళం అంచులు రెండింటికి 25 కోట్ల యోజనాల మేర ఉన్నది. ఇలా ఉన్న సూర్యుడి వల్లనే దిక్కులు, స్వర్గం, మోక్షం, నరకం మొదలైనవన్నీ ఏర్పడుతున్నాయి. దేవతలకు, జంతువులకు, మనుష్యులకు, నాగులకు, పక్షులకు, గడ్డికి, లతలకు, పొదలకు, భూమి నుండి మొలిచే సర్వ జీవ సమూహానికీ సూర్యుడే ఆత్మగా ఉన్నాడు.

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం, రామకృష్ణ మఠంప్రచురణ ఆధారంగా)**

## జీవితమే శూన్యమేమో!

కొన్ని రచనలు చదువుతుంటే ఆ రచయిత బహుశా ఆ రచనా సృజన కోసమే జన్మించారేమో అన్న భావన కలుగుతుంది. బుచ్చిబాబు గారు రాసింది 'చివరకు మిగిలేది' అన్న ఒక్క నవలే అయినా, ఇంకా తాను చెప్పదల్చుకున్నది అంతకు మించి ఉండదేమో అన్నంత తీవ్రమైన సంఘర్షణ,ఆలోచనలు, అనుభూతులు, అనుభవాలను జీవిత వలయంలో గిరగిరా తిప్పుతూ, వాటిని ఓ గమనింపుతో చూస్తూ, జీవితం గురించి ఏదో తెలుసుకునే ప్రయత్నం చేస్తూ, జీవితం అంటే ఏమిటో తెలియని పరిస్థితుల్లో జీవిస్తూ, ఆ జీవితాన్ని జీవించడంలో సంతోషం లేదని, మనుషుల అనుబంధాలు-సంఘం కలిసి మనిషిలో జీవించాలనే కోరికను హత్య చేసే ప్రయత్నాన్ని గురించి, జీవితంలో చివరకు మిగిలేది ఏమి లేదని తేల్చడానికి రచన కథన పద్ధతి, సందర్భాలను,కథకుడి జీవితాన్ని, జీవితాన్ని ప్రభావితం చేసిన సంఘ నైతిక వలయాన్ని గురించి, జీవితానికి సంబంధించిన అనేక వాదనలను గురించి రచయిత రాసింది చదువుతుంటే, ఇదే కదా జీవితం అంటే అని పాఠకుడికి అనిపించడం వల్ల ఈ రచనలో పాఠకుడు తన జీవిత ఉద్దేశ్యాన్ని గురించి కూడా ఆలోచించుకునే ప్రయత్నం చేయడానికి ఆస్కారం ఉంది. నైతికత,ఆధ్యాత్మికత, స్త్రీ పురుష సంబంధాలు, రాజకీయాలు, మనుషుల మధ్య ఉండే గొడవలు అన్నీ ఈ నవలలో ఉన్నాయి బీఅవి సంఘటనలుగా మాత్రమే ఉండిపోతే ఈ నవలకు విశిష్టత ఉండేది కాదు అవి లోతైన దృష్టితో రచయిత చేత సృజింపబడటం వల్ల ఈ సాధారణ ఘటనల్లో అసాధారణత్వం స్పష్టం అవుతుంది. ఈ కథా కాలం రెండు ప్రపంచ యుద్ధాలను ప్రపంచం చూశాక తలెత్తిన మార్పుల ఘర్షణ ఉద్రిక్తంగా ఉన్నప్పుడూ కొంత ఆ ప్రభావం తెలుగు రాష్ట్రాల్లో ఉన్న క్రమాన్ని కూడా చిత్రించింది.

ఈ నవలలో ప్రధాన పాత్ర దయానిధి. అతని జీవితంలో జరిగిన ఘటనలు, వాటి పట్ల సమాజం స్పందించే తీరును అనుసరించే కథ ముందుకు సాగుతూ ఉంటుంది. దయానిధి తల్లి పాత్రను చిత్రించడంలో రచయిత ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. వాస్తవానికి ఆ తల్లి ఈ కథ మొత్తంలో ఎక్కడా ప్రత్యక్షంగా కనబడదు. మొదట్లోనే ఆమె మరణిస్తుంది కూడా. కానీ దయానిధి జీవితంలో అతని చర్యలు నచ్చనప్పుడు అతని బంధువులు, సమాజం, అతనంటే గిట్టని వారు కూడా ఆ తల్లి నైతికతలోని అపసవ్యతల గురించి ప్రస్తావించి, ఆ ప్రభావమే అతనిలో పతనానికి కారణమవుతుందని ఆరోపించడం వల్ల ఆ తల్లి జీవితం దయానిధి ఆలోచనలను సంఘం పట్ల అతను ఏర్పర్చుకున్న దృక్కోణ విస్తృతిని ఎలా ఏర్పడేలా చేస్తుందో స్పష్టం చేస్తుంది.

సమాజంలో జీవించే వ్యక్తుల జీవితాలను ముఖ్యంగా స్త్రీ పురుషుల సంబంధాల కేంద్రంగా నైతికతను నిర్ధారించే లక్షణం ఎప్పటి నుండో మన సంస్కృతిలో బలపడిపోయింది. దయానిధికి స్త్రీలతో ఉన్న సంబంధాలను కేవలం లైంగిక సంబంధాలుగా భావించి, దాని గురించి ప్రచారం చేస్తూ సమాజం ఓ రకమైన దుగ్ధను తీర్చుకుంటుంది ఈ నవలలో. నవల మొదటిలో అతనికి స్త్రీ పట్ల, ప్రేమ పట్ల ఉన్న భావనకు ముగింపుకి వచ్చేసరికి అతనిలో వచ్చిన మార్పు,ఆ మార్పులను గమనిస్తూ జీవితంలో చివరకు మిగిలేది శూన్యమని తెలుసుకోవడమే లక్ష్యంగా ఉండటం, ఆ లక్ష్యాన్ని అర్థవంతంగా చెప్పడానికి రచయిత అతని జీవితంలోని ప్రతి మలుపులో జీవితం గురించిన ఓ లోతైన తార్కిక దృక్కోణంలో అతని ఆలోచనలు సాగుతూ ఉండటం వల్ల పాఠకులు ఈ పాత్ర జీవితంలోని ప్రతి ఘటనను ప్రత్యేకంగా చూడగలరు. అదే ఈ నవలా కథనంలో ఉన్న ప్రత్యేకత.

దయానిధి సోదరుడు రామనాథం. కథ ఆరంభానికన్నా ముందే అతనికి వివాహం జరిగిపోతుంది. తల్లి ప్రవర్తన పట్ల అతను వ్యతిరేకత ప్రదర్శించడం, కథ మొదట్లోనే తల్లి మరణించడం, అది అనారోగ్యం వల్ల అని మొదట భావించినా, తర్వాత ఆమెను తండ్రి హత్య చేశాడన్న వదంతి బలపడుతుంది. దయానిధి మెడిసిన్ చదువుతూ ఉన్న సమయంలో కథ మొదలవుతుంది. దయానిధి బ్రాహ్మణ కుటుంబానికి చెందినవాడు. వేశ్యా వృత్తికి చెందిన కోమలిని అతను మొదట్లో వాంఛిస్తాడు. ఆమెను పెళ్లి చేసుకునే ఉద్దేశ్యం లేదని, కేవలం ఆమె తన వాంఛకు మాత్రమే అర్హురాలని భావిస్తాడు. దానికి కారణాలు కోమలి వృత్తి, ఆమె కుటుంబ నేపథ్యం కూడా కావచ్చు. తండ్రిని ఎదిరించి ఆమెను వివాహం చేసుకునే ఉద్దేశ్యం మాత్రం దయానిధికి లేదు. దయానిధి తన అభిప్రాయాల గురించి, ఓ చర్యకు తనను ప్రేరేపించే తన నమ్మకాల గురించి,ఆ నమ్మకాలు ఏర్పడిన స్థితుల గురించి తనకు తానుగా తెలుసుకుంటూ జీవితంలో వచ్చిన పరిస్థితుల గురించి విశ్లేషణ చేసుకుంటూ, సాగిపోయే పాత్ర.

దయానిధికి బంధువులు అమృతం, సుశీల. తల్లి చనిపోయిన ఆరేడు నెలలకు ఇంటికి తిరిగి వచ్చేసరికి సుశీల, ఆమె తల్లి నరసమ్మ, అమృతం, ఆమె తమ్ముడు జగన్నాథం ఉంటారు. సుశీల, అమృతం ఇద్దరూ కూడా దయానిధికి మరదళ్ళ అవుతారు. అమృతానికి అప్పటికే వివాహమైపోయింది. ఈ ఇద్దరికి దయానిధి పట్ల ఆసక్తి ఉంది. ఈ రెండు పాత్రల ద్వారా రచయిత నైతికత విలువలను దాటిన ఆకర్షణలు స్త్రీ పురుషుల మధ్య ఉంటాయని, కాకపోతే సంఘానికి లోబడి నడుచుకునే తత్వం ఉండటం వల్ల మనసులోని ఆకర్షణలను వివిధ భావోద్వేగాల ద్వారా వ్యక్తపరుస్తారని రచయిత చెప్పినట్టు అనిపిస్తుంది. సుశీల తండ్రి తాసిల్దారు. దయానిధి పట్ల సుశీలకు ఆసక్తి ఉన్నా, అతను కోమలి పట్ల ఇష్టం పెంచుకోవడం పట్ల అయిష్టత ఉండటం,ఆ అయిష్టం అతని మీద ఉన్న ఇష్టాన్ని డామినేట్ చేయడం వల్ల అతనితో పెడసరంగా ప్రవర్తిస్తూ ఉంటుంది. దయానిధి పట్టుపడితే అతనితో తన వివాహం జరుగుతుందని భావించిన సుశీల అతని నిర్లిప్తత పట్ల ఓ రకమైన కోపాన్ని పెంచుకుని అతన్ని బాధిస్తూ ఉంటుంది అక్కడ ఉన్నప్పుడు. మొత్తానికి సుశీలతో సంబంధం మొదట అనుకున్నా కొంత దయానిధి తల్లి శీలాన్ని శంకించి ఆ సంబంధం తప్పిపోతుంది.

తండ్రి తెచ్చిన సంబంధం పెళ్లి చేసుకుంటాడు దయానిధి. పెళ్లి కూతురు ఇందిర. తండ్రి ,పెదనాన్న పోలీస్ ఉద్యోగులు. ఆంగ్ల ప్రభుత్వానికి విధేయత ప్రకటించే మనస్తత్వం ఆ ఉద్యోగంతోనే వారి జీవితంలో స్థిరపడిపోయింది. కార్యం రోజు స్వతంత్ర సంగ్రామ తరుణంలో ఓ సభలో మిత్రుల అభ్యర్థనపై ప్రసంగించడం వల్ల స్వయంగా మామగారి వల్లే దెబ్బలు తినడం, అలా ఆశయ-ఆలోచనల విరుద్ధత సంభవించడంతో ఇందిర కాపురానికి రాకుండా పుట్టింట్లోనే ఉండిపోవడం జరుగుతుంది. అలా పెళ్లయ్యి బ్రహ్మచారిగానే మిగిలిపోతాడు దయానిధి. అతని పెళ్ళికి ముందే కోమలి ఓ ధనవంతుడితో వెళ్లిపోతుంది.

దయానిధి ప్రాక్టీస్ సరిగ్గా ఉండకపోవడం, అతని భార్య కాపురానికి రాకపోవడంతో అతనికి పరిచయం ఉన్న స్త్రీలతో అతనికి సంబంధాలు అంటగట్టడం, అతన్ని నైతిక భ్రష్టుడిని చేయడం, దానికి కారణంగా అతని తల్లిని చిత్రించడం జరుగుతూ ఉంటుంది. అమృతం ఓ సారి అతని దగ్గరకు వచ్చినప్పుడు రాత్రి ఆమెతో సంగమించి ఉదయం ఆమె డబ్బు కొంత తీసుకుని రాయలసీమలో జిల్లాల్లో ఉన్న ప్లేగు వంటి వ్యాధుల బారిన పడిన రోగులను కాపాడటానికి వెళ్ళిపోతాడు. ఇష్టపడిన కోమలికి దగ్గర అవ్వకుండా, కట్టుకున్న భార్యకు కూడా దూరంగా ఉన్న దయానిధి అమృతంతో అలా వ్యవహరించడం మానవుడు తన ఆశయాలకు విరుద్ధంగా ఎలా కొన్నిసార్లు ప్రవర్తిస్తాడో స్పష్టం చేస్తుంది. సర్కారు జిల్లా వాడైన దయానిధి రాయలసీమకు వెళ్ళడం ద్వారా అక్కడ రాజకీయ వాతావరణంలో అతను ఎలా మరలా ఒంటరి అయ్యాడో కూడా రచయిత స్పష్టం చేస్తాడు.

అనంతాచారి దయానిధికి అక్కడ పరిచయం అవుతాడు. ఆయన కుటుంబం దయానిధిని ఆదరిస్తుంది. అక్కడ మాములుగా అతని జీవితం గడచిపోతున్న తరుణంలో అతనికి అక్కడ ఓ వజ్రాన్ని కనుగొనడం, దానిని అమ్మడంతో ధనవంతుడిగా మారతాడు. తల్లి విగ్రహాన్ని కట్టిస్తాడు. ఓ హాస్పటల్, స్కూల్ నిర్మాణాలకు కూడా పూనుకుంటాడు. ఆ సమయంలో అతనికి అమృతం ఆడపిల్లను కన్నదని తెలుస్తుంది. తాను తీసుకున్న డబ్బును ముందే పంపిస్తాడు. ఆ పాపకు తండ్రి తానే అన్న భావనతో ఉంటాడు దాయనిధి. దానికి కొంత గర్వం, కొంత భయం కూడా అతనిలో ఉంటుంది. ఆ పాపను చూడాలన్న కోరిక ఉన్నా కొంత భయంతో ఆగిపోతాడు. కోమలి మరలా అతని దగ్గరకు తిరిగి వస్తుంది.ఒకప్పుడు అతను ఎంతో వాంచించిన ఆమె ఇప్పుడు అతనిలో వాంఛను కలిగించలేదు.ఆమెకు శారీరకంగా దూరంగానే ఉంటూ ఆమెను స్నేహితురాలిగా చూడాలని అనుకుంటాడు. మరలా కోమలి అతనితో ఉండటం పట్ల మరలా వదంతులు వ్యాపిస్తూ ఉంటాయి. ఈలోపు ఇందిరకు క్షయతో మరణిస్తుంది. ఆమె తండ్రి ఆమె కాపురం పాడు చేసినందుకు పశ్చాత్తాప పడతాడు. అలా దయానిధి జీవితం భార్య శకం ముగుస్తుంది.

దయానిధి మిత్రుడు ఒకడు రాజకీయ ప్రచార చర్యల్లో భాగంగా ఆంధ్రతో రాయలసీమ సమైక్యం కావాలన్న వాదనలో రాయలసీమ ప్రజలను దూషించడంతో సర్కారు జిల్లా నుండి వచ్చి అక్కడ స్థిరపడిన దయానిధికి వ్యతిరేకం అవుతారు అక్కడి ప్రజలు. అనంతాచారి దయానిధి తరపున నిలబడినా వారి మీద దాడి జరగడంతో తన వల్ల వారికి కీడే జరుగుతుందని భావించిన దయానిధి అక్కడ నుండి కోమలిని తీసుకుని వేరే చోటుకి జీవించడానికి వెళ్ళిపోతాడు.




ఇక్కడితో నవల ముగుస్తుంది. ఈ నవలలో దయానిధికి ఈ సమాజం పట్ల, ఆ సమాజం తనను చెడ్డవాడిగా చిత్రిస్తున్న అంశం పట్ల కోపం ఉంది. కానీ చివరి వరకు నిరసనను ప్రకటించలేదు. చివరిలో అతను తన గురించి మాట్లాడుకుంటున్న వారిని తన జీవితం వల్ల వారికి జరిగిన నష్టం ఏమిటో చెప్పమంటే ముఖం చాటేస్తారు. ఈ నవల సమాజంలో వ్యక్తి నైతికతకు ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తూ, ఆ నైతికతే మనిషికి సమాజంలో జీవించడానికి గౌరవాన్ని, అర్హతను ఇస్తుందన్న భ్రమను కలిగిస్తూ, ఆ నైతికత కేవలం స్త్రీ పురుషుల శరీరాలకే సంబంధించిన అంశంగా భావిస్తూ, వ్యక్తి గుణాన్ని అతని చరిత్రలో నైతికత ఆధారంగా నిర్ధారించుకుంటూ ఆ వ్యక్తిపై ముద్ర వేస్తూ అతన్ని బలహీనున్ని ఎలా చేస్తుందో అన్న అంశాన్ని దయానిధి పాత్ర ద్వారా చెప్పే ప్రయత్నం చేశారు రచయిత.

ఈ నవలలో సుశీల పాత్రకు కూడా విచిత్రమైన మనస్తత్వం ఉంది. ఆమె సుఖవ్యాధుల బారిన పడిన వ్యక్తిని తెలిసి కూడా వివాహం చేసుకోవడం, తర్వాత ప్రసవ సమయంలో మరణించడం, ఆమె బిడ్డకు తండ్రి వేరే వ్యక్తి అయ్యి ఉండవచ్చు అన్న భావన పాఠకులకు కలిగేలా పరిస్థితులను రచయిత చిత్రించడం వల్ల వ్యక్తి ప్రేమ ప్రకటనకు నోచుకోనప్పుడు, ఆ మనిషిలో ఉన్న ప్రేమ కాస్త ఓ రకమైన స్వీయ ధ్వంసానికి దారి తీస్తుందని స్పష్టం చేసినట్టు అనిపిస్తుంది.అలాగే రచయిత ఈ నవలలో దయానిధి దగ్గరకు అతని స్నేహితుడి చెల్లెలను తీసుకువచ్చినపుడు ఆమెకు సౌందర్యారాహిత్యం అనే జబ్బు ఉందని చెప్పడం, దానిని తన పద్ధతిలో బాగు చేసే ప్రయత్నం చేయబోయి నిందల పాలు కావడం వంటి సందర్భాలను సృష్టించడం కూడా మనుషుల మనసుల్లో అసంతృప్తులు వివిధ కారణాల వల్ల ఎలా ఉద్భవిస్తాయో,అవి ఎలా విచిత్ర రూపాల్లో బయట పడతాయో స్పష్టం చేయడానికే అని అనిపిస్తుంది.

ఆధ్యాత్మిక జీవనం గురించి ఈ నవలలో జరిగిన చర్చలు, రాజకీయ పరిస్థితుల గురించి జరిగిన వాదనలు, ప్రేమ-ద్వేషం మాత్రమే మనిషి జీవించడానికి కోరికను కలిగించే ఉద్వేగాలు అని రచయిత వివిధ సందర్భాల్లో స్పష్టం చేయడం, జీవితం అంటే ఏమిటో తెలుసుకోవడానికి మనిషి చేసే అన్వేషణలో మనిషికి ఆ పయనం మాత్రమే స్మృతిగా మిగులుతుంది తప్ప, జీవితంలో చివరకు ఏమి మిగలదనే ఉదహరింపుతోనే మనిషి అస్తమించడమో లేక తిరిగి జీవితాన్ని ప్రారంభించడమో చేస్తాడని రచయిత ఈ నవలలో స్పష్టం చేశారు.

మంచితనం-చెడ్డతనం గురించి, ఒకరికి ఒకరు అర్థం కాకుండానే సమాజంలో కుటుంబంలో సంబంధాలు ఎలా సాగిపోతూ ఉంటాయో, ఈ సమాజంలో మనిషిగా చలామణి కావడానికి ఎటువంటి సందర్భోచిత లౌక్యాలు ఉపయోగపడతాయో, మనిషి తన అహాన్ని ఎన్ని రూపాల్లో తనకు కూడా తెలియకుండానే సంతృప్తి పరచుకునే ప్రయత్నాలు చేస్తూ ఉంటాడో వంటి అనేక అంశాలపై ఆలోచింపజేసే ఈ నవల తప్పకుండా కాలంతో నిమిత్తం లేకుండా ఎప్పటికీ పాఠకులను ప్రభావితం చేస్తుంది.

**తేజస్వి - హైదరాబాద్**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## సుపీరియర్ సేవింగ్స్‌ను ఆవిష్కరించిన పాలీక్యాబ్

ఎలక్ట్రికల్ సొల్యూషన్స్‌లో అగ్రగామిగా ఉన్న పాలీక్యాబ్ ఇండియా, సూపర్ ROI శ్రేణిని ప్రారంభించడంతో ఫ్యాన్ కేటగిరీలో తన ఉనికిని బలోపేతం చేస్తోంది. కొత్త బెంచ్ మార్కులను సెట్ చేయడానికి రూపొందించబడింది, ఈ వ్యూహాత్మక చొరవ అభిమానుల వర్గానికి పెట్టుబడిపై రాబడిని పునర్నిర్వచించడం లక్ష్యంగా పెట్టుకుంది.
ఈ శ్రేణి అధిక పనితీరు, శక్తి సామర్థ్యం మరియు ఆధునిక సౌందర్యం యొక్క ఖచ్చితమైన సినర్జీని వాగ్దానం చేస్తుంది. పెరుగుతున్న శక్తి ఖర్చులు మరియు వినియోగదారుల ప్రాధాన్యతలను అభివృద్ధి చేయడంతో, కస్టమర్లకు అత్యుత్తమ విలువను నిర్ధారించే వినూత్న పరిష్కారాలను అందించడానికి పాలీక్యాబ్ అంకితం చేయబడింది.
లాంచ్‌పై, పాలీక్యాబ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ & చీఫ్ బిజినెస్ ఆఫీసర్ ఇశ్విందర్ ఖురానా మాట్లాడుతూ, "నేటి వినియోగదారులు తమ గృహోపకరణాల నుండి ఎక్కువ ఆశిస్తున్నారు. అభివృద్ధి చెందుతున్న అవసరాలు మరియు పెరుగుతున్న ఇంధన ఖర్చులతో, 61% మంది వినియోగదారులు ఈ డిమాండ్‌పై రాజీ పడకుండా, శక్తి సామర్థ్యానికి ప్రాధాన్యతనిస్తున్నారు. మా రూర్కీ ప్లాంట్ విజయవంతమైన తర్వాత, సూపర్ ఆర్ఓఐ ఫ్యాన్లు సాంప్రదాయ అంచనాలను మించేలా రూపొందించబడ్డాయి మరియు వాస్తవికంగా కాలక్రమేణా పరిష్కారాలను అందిస్తున్నాయన్నారు.



## గ్లెన్‌డేల్ అకాడమీలో వార్షిక నాయకత్వ దినోత్సవం

- "ఏ సెలబ్రేషన్ ఆఫ్ ఇన్నోవేషన్ అండ్ లీడర్ షిప్ ప్రోగ్రాం
- పాల్గొన్న ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు




హైదరాబాద్ : గ్లెన్‌డేల్ అకాడమీ తన వార్షిక లీడర్షిప్ డే సెలబ్రేషన్లను ఏప్రిల్ 5న విజయవంతంగా నిర్వహించింది, ఇది విద్యార్థులు, అధ్యాపకులు మరియు సమాజ సభ్యులను ఏకం చేసి నాయకత్వం మరియు సేవా స్ఫూర్తిని గౌరవించే ప్రధాన కార్యక్రమంకు గౌరవనీయ ముఖ్య అతిథిగా. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ &కమ్యూనికేషన్స్ పరిశ్రమలు & వాణిజ్యంబీ మరియు శాసన వ్యవహారాలు, శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. ప్రముఖ లైఫ్‌కోచ్ మరియు లీడర్ ఇన్ మీ నిపుణుడు డాక్టర్ కన్నన్ నుండి మార్గదర్శకత్వంతో పాల్గొనేవారు తమ నాయకత్వ ప్రయాణాలను మరియు అభ్యసన పురోగతిని ప్రదర్శించిన విద్యార్థుల నేతృత్వంలోని కాన్ఫరెన్స్‌ని వీక్షించిన ఆయన కమ్యూనిటీ సేవతో సమలేఖ నం చేస్తూ, గ్లెన్ డేల్ పూర్వ విద్యార్థుల వైద్యులు షాధాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్తో కలిసి విజయవంతమైన రక్తదాన డ్రైవ్ను ఆరంభించారు. ఈ కార్యక్రమం ప్రాముఖ్యతకు గ్లెన్డేల్ అకాడమీ కృషిని అభినేందిస్తూ... ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడారు. "లైట్ హౌస్ గుర్తింపు పొందిన నేను సందర్శించిన మొదటి పాఠశాల ఇది. ప్రతి పిల్లవాడు నాయకు డని విశ్వసించే పాఠశాల మరియు దాని విద్యార్థుల నుండి నేను ప్రేరణ పొందాను. విద్యలో ఏఐని స్వీకరించిన మొదటి పాఠశాలల్లో గ్లెన్‌డేల్ ఒకటి, మరియు విద్యార్థి సంఘం యొక్క ఆవిష్కరణ మరియు సృజనాత్మ కతతో నేను నిజంగా ఆకట్టుకున్నాయ" అని ప్రశంలందించారు.

## ఎంజి రోడ్ స్టర్ ప్రివ్యూ షో




హెూటో క్యాప్షన్- ఆటోమొబైల్ తయారీదారు జెఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా లగ్జరీ బ్రాండ్ ఛానెల్ ఎంజి జెలక్ట్ ప్రీ-రిజర్వ్ క్లయింట్‌ల కోసం హైదరాబాద్‌లో ప్రత్యేకమైన ప్రివ్యూ నిర్వహించింది. బర్‌స్టర్-ది వరల్డ్స్ ఫాస్టెస్ట్ ఎంజిరోడ్ స్టర్,మరియు ఎంజి ఎం9-ప్రెసిడెన్షియల్ లిమౌసిన్ ప్రదర్శించింది.

### రైతులు, ఎంఎస్ఎంఈల మార్కెట్, డిజిటల్ వృద్ధికి

## ఫ్లిప్కార్ట్ సమర్థ్ కృషి కార్యక్రమం




విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సొసైటీ ఫర్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్ ) సహకారంతో భారతదేశపు స్వదేశీ ఇ కామర్స్ మార్కెట్ ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్ సమర్థ్ కృషి కార్యక్రమం కింద ఒక వర్క్‌షాప్ నిర్వహించింది. ఈ మేరకు సెర్ప్ ఆంధ్రప్రదేశ్‌తో ఫ్లిప్కార్ట్ సమర్థ్ కృషి ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయూ) చేసింది. ఫ్లిప్కార్ట్ గ్రూప్ చీఫ్ కార్పొరేట్ అఫైర్స్ ఆఫీసర్ రజనీష్ కుమార్ మాట్లాడుతూ ఈ సదస్సులో రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్‌పీఓలు)కు అవసరమైన మార్కెట్ పరిజ్ఞానం, డిజిటల్ సాధనాలు వారి వ్యాపారాలను విస్తరింప చేయడానికి వ్యూహాలతో సన్నద్ధం చేయడంపై దృష్టి సారించిందన్నారు. ఫ్లిప్‌కార్ట్ ప్రైవేట్ లేబుల్ కిరాణా వ్యాపారానికి సోర్సింగ్ అవకాశాలను కూడా వర్క్‌షాప్ నొక్కి చెప్పిందన్నారు. దీని వలన రైతులు, వ్యవసాయ వ్యాపారాలు జాతీయమార్కెట్ అవకాశాలను పొందగలుగుతాయని అన్నారు. ఈ భాగస్వామ్యంలో భాగంగా ఎంఎస్ ఎంఈలు, వ్యవసాయ వ్యాపారాలు, రైతు సంఘాలకు వ్యూహాత్మక మార్కెట్ అనుసంధానిత, ఇ కామర్స్ ఏకీకరణకు తోడ్పాటు అందించడం ద్వారా మద్దతు ఇస్తుందన్నారు. ఈ భాగస్వామ్యం రాష్ట్రంలోని చిన్న వ్యాపారాలు మరియు రైతులకు స్థిరమైన వృద్ధి, జీవనోపాధి కల్పన మరియు ఆర్థిక చేరికను అందించటం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. సాంకేతికత ఆధారిత పరిష్కారాల ద్వారా చిన్న వ్యాపారాలు రైతులకు మద్దతు ఇవ్వడం ఫ్లిప్‌కార్ట్ లక్ష్యంలో అంతర్భాగం అని, తాము దృష్టి సారించిన అత్యంత కీలకమైన ప్రాంతాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటి అన్నారు. సెర్ప్‌తో భాగస్వామ్యం చేసుకోవడం ద్వారా, వ్యవసాయ వ్యాపారాలు, గ్రామీణ వ్యాపారులకు అవసరమైన సాధనాలు, పరిజ్ఞానం మరియు డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో వారి పరిధిని విస్తరించడానికి మరియు విజయం సాధించడానికి అవకాశాలను కల్పించడానికి తాము కట్టుబడి ఉన్నాము అని అన్నారు.

### ఇండస్ట్రీ-ఫస్ట్‌గా

## హెచ్‌డిఎఫ్‌సి మ్యూచువల్ ఫండ్ "టేప్ 2 ఇన్వెస్ట్"

ముంబై: హెచ్‌డిఎఫ్‌సి మ్యూచువల్ ఫండ్‌కు పెట్టుబడి నిర్వాహకుడు, హెచ్‌డిఎఫ్‌సి అసెట్ మేనేజ్‌మెంట్ కో. లిమిటెడ్ భారతదేశంలోని ప్రముఖ మ్యూచువల్ ఫండ్ హౌస్‌లలో ఒకటి, దాని వినూత్న వాట్సాప్ -ఆధారిత టేప్2 ఇన్వెస్ట్ సౌకర్యాన్ని ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ పరిశ్రమ-ఫస్ట్ చొరవ హెచ్‌డిఎఫ్‌సి మ్యూచువల్ ఫండ్ ప్రస్తుత కెవైసి-ధృవీకరించబడిన పెట్టుబడిదారులు వాట్సాప్‌లో సరళమైన, ట్యాప్-ఆధారిత అనుభవం ద్వారా మ్యూచువల్ ఫండ్ పథకాలలో పెట్టుబడి పెట్టడానికి అనుమతిస్తుంది, ఇది ప్రక్రియను సజావుగా మరియు సమర్థవంతంగా చేస్తుంది. ప్రారంభం గురించి హెచ్‌డిఎఫ్‌సి అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ ఎండి- సిఈఓ నవనీత్ మునోత్ మాట్లాడుతూ, "హెచ్‌డిఎఫ్‌సి ఏఎంసిలో, మా పెట్టుబడి దారుల పెట్టుబడి ప్రయాణాన్ని సులభతరం చేయడానికి సాంకేతికతను ఉపయోగించడంపై మా దృష్టి ఉంది. డిజిటల్ పరిష్కారాల స్వీకరణ పెరుగుతున్నందున, 'ప్రతి భారతీయుడికి సంపద సృష్టికర్తగా ఉండాలనే' మా లక్ష్యాన్ని నెరవేర్చడానికి సౌలభ్యం మరియు భద్రత రెండింటినీ అందించే ప్లాట్ ఫారమ్‌ల అవసరాన్ని మేము గుర్తించాము. ఈ కొత్త వాస్సాప్ ఆధారిత టేప్2 ఇన్వెసట్ సేవ సజావుగా, ట్యాప్-ఆధారిత అనుభవాన్ని అందించడానికి రూపొందించబడింది, పెట్టుబడిదారులు వారి మ్యూచువల్ ఫండ్ పెట్టుబడు లను ప్రారంభించడం మరియు నిర్వహించడం సులభం చేస్తుంది. మా కస్టమర్ లకు ఇబ్బంది లేని ప్రక్రియగా ఉండేలా చూసుకోవడం మా లక్ష్యం." అని అన్నారు.

## నికాన్ నుంచి అద్భుత ఆటో ఫోకస్ కెమారా




న్యూఢిల్లీ - నికాన్ ఇండియా ప్రైవేట్ లి జెడ్5II ప్రారంభించడంతో ఇమేజింగ్ పరిశ్రమలో కొత్త ప్రమాణాన్ని సెట్‌చేసింది, ఇది పూర్తి-ఫ్రేమ్ మిర్రర్ లెస్ కెమెరా, డిమాండ్‌తో కూడిన పరిస్థితులలో అసమానమైన పనితీరును అందించడానికి రూపొందించబడింది.
దాని అధునాతన ఇమేజింగ్ సామర్థ్యాలతో, జెడ్5II తక్కువ-కాంతి వాతావర ణంలో కూడా అద్భుతమైన, అధిక-నాణ్యత చిత్రాలను, వీడియోలను అసమానమైన ఖచ్చిత త్వంతో సంగ్రహించ డానికి వీడియోగ్రాఫర్లు మరియు ఫోటోగ్రాఫర్లకు అధికారం ఇస్తుంది.
దీని శక్తివంతమైన ఆటో ఫోకస్, అత్యాధునిక ఇమేజ్ ప్రాసెసింగ్ మరియు అధునాతన స్థిరీకరణ వ్యవస్థ ప్రతి ఫ్రేమ్‌లో పదునైన, స్పష్టమైన ఫలితాలను నిర్ధారిస్తుంది, అంతిమ నియంత్రణ మరియు బహుముఖ ప్రజ్ఞను కోరుకునే నిపుణులు మరియు ఔత్సాహికులకు ఇది అనువైన సహచరునిగా చేస్తుంది.
ఇమేజింగ్ పనితీరు యొక్క సరిహద్దులను పుష్ చేయడానికి రూపొందించబడింది, 24.5-మెగా పిక్సెల్ Z5II అధిక-పనితీరు లక్షణాల యొక్క ఆకట్టుకునే జాబితాతో అమర్చబడింది.
ఈ అత్యాధునిక ఫీచర్లు స్థిరత్వం మరియు స్పష్టతను పెంపొందిస్తాయి, తక్కువ-కాంతి పరిస్థితులలో కూడా పదునైన చిత్రాలను అందిస్తాయి - రాత్రి పూట ఫోటోగ్రఫీ, ఇండోర్ షూటింగ్ మరి యు మసకబారిన సెట్టింగ్‌లలో సబ్జెక్ట్‌లను క్యాప్చర్ చేయడానికి కెమెరాను ఆదర్శంగా మారుస్తుంది.
కెమెరా యొక్క ఇంటెలిజెంట్ 3D-ట్రాకింగ్ సిస్టమ్ మరియు హై-స్పీడ్ ఫ్రేమ్ క్యాప్చర్, దాని ఏఎఫ్ ఫోకసింగ్‌తో పాటు దాని Z5 కంటే 3 రెట్లు వేగవంతమైనది.
ఇది 14 ఎఫ్పిఎస్ హై-స్పీడ్ రేటుతో కూడా ఆకస్మిక, వేగంగా కదిలే విషయాల పై నిరంతర దృష్టిని నిర్ధారించడంలో పాత్ర పోషిస్తుంది. పక్షి ఎగురుతున్నప్పుడు లేదా స్పోర్ట్స్ స్ప్లిట్-సెకండ్ మూమెంట్‌ని క్యాప్చర్ చేయాలన్నా, Z5II అనేది నశ్వరమైన సందర్భాలను ఖచ్చిత త్వంతో క్యాప్చర్ చేయడానికి సరైన కెమెరా ఇది.

## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా- సిఎస్ ఆర్ యాక్టివిటీ




స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ. వైద్య సేవల కోసం కోయంబత్తూరు అరవింద్ కంటి ఆసుపత్రికి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (CSR) ఫండ్ నుండి 72,86,500. బ్యాంక్ ఛైర్మన్ చెల్లా శ్రీనివాసులు చెట్టి ఆసుపత్రి ట్రస్ట్ ట్రస్టీ డాక్టర్ కల్పనా నరేంద్రన్‌కు చెక్కును అందజేస్తున్న దృశ్యం.

### వివిధ రంగాల ప్రముఖులకు

## బ్రాండ్ కోయంబత్తూరు అంబాసిడర్ అవార్డు




ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కోయంబత్తూర్ చాప్టర్ మరియు కోయంబత్తూర్ అడ్వర్టైజింగ్ క్లబ్ సంయుక్తంగా కోయంబత్తూరులోని అవినాశి రోడ్లోని రెసిడెన్సీ టవర్ హోటల్‌లో ప్రముఖ వ్యాపారవేత్తలు మరియు వారి సంబంధిత రంగాలలో సాధించిన వారిని గుర్తించేందుకు అవార్డుల వేడుకను నిర్వహించాయి. ఆరవ ఎడిషన్ ఈవెంట్ కు ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ప్రెసిడెంట్ కోయంబత్తూర్ చాప్టర్ రాజేష్ బి లండ్ మరియు కోయంబత్తూర్ అడ్వర్టైజింగ్ క్లబ్ ప్రెసిడెంట్ ఆర్ఎల్ఎన్ శివకుమార్ అధ్యక్షత వహించారు. ఈ వేడుకలో కొంగు ప్రాంతంలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన ప్రముఖ నిపుణులు, వ్యాపారవేత్తలను అవార్డులతో సత్కరించారు. లెగసీ బ్రాండ్ అవార్డును ప్రీమియర్ మిల్స్ గ్రూప్‌కు అందించగా, ఐకానిక్ బ్రాండ్ అవార్డును క్రాఫ్ట్స్ మన్ ఆటోమేషన్ కంపెనీ మరియు రామ్‌రాజ్ కాటన్ కంపెనీకి అందజేశారు. అదేవిధంగా, కెఎంసిహెచ్ హాస్పిటల్‌కు బ్రాండ్ అంబాసిడర్ అవార్డు మరియు ప్రముఖ విండో సిస్టమ్స్ కు ఎమర్జింగ్ బ్రాండ్ అవార్డు లభించింది.
ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన టీవీఎస్ సప్లై చైన్ సొల్యూషన్స్ చైర్మన్ ఆర్. దినేష్ ఆయా కంపెనీల అధినేతలకు అవార్డులను అందజేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోయంబత్తూరు గర్వాన్ని చాటిచెప్పే ఇలాంటి అవార్డులు కోయంబత్తూరు పారిశ్రామిక ప్రగతికి మేలు చేస్తాయని, అంతర్జాతీయ స్థాయిలో కోయంబత్తూరు పారిశ్రామికాభివృద్ధికి ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు. వేడుకల్లో వనితా మోహన్, కృష్ణ స్వీట్స్ ఎం. కృష్ణన్, సెల్వంఏజెన్సీస్ నందకుమార్, కృష్ణరాజ్ వానవరాయర్, పలువురు ప్రముఖులు కె.జి. బాలకృష్ణన్, పీఎస్ జీ ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ ఎల్. గోపాలకృష్ణన్ పాల్గొన్నారు.

## తెలంగాణలో వేదాంతు మరో 3 కొత్త సెంటర్స్




హైదరాబాద్ - భారతదేశంలోని ప్రముఖ విద్యా వేదిక అయిన వేదాంతు తెలంగాణలో తన ఉనికిని బలంగా చాటుకుంటుంది. రోజురోజుకి వేదాంతుకి విద్యార్థుల నుంచి స్పందన ఎక్కువ అవడంతో.. తెలంగాణలో మరో మూడు సెంటర్స్‌ని ఏర్పాటు చేసింది. మాదాపూర్, వరంగల్ మరియు ఆదిలాబాద్‌లో సెంటర్స్‌ని ఏర్పాటు చేసింది. దీంతో రాష్ట్రంలో మొత్తం వేదాంతు అభ్యాస కేంద్రాల సంఖ్య ఆరుకు చేరుకుంది, నిజాంపేట, దిల్‌సుఖ్నగర్ మరియు డాక్టర్ ఎ.ఎస్.రావు నగర్‌లలో ఉన్న మూడు కేంద్రాలకు ఇప్పుడుఇవి అదనంగా చేరాయి ఈ విస్తరణతో, తెలంగాణ అంతటా విద్యార్థులను శక్తివంతం చేయాలనే తన లక్ష్యాన్ని వేదాంతు మరింత బలోపేతం చేసినట్లు అయ్యింది. గతేడాది వరకు, వేదాంతు యొక్క ఈఏపిసెట్ ఆఫ్‌లైన్ క్రాష్ కోర్సులో 600 మంది వరకు విద్యార్థులు ఉండేవారు. అయితే, అధిక డిమాండ్ కారణంగా, ఈ ఏడాది ఆ సామర్థ్యాన్ని 3,000 మంది విద్యార్థులకు పెంచారు. వేదాంతు యొక్క నిపుణులైన అధ్యాపకులు మరియు నిరూపితమైన బోధనా పద్ధతులపై విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు ఉన్న నమ్మకం రోజురోజుకి పెరగడంతో సీట్ల సంఖ్య పెంచారు. దీనిద్వారా వేదాంతు యొక్క క్రాష్ కోర్సులో చేరేందుకు ఆసక్తిగల విద్యార్థులు ముందుగానే నమోదు చేసుకోవాల్సిన ఆవశ్యకతను హైలైట్ చేస్తుంది.
కొత్త సెంటర్స్ ప్రారంభోత్సవం సందర్భంగా వేదాంతు సీఈఓ మరియు సహ వ్యవస్థాపకుడు వంశీ కృష్ణ మరోసారి తెలుగు ప్రాంతానికి తిరిగి వచ్చినట్లు అయ్యింది. ఆంధ్రప్రదేశ్ తరగతి గదుల నుండి ఐఐటీ బాంబే వరకు సాగిన వంశీ ప్రయాణం, ఆ తర్వాత వేదాంతుని స్థాపించడం చాలామంది విద్యార్థులకు ప్రేరణగా నిలిచింది. ఈ సందర్భంగా ఆయన తన ఉత్సాహవంతమైన ప్రయాణాన్ని అందరితో పంచుకున్నారు. అదే సమయంలో విద్య యొక్క గొప్పతనాన్ని చాటిచెప్పారు.

## మైక్రోసాఫ్ట్‌కు 50 వసంతాలు

### ప్రపంచంలోని దిగ్గజ సాఫ్ట్‌వేర్ ఉత్పత్తుల దిగ్గజం



విండోస్‌లాంటి సాఫ్ట్‌వేర్‌ల ద్వారా వ్యక్తిగత కంప్యూటర్ల (పీఎస్) విభాగంలో విప్లవాత్మక మార్పులు ప్రపంచంలోని దిగ్గజ సాఫ్ట్‌వేర్ ఉత్పత్తుల సంస్థ మైక్రోసాఫ్ట్ 50 వసంతాలను పూర్తి చేసుకుంది.
విండోస్ లాంటి సాఫ్ట్‌వేర్‌ల ద్వారా వ్యక్తిగత కంప్యూటర్ల (పీఎస్) విభాగంలో విప్లవా త్మక మార్పులను తీసుకొచ్చిన ఈ సంస్థను 1975, ఏప్రిల్ 4న బిల్‌గేట్స్, పాల్ అలెన్ స్థాపించారు. ఆల్టెయిర్ 8800 కంప్యూటర్‌కు సాఫ్ట్‌వేర్ అభివృద్ధి చేయాలన్న వీరిద్దరి ఆలోచనతో ఈ సంస్థ ప్రయాణం ప్రారంభమైంది. ఆ తర్వాత ఎంఎస్-డాస్ను తీసుకొని రావడం ద్వారా పీఎస్‌ల ఆపరేటింగ్ సిస్టమ్ విభాగాన్ని శాసించే స్థాయికి మైక్రోసాఫ్ట్ ఎదిగింది. విండోస్‌తో తన స్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకుంది. 1980 నుంచి 2021 మధ్య ఎంఎస్-డాస్‌లో 9 ప్రధాన వెర్షన్లను, విండోస్‌లో 15 వెర్షన్‌లను మైక్రోసాఫ్ట్ తీసుకొచ్చింది.
ఇంటర్నెట్ సేవలు, క్లౌడ్ కంప్యూటింగ్, వీడియో గేమింగ్, కృత్రిమ మేధ లాంటి విభాగాల్లోనూ ఈ సంస్థ అడుగుపెట్టింది. 1986లో పబ్లిక్ ఇష్యూకు వచ్చిన ఈ కంపెనీ.. ప్రస్తుతం అమెరికాలో అత్యంత విలువైన కంపెనీల్లో ఒకటి కాగా, ప్రపంచంలో అత్యంత విలువైన బ్రాండ్లలోనూ ఒకటిగా ఉంది.

**ఆ పేరు ఎలా పెట్టారంటే..**

మైక్రో ప్రాసెసర్స్, సాఫ్ట్‌వేర్‌లపై దృష్టి సారించే ఉద్దేశంతో మైక్రో-సాఫ్ట్ పేరు మీద 50 ఏళ్ల క్రితం మైక్రోసాఫ్ట్ ఏర్పాటయ్యింది. ఎంఎస్-డాస్పై విండోస్ జీయూఐ ద్వారా ఆపరేటింగ్ సిస్టమ్‌లో తన సామర్థ్యమేమిటో తెలియజేసిన ఈ సంస్థ.. విండోస్ 95 ద్వారా ప్రపంచాన్ని తన వైపు తిప్పుకునేలా చేసుకుంది. విండోస్ 95 పరిచయం చేసిన డెస్క్‌టాప్, ఫైల్ ఎక్స్‌ప్లోరర్, మై డాక్యుమెంట్స్, రీసైకిల్ బిన్ లాంటి కీలక ప్రత్యేకతలను ఇప్పటికీ వాడుతుండటం విశేషం.

**మ్యాక్ కోసం తీసుకొచ్చి..**

1980లో మైక్రోసాఫ్ట్ అభివృద్ధి చేసిన సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌లు.. ఆఫీస్ సూట్‌గా మారాయి. ఆఫీస్ సూట్ అంటే వివిధ అప్లికేషన్ల సమాహారం. వీటిలో వర్డ్ ప్రాసెసింగ్ (వర్డ్), స్ప్రెడ్‌షీట్లు (ఎక్సెల్), ప్రజెంటేషన్‌లు (పవర్ పాయింట్) లాంటివి ఉంటాయి. 1989లో మ్యాక్ కోసం వీటిని విడుదల చేసింది. విండోస్, ఆఫీస్ లకు విశేష ఆదరణ రావడంతో ప్రపంచంలోని అత్యంత విలువైన సాంకేతిక కంపెనీగా మైక్రోసాఫ్ట్ అవతరించింది.

**ఏఐ వేగవంతం దిశగా..**

విండోస్, ఆఫీస్ విజయవంతం కావడం.. మరిన్ని విభాగాల్లోకి తనకార్యకలాపాలను విస్తరించేందుకు మైక్రోసాఫ్ట్‌కు ఉపయోగపడింది. ఎక్స్‌బాక్స్ గేమ్ కన్సోల్ (2001), అజ్యూర్ క్లౌడ్ కంప్యూటింగ్ (2008), బింగ్ సెర్చ్ ఇంజిన్ (2009) లాంటివి ఇందులో కొన్ని.
గేమింగ్, క్లౌడ్ కంప్యూటింగ్‌లో అడుగు పెట్టిన ఈ సంస్థ.. ఏఐ ట్రాన్స్ ఫర్మేషన్ పైనా దృష్టి సారించ డాన్ని వేగవంతం చేసింది.

## గ్రేట్ ప్లేస్ టు వర్క్‌గా వైట్రీస్

బెంగళూరు : మైలాన్ లేబరేటరీస్ లిమిటెడ్ వరుసగా నాలుగవ సంవత్సరం భారతదేశంలో గ్రేట్ ప్లేస్ టు వర్క్ ధృవీకరణ™తో గుర్తించబడింది. ఈ గుర్తింపు సమీకృతం చేయడం, పాల్గొనడం, మరియు ఉద్యోగి సంక్షేమం యొక్క సంస్కృతిని ప్రోత్సహించడానికి వైట్రీస్ యొక్క అచంచలమైన నిబద్ధతను సూచిస్తోంది.
కార్యాలయాల సంస్కృతి, ఉద్యోగుల అనుభవం, మరియు మార్కెట్-ఆధిక్య ఆదాయాన్ని అందించడానికి, ఉద్యోగులను నిలుపుదల చేయడం మరియు పెరిగిన వినూత్నత కోసం నిరూపించబడిన నాయకత్వ ప్రవర్తనలుపై గ్రేట్ ప్లేస్ టు వర్క్ ఒక అంతర్జాతీయ అధికారిక సంస్థ.
అంచనాలో భాగంగా, గ్రేట్ ప్లేస్ టు వర్క్ ఇన్‌స్టిట్యూట్ గ్రేట్ ప్లేస్ టు వర్క్ ట్రస్ట్ ఇండెక్స్‌లీ ఎంప్లాయీ సర్వేని ఉపయోగిస్తూ వైట్రీస్‌ఇండియా సహోద్యోగుల యొక్క అభిప్రాయాలను అంచనా వేసింది.
సర్వేలో భాగంగా ఉన్న వైట్రీస్ ఇండియా సహోద్యోగులలో 85%మంది పనిచేయడానికి వైట్రీస్ ఇండియాను ఒక గొప్ప కార్యాలయంగా తమ అభిప్రాయాలను తెలియచేసారని ఫలితాలు వెల్లడించాయి!
"గ్రేట్ ప్లేస్ టు వర్క్ ధృవీకరణ అనేది మొత్తం ఉద్యోగి అనుభవానికి స్థిరమైన మరియు ఉద్దేశ్యపూర్వకమైన అంకితభావం అవసరమయ్యే అత్యంత గొప్ప విజయం," అని సారా లెవీస్-కులిన్, గ్రేట్ ప్లేస్ టు వర్క్‌లో గ్లోబల్ రికగ్నిషన్ యొక్క వైస్ ప్రెసిడెంట్ అన్నారు.
తమ కంపెనీ సంస్కృతికి సంబంధించి ఉద్యోగులు యొక్క వాస్తవిక సమయం ఫీడ్‌బ్యాక్ ద్వారా సంపాదించబడిన ఏకైక అధికారిక గుర్తింపు అని ఆమె చెప్పారు. "ఈ గుర్తింపును విజయవంతంగా సంపాదించడం ద్వారా, పని చేయడం కోసం వైట్రీస్ ప్రముఖ కంపెనీలలో ఒకటిగా నిలిచిందని ఇది నిరూపించింది, తమ ఉద్యోగులకు గొప్ప కార్యాలయం వాతావరణాన్ని కేటాయించింది."
అనుపమ్ భట్, మానవ సంబంధాల విభాగం ప్రధాన అధికారి, వైట్రీస్ ఇండియా, మాట్లాడుతూ, "వరుసగా నాలుగవ సంవత్సరం కోసం గ్రేట్ ప్లేస్ టు వర్క్ ధృవీకరణను పొందడం మాకు గర్వ కారణంగా నిలిచింది.
ఈ విజయం ప్రజలే- ప్రథమం అనే మా యొక్క సిద్ధాంతాన్ని మరియు ఉద్యోగులు తమ కెరీర్‌లో అభివృద్ధి చెందడంలో మద్దతు, సామర్థ్యం పొంది, తాము విలువైన వారిగా భావించడానికి మేము చేసిన ప్రయత్నాలను నేరుగా చూపిస్తోంది. మా ఉద్యోగులు వర్ధిల్లడంలో సహాయపడటానికిలో మేము సంక్షేమం, సమీకృతం చెందడం మరియు పురోగతిలో నిరంతరంగా పెట్టుబడి పెట్టాము.
ఈ గుర్తింపు మా అంకితభావంతో పని చేసే టీమ్‌కు నిదర్శ నగా నిలిచింది మరియు ఉద్యోగుల కార్యాలయం అనుభవాన్ని మెరుగుపరచడానికి మా నిబద్ధతను శక్తివంతం చేసింది." అన్నారు.

## బిల్ డ్రేటన్‌కు స్కోల్ ఫౌండేషన్ ది గ్లోబల్ ట్రెజర్ అవార్డు




న్యూఢిల్లీ : స్కోల్ ఫౌండేషన్ అశోక ఇన్నోవేటర్స్ ఫర్ ది పబ్లిక్ వ్యవస్థాపకుడు మరియు సిఈఓ బిల్ డ్రేటన్కు ప్రతిష్టాత్మక గ్లోబల్ ట్రెజర్ అవార్డును ప్రదానం చేసింది. ఈ అవార్డును "ప్రపంచంలోని అత్యంత ముఖ్యమైన సమస్యలను పరిష్కరించడానికి అసాధారణమైన పనులు చేస్తున్న మన మధ్యలో ఉన్న వ్యక్తి"గా అభివర్ణించారు. 1981లో అశోకను స్థాపించిన సామాజిక వ్యవస్థా పకతకు మార్గదర్శకుడిగా బిల్ డ్రేటన్ విస్తృతంగా పరిగణించబడ్డాడు. భారతదేశంలో మొదటి ఫెలోను ప్రారంభించిన తర్వాత, ఈ సంస్థ 90 కంటే ఎక్కువ దేశాలలో సామాజిక వ్యవస్థాపకులను గుర్తించడం, అభివృద్ధి చేయడం కొనసాగించింది, దీని వ్యవస్థలు మారుతున్న ఆవిష్కరణలు లోతుగా పాతుకుపోయిన సామాజిక సమస్యలను పరిష్కరిస్తాయి. ఫెలోస్, యువకులు మరియు ఇతర భాగస్వాములతోకలిసి అశోక "ప్రతి ఒక్కరూ మార్పును సృష్టించేవారు"అనే ఉద్యమాన్ని ఉత్ప్రేరకపరుస్తున్నారు, ఇక్కడ ప్రతి ఒక్కరూ ప్రపంచంలో సానుకూల మార్పును సృష్టించేశక్తిని కలిగి ఉంటారు. అవార్డును స్వీకరించడంలో, డ్రేటన్ "అంతిమ మానవహక్కు ఇవ్వడం హక్కు ఇవ్వడం ఆరోగ్యం, దీర్ఘా యువు మరియు ఆనందాన్ని తెస్తుంది" అని నొక్కి చెప్పాడు. అతను కొనసాగించాడు, "దాతలు ఇవ్వాలనుకుంటున్నారు. మరియుగొప్ప బహుమతి ఏమిటంటే ఇతరులు తమ దానం పెంచుకోవడంలో సహాయపడటం-మార్పును సృష్టించే శక్తి. స్కోల్ యొక్క వార్షిక ప్రధాన కార్య క్రమం, స్కోల్ వరల్డ్ ఫోరం సందర్భంగా ఈ అవార్డును ప్రదానంచేశారు. "భారతదేశం మరియు ప్రపంచంలోని మొత్తం సామాజిక వ్యవస్థాపక సమా జానికి ఇది చాలా గర్వకారణమైన క్షణం. బిల్ డ్రేటన్ మనలో చాలామందికి ఒక రోల్ మోడల్ మరియు ప్రతి ఒక్కరూ మార్పును సృష్టించే ప్రపంచం యొక్క దృక్పథంపట్ల అతని నిబద్ధత తరతరాలుగా స్ఫూర్తిదా యకం" అని భారతదేశంలోని అశోక ఇన్నోవేటర్స్ ఫర్ ది పబ్లిక్, లీడర్ డాక్టర్ శ్రుతి నాయర్ అన్నారు.

### ఉత్తరాఖండ్ క్రీడా విభాగం 38వ జాతీయ క్రీడలకు

## క్లియర్ రీసైకిల్ బాటిల్స్




పర్యావరణ బాధ్యత వైపు ఒక ముఖ్యమైన దశలో, భారతదేశంలోని ప్రముఖ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ బ్రాండ్లలో ఒకటైన CLEAR ప్రీమియం వాటర్, 38వ జాతీయ క్రీడల సహకారంలో భాగంగా డెహ్రాడూన్‌లోని మహారాణా ప్రతాప్ స్పోర్ట్స్ కాలేజ్ (MPSC)లో రీసైకిల్ ప్లాస్టిక్ బాటిళ్లతో తయారు చేసిన బెంచీలను ఏర్పాటు చేసింది. ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించడంలో మరియు బహిరంగ ప్రదేశాల్లో స్థిరమైన ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో బ్రాండ్ యొక్క నిబద్ధతను ఈ చొరవ ప్రదర్శిస్తుంది. జాతీయ క్రీడా కార్యక్రమం ముగిసిన తర్వాత ఉత్తరాఖండ్ క్రీడల మంత్రి రేఖా ఆర్య సమక్షంలో ఈ సంస్థాపన జరిగింది. ఉత్తరాఖండ్ క్రీడల మంత్రి రేఖా ఆర్య మాట్లాడుతూ, "క్లియర్ ప్రీమియం వాటర్ తో భాగస్వామ్యంతో ఎంపిఎస్ సి డెహ్రాడూన్లో రీసైకిల్ బెంచీల ఏర్పాటు, స్థిరత్వం పట్ల మా నిబద్ధతను ప్రదర్శిస్తుంది. ప్లాస్టిక్ వ్యర్థాలను ప్రజా వినియోగాలుగా మార్చడం ద్వారా, మేము వృత్తాకార ఆర్థిక వ్యవస్థను నడుపుతున్నాము మరియు పరిశుభ్రమైన, పచ్చని భవిష్యత్తు కోసం మా దృష్టిని బలోపేతం చేస్తున్నాము." అని అన్నారు

## క్వాలిటీ వాల్ కొత్త బ్రాండ్, గోల్డెన్ స్పూన్




విశాఖపట్నం: విస్తరణకు గణనీయమైన అవకాశాలతో ఐస్‌క్రీమ్ వర్గం భారత దేశంలో వేగంగా పెరుగుతోందని హెచ్‌యూఎల్ బిజినెస్ హెడ్ టోలోయ్ టాన్రిడాగ్లీ అన్నారు. ఈ వర్గాన్ని అందరికీ ఆనందదాయకంగా మార్చాలనే ఆశయంతో, క్వాలిటీ వాల్ గోల్డెన్ స్పూన్‌ను ప్రారంభించిందన్నారు. భారతదేశం డెజర్టకు భారీ మార్కెట్ ఐస్ క్రీములు, స్తంభింపచేసిన డెజర్ట వర్గం తక్కువగా ఉందని, పెరుగుతున్న కోల్డ్ చైన్ మౌలిక సదుపాయాలు ఇంటి రిఫ్రిజిరేటర్ చొచ్చుకుపోవటంతో, వృద్ధికి భారీ అవకాశం ఉందన్నారు. గోల్డెన్ చెంచా ద్వారా, క్వాలిటీ వాల్ ఈ సామర్థ్యాన్ని నొక్కడం, విభిన్న వేసవి ఆనందాలను ప్రవేశపెట్టడం ద్వారా విస్తృత వినియోగదారులతో కనెక్ట్ అవ్వడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఆల్ టైమ్ క్లాసిక్స్ నుండి బోల్డ్ ఇన్నోవేషన్స్ వరకు క్వాలిటీ వాల్ గోల్డెన్ స్పూన్ నాలుగు ఇర్రెసిస్టిబుల్ ఎంపికలను అందిస్తుందన్నారు. టైంలెస్ వనిల్లా, మిథాయ్ మ్యాజిక్, టుఇన్‌వన్ చాక్లెట్ వనిల్లా, మామిడి వనిల్లాను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. క్వాలిటీ వాల్‌కి బాలీవుడ్ ఐకాన్ బ్రాండ్ అంబాసిడర్ కాజోల్ నటించిన టివిసిని కూడా ప్రారంభించామన్నారు. డిడిబి ముద్రా చీఫ్ క్రియేటివ్ ఆఫీసర్ రాహుల్ మాథ్యూ మాట్లాడుతూ ప్రకటన సంక్షిప్త ఉల్లాసకరమైనది సవాలుగా ఉందన్నారు. ఎందుకంటే బంగారు చెంచా వాగ్దానం చేసే ఆనందం యొక్క సారాన్ని మనకు సంగ్రహించాల్సిన అవసరం ఉందన్నారు. కాజోల్తో కలిసి పనిచేయడం, దీని మనోజ్ఞతను చక్కదనం బ్రాండ్ యొక్క ఇమేజ్‌తో సంపూర్ణంగా, దృశ్యపరంగా ప్రతిధ్వనించే ప్రచారాన్ని రూపొందించడానికి ప్రేరణనిచ్చిందని తెలిపారు.

# భారత స్టార్టప్‌ల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ ప్రారంభించిన కేంద్ర వాణిజ్య మంత్రి

● భారత స్టార్టప్‌ల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ నెంబర్ ● సమస్యలకు పరిష్కారంగా రూ. 10,000 కోట్ల విలువైన రెండవ దశ ఫండ్స్

న్యూఢిల్లీ లోని స్టార్టప్ మహాకుంభ్ ఈవెంట్‌లో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ ముఖ్యమైన ప్రకటన చేశారు. భారతీయ స్టార్టప్‌ల కోసం ప్రత్యేకంగా ఒక హెల్ప్‌లైన్ ప్రారంభించారని ఆయన తెలిపారు. ఈ హెల్ప్‌లైన్ ద్వారా స్టార్టప్ వ్యవస్థాపకులు తమ సమస్యలు, సూచనలు నేరుగా ప్రభుత్వానికి తెలియజేసేందుకు అవకాశం లభిస్తుంది. దేశవ్యాప్తంగా ఉన్న స్టార్టప్‌లకు ఈ హెల్ప్‌లైన్ అందుబాటులో ఉంటుందని గోయల్ హామీ ఇచ్చారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన స్టార్టప్‌లు సులభంగా హెల్ప్‌లైన్‌తో సంభాషించేందుకు, వివిధ భారతీయ భాషల్లో సేవలను అందుబాటులోకి తేవాలని ఆయన చెప్పారు. ఇది దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాల నుండి వచ్చిన వ్యాపారులు తమ అభిప్రాయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో సహాయపడుతుంది. కొంతమంది పెట్టుబడిదారులు తక్కువ మొత్తం పెట్టుబడి పెట్టి ప్రారంభ దశలో స్టార్టప్‌లలో అధిక వాటాలు తీసుకుంటున్నారని గోయల్ ఆందోళన వ్యక్తం చేశారు. ఒక వ్యవస్థాపకుడు దాదాపు సగం వాటాను పెట్టుబడిదారులకి విక్రయించాల్సి వచ్చిందని తెలిపారు. సంస్థ విజయవంతమైన తర్వాత వ్యవస్థాపకుడికి తక్కువ ఈక్విటీ మిగలడం వల్ల వారి ఆత్మవిశ్వాసం దెబ్బతింటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమస్యలకు పరిష్కారంగా రూ. 10,000 కోట్ల విలువైన రెండవ దశ ఫండ్స్‌ను ప్రారంభిస్తున్నట్టు గోయల్ ప్రకటించారు. ఇందులో భాగంగా చిన్న స్టార్టప్‌ల కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించ బడతాయి. మొదటి విడతగా రూ.2,000 కోట్లను చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి బ్యాంక్కి ఈ సంవత్సరంలో విడుదల చేయనున్నామని తెలిపారు. ఇది ప్రారంభ దశ స్టార్టప్‌లకు ఆర్థికంగా సహాయపడుతూ.. వ్యవస్థాపకులు తమ స్వంత యాజమాన్యాన్ని నిలుపుకోవడంలో సహాయపడు తుందని పేర్కొన్నారు. భవిష్యత్ లక్ష్యాల గురించి మాట్లాడిన మంత్రి గోయల్.. మన స్వంత AI మోడల్ తయారు చేయాలని, మన మిషన్లు తయారు చేయాలని ఉందని తెలిపారు. ప్రపంచంలో నాణ్యత గల, నైపుణ్యం గల దేశంగా ఎదగాలన్నదే మన లక్ష్యం అని ఆయన అన్నారు. ఇది భారత్‌ను సాంకేతికత, ఆవిష్కరణలో ప్రపంచ నాయకుడిగా మార్చాలన్న ప్రభుత్వ దృక్పథాన్ని తెలుపుతోంది.



# పాంబన్ బ్రిడ్జితో శరవేగంగా వాణిజ్యం, పర్యాటకాభివృద్ధి

● పంబన్ బ్రిడ్జ్‌ను జాతికి అంకితమిచ్చిన ప్రధాని ● రామేశ్వరం-తాంబరం కొత్త రైలును ప్రారంభించిన మోడీ ● 'సంతకమైనా తమిళంలో చేయండని తమిళ నేతల తీరుపై మోడీ వ్యంగ్యాస్త్రాలు ● వైద్య విద్యను తమిళ భాషలో అందించాలని సూచన ● తద్వారా స్థానిక పేదలకు ప్రయోజనం చేకూరుతుందన్న ప్రధాని

చెన్నై: భారత ప్రధాన భూభాగాన్ని రామేశ్వరంతో కలుపుతూ అత్యాధునిక సాంకేతికతతో నిర్మించిన పాంబన్ వంతెన దేశవ్యాప్తంగా వాణిజ్యం, ఆర్థిక వృద్ధి పెరగడానికి దోహదపడుతుందని, తమిళనాడులో పర్యటకాభివృద్ధి జరుగుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ సందర్భంగా కోస్తాతీరం రామేశ్వరంలో రూ. 8.300కోట్ల విలువైన నేషనల్ హైవే ప్రాజెక్టుల కు శంకుస్థాపన, పూర్తయిన పనులను ప్రధాని ఆదివారం ప్రారంభించారు. రామేశ్వరంలోని పాంబన్ బ్రిడ్జ్ ప్రారంభించిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించిన ఆయన.." ఇది చాలా ప్రత్యేకమైన రోజు. రూ. 8,300 కోట్ల అభివృద్ధి ప్రాజక్టులను ప్రారంభించే అవకాశం నాకు లభించింది. రైలు, రోడ్డు ప్రాజెక్టులతో తమిళనాడుకు మరింత అనుసంధానం పెరుగుతుంది. తమిళనాడు సోదర సోదరీమణులకు ఈ సందర్భంగా నా అభినందనలు తెలియజేస్తున్నాను" అని మోదీ అన్నారు. వేలాది సంవత్సరాల చరిత్ర ఉన్న రామేశ్వరం పట్టణంలో నిర్మించిన పాంబన్ వంతెన 21వ శతాబ్దపు ఇంజనీరింగ్ అద్భుతంగా ప్రధాని అభివర్ణించారు. ఇందుకోసం అహరం శ్రమించిన ఇంజనీర్లకు కృతజ్ఞతలు తెలియజేస్తు న్నానని అన్నారు. ఈ వెర్టికల్ లిఫ్‌రైల్వే సీ బ్రిడ్జి దేశంలోనే మొదటిదని, వంతెన కింద నుంచి పెద్దపెద్ద నౌకలు కూడా వెళ్తాయని తెలిపారు. రైళ్లు శరవేగంగా వంతెనపై దూసుకెళ్తాయని, కొత్త రైలు, ఒక నౌకను కొద్ది నిమిషాల క్రితమే ప్రారంభిం చానని చెప్పారు. కాగా, మోదీ తన పర్యటనలో భాగంగా రామేశ్వరంలోని ప్రఖ్యాత రంగనాథ స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అభివృద్ధి భారతం (వికసిత్ భారత్)లో తమిళనాడు కీలక పాత్ర పోషిస్తోందని, పంబన్ రైల్వే వంతెనపై కొత్త రైలు సర్వీసుతో రామేశ్వరం, చెన్నై, దేశంలోని ఇతర ప్రాంతాలకు అనుసంధానం పెరుగుతుందని చెప్పారు. ఇందువల్ల తమిళనాడులో వాణిజ్యంతో పాటు పర్యాటకరంగం అభివృద్ధి చెందుతుందని, యువతకు కొత్త ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. తమిళనాడు అభివృద్ధితో దేశ సర్వతోముఖాభివృద్ధి సాకారమవుతుందని, 2014 కంటే ముందుతో పోల్చుకుంటే గత దశాబ్ద కాలంలో కేంద్ర ప్రభుత్వం తమిళ నాడుకు మూడు రెట్లు అధికంగా నిధులు కేటాయించిందని తెలిపారు. తమిళ నాడుకు కేంద్రం నిధులు పెంచినప్పటికీ.. కొందరు నిరాశే వ్యక్తం చేస్తున్నారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. రాష్ట్రానికి రైల్వే ప్రాజెక్టుల కోసం గతంలో కంటే ఏడు రెట్లు నిధులు పెంచామన్నారు. 2014 వరకు రైల్వే ప్రాజెక్టుల కోసం రూ. 900 కోట్లు కేటాయిస్తే..ఎన్డీఏ ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే రూ. 600కోట్లు కేటాయించిందన్నారు

వైద్య విద్యను తమిళ భాషలో అందించాలని.. తద్వారా పేదలకు ప్రయోజనం చేకూరుతుందని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రధాని మోదీ సూచించారు. తమిళ భాష, సంస్కృతిని ప్రపంచ నలుమూలలా విస్తరించేందుకు ప్రయత్నాలు జరుగుతు న్నాయన్నారు. కొందరు నేతలు సంతకాలను తమిళంలో చేయకపోవడం పట్ల ప్రధాని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కనీసం వాటినైనా తమిళంలో చేయాలని



విజ్ఞప్తి చేశారు.

**ఇంజినీరింగ్ అద్భుతం**

21వ శతాబ్దంలో నిర్మించిన ఇంజినీరింగ్ అద్భుతం 'పాంబన్ వంతెన' అని ప్రధాని మోదీ అభివర్ణించారు. ఈ వంతెన ఆధునికీకరణ డిమాండ్ దశాబ్దాల నుంచి ఉందన్నారు. ప్రజలకు రవాణా పరంగానే కాకుండా ఉపాధి, ఆదాయ వృద్ధికి కూడా ఇదెంతో ఉపయోగపడనుందని చెప్పారు.

"మా ప్రభుత్వం దేశానికే గర్వకారణంగా నిలిచే మూడు వంతెనలు నిర్మించింది. ముంబయిలో సముద్ర వంతెన, జమ్మూకశ్మీర్‌లో చినాబ్ వంతెన, పాంబన్ వంతెనలు అద్భుతమైనవి. ప్రపంచంలో అత్యంత ఎత్తైన వంతెనను చినాబ్ నదిపై.. దేశంలో అత్యంత పొడవైన సముద్రపు వంతెనను ముంబయి లో.. దక్షిణాదిలో రామేశ్వరం వద్ద వర్టికల్ రైల్వే వంతెనను నిర్మించాం. భారతరత్న అబ్దుల్ కలాం పుట్టిన గడ్డ రామేశ్వరం. టెక్నాలజీ, ఆధ్యాత్మికత కలగలిసిన పుణ్యభూమి" అని మోదీ పేర్కొన్నారు. గత పదేళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ ఎంతో పురోగతి సాధించిందన్నారు.





# సీపీఎం కొత్త ప్రధాన కార్యదర్శిగా ఎంఏ బేబీ

● కేరళ నుంచి ఈ పదవి అందుకున్న రెండో వ్యక్తిగా గుర్తింపు
● బేబీకి శుభాకాంక్షలు చెప్పిన స్టాలిన్, పినరయి, శశి థరూర్




సీపీఎం పార్టీ కొత్త ప్రధాన కార్యదర్శిగా కేరళకు చెందిన ఎంఏ బేబీని ఎన్నుకున్నారు. 71 ఏళ్ల బేబీ సీపీఎం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు. తమిళనాడు మధురైలో జరిగిన సీపీఎం 24వ పార్టీ కాంగ్రెస్‌లో ఎంఏ బేబీని పార్టీ చీఫ్‌గా ఎన్నుకున్నారు. కేరళ నుంచి పార్టీకి జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన రెండో వ్యక్తిగా ఈయన నిలిచారు. అంతకుముందు కేరళ మొదటి ముఖ్యమంత్రి ఈఎంఎస్ నంబూద్రిపాల్ సీపీఎంకు నాయకత్వం వహించారు. గతేడాది సీతారాం ఏచూరి మరణం తర్వాత ఈ పదవి ఖాళీగా ఉంది. తాత్కాలికంగా ప్రకాష్ కారత్ పదవిని నిర్వహిస్తున్నాడు. మైనారిటీ కమ్యూనిటీ నుంచి సీపీఎం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన తొలి నేతగా బేబీ రికార్డ్ సృష్టించారు. కేరళలో అధికారి సీపీఎం పార్టీలో బేబీ సీనియర్ నేతగా ఉన్నారు. ఈయన గతంలో 2006-2011 వరకు కేరళ విద్యాశాఖ మంత్రిగా పనిచేశారు. 1986-1998 మధ్య రాజ్యసభ ఎంపీగా ఉన్నారు. పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన బేబీకి కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ శుభాకాంక్షలు తెలిపారు. పార్టీని విజయవంతంగా నడిపిస్తారని ఆకాంక్షించారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కూడా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి కూడా శుభాకాంక్షలు తెలిపారు. కేరళలోని కొల్లాం జిల్లాలో జన్మించిన ఎంఏ బేబీ విద్యార్థి దశ నుంచే సీపీఎం పార్టీతో సంబంధం ఉంది. పార్టీలో వివిధ స్థాయిల్లో ఆయన పనిచేశారు. పార్టీ స్టూడెంట్ వింగ్ ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐలో కీలక పదవులు నిర్వహించారు.

పార్టీ చీఫ్‌తో సహా 85 మంది సభ్యుల కొత్త కేంద్ర కమిటీని కూడా ఎన్నుకున్నారు. ఇది 18 మంది సభ్యుల పోలిట్ బ్యూరోని ఎన్నుకుంది. కొత్తగా ఎన్నికైన పోలిట్ బ్యూరోలో పినరయి విజయన్‌తో పాటు సీనియర్ నేతలు బివి రాఘవులు, తపన్ సేన్, నీలోత్పల్ బసు, ఎండీ సలీం, ఎ విజయరాఘవన్, అశోక్ ధావలే, రామచంద్ర డోమ్, ఎంవి గోవిందన్, అమ్రా రామ్, విజూ కృష్ణన్, మరియం ధావలే, యు వాసుకిత్, కె బాలకృష్ణన్, అరుణ్ దీప్, చోవుద్దాచ్, జె.బాలకృష్ణన్, ఎంఏ బేబీ ఉన్నారు.

# పాంబన్ ప్రధాని మోదీ పర్యటనకు సీఎం స్టాలిన్ డుమ్మా

● నియోజకవర్గాల పునర్ విభజన, హిందీ భాషా వివాదాల నేపథ్యంలో ఆసక్తికర పరిణామం
● ఇటీవల కేంద్రానికి, తమిళనాడు ప్రభుత్వానికి మధ్య పెరిగిన అంతరం



చెన్నై : తమిళనాడు రాష్ట్రంలో రామేశ్వరంలోని పాంబన్ వద్ద నిర్మించిన వర్టికల్ రైల్వే వంతెన ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. అయితే, ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ హాజరు కాకపోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రోటో కాల్ ప్రకారం ముఖ్యమంత్రి హాజరు కావాల్సి ఉండగా, ఆయన దూరంగా ఉండటం పలు ఇటీవల రాజకీయ పరిణామాలకు నిదర్శనం అని చెప్పవచ్చు. జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన జరిగితే తమిళ నాడుకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని కొంతకాలంగా స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 1971 జనాభా గణాంకాల ప్రకారమే నియోజకవర్గాల పునర్విభజన జరగాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. దీనికి తోడు ఎప్పటి నుంచో కేంద్ర ప్రభుత్వానికి, తమిళనాడు రాష్ట్రానికి మధ్య హిందీ భాషా వివాదం నడుస్తోంది. ఈ నేపథ్యంలోనే, ప్రధాని మోదీ పర్యటన కు సీఎం స్టాలిన్ దూరంగా ఉన్నట్టు తెలుస్తోంది.

ప్రధాని మోదీ పాంబన్ లో పర్యటిస్తున్న సమయంలో సీఎం స్టాలిన్ ఊటీలో ఓ సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా తన ప్రసంగంలో నియోజకవర్గాల పునర్ విభజన అంశాన్ని ప్రస్తావించారు.

"ప్రధాన మంత్రి తమిళ గడ్డపై నిలబడి ఒక స్పష్టమైన హామీ ఇవ్వాలి. జనాభా వృద్ధిని విజయవంతంగా నియంత్రించిన తమిళనాడు మరియు ఇతర రాష్ట్రాల కు రాబోయే నియోజకవర్గాల పునర్విభజన వ్యాయామంలో నష్టం వాటిల్లకూడదు. తమిళనాడుతో పాటు ఇతర రాష్ట్రాలు కూడా జనాభా నియంత్రణలో విజయం సాధించాయి. వాటి పార్లమెంటరీ సీట్ల సంఖ్యలో మార్పు ఉండకూడదు. ఈ మేరకు ప్రధానమంత్రి స్పష్టమైన హామీ ఇవ్వాలి" అని సీఎం స్టాలిన్ డిమాండ్ చేశారు.

# బ్రిటన్ సముద్రగర్భంలో రష్యా రహస్య సెన్సర్లు..!



బ్రిటన్‌కు సంబంధించిన అణు జలాంతర్గాములపై రష్యా నిఘా పెట్టినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఆ జలాంతర్గాములను ట్రాక్ చేసేం దుకు రహస్య సెన్సర్‌లను మోహ రించినట్లు తెలిపాయి. బ్రిటన్ చుట్టుపక్కల ఉన్న జల మార్గాల్లో కొన్ని రహస్య పరికరాలను రాయల్ నేవీ గుర్తించింది. దీంతో మాస్కో తమపై నిఘా ఉంచిదంటూ యూకే ఆరోపిస్తోంది. అణు క్షిపణులను ప్రయోగించగలిగే నాలుగు వాన్‌గార్డ్- క్లాస్ జలాంతర్గాములతో సహా బ్రిటన్ మౌలిక సదుపాయాల్లోని ప్రధాన భాగాల విధ్వంసానికి కుట్ర పన్నుతోందనే ఆందోళనలు వెల్లువెత్తుతున్నాయి. దీన్ని జాతీయ ముప్పంటూ సైనిక అధికారులు అభివర్ణిస్తున్నారు. "అట్లాంటిక్‌లో యుద్ధం జరుగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రచ్ఛన్న యుద్ధం ముగిసినప్పటి నుంచి ఇది కొనసాగుతోంది. ప్రస్తుతం ఇది మరింత వేడెక్కింది. రష్యా కార్యకలాపాలు అసాధారణ రీతిలో ఉన్నాయి" అని ఒక సీనియర్ సైనిక అధికారి మీడియాతో పేర్కొన్నారు. రష్యా చేపట్టిన ఈ ఆపరేషన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ 'గ్రేజోన్' యుద్ధతంత్ర వ్యూహంలో భాగమని బ్రిటన్ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీని ద్వారా సముద్ర గర్భంలోని కేబుల్స్, పైప్‌లైన్‌లు, ఇతర కీలక వ్యవస్థలను లక్ష్యంగా చేసుకుని అప్రకటిత యుద్ధానికి పాల్పడడమే వారి టార్గెట్ అన్నారు. గత 15 నెలల్లో బాల్టిక్ సముద్రంలో 11 కమ్యూనికేషన్ కేబుల్స్, రహస్య నిఘా పరికరాలు దెబ్బతిని బ్రిటన్ తీర ప్రాంతానికి కొట్టుకొచ్చినట్లు న్యూయార్క్ పోస్ట్ పేర్కొంది. అయితే.. తాజాగా సముద్రగర్భ కమ్యూనికేషన్ లైన్ల వద్ద మానవరహిత రష్యన్ సముద్ర డ్రోన్లను సైన్యం గుర్తించింది. ఈ కేబుల్స్ ఆధారంగానే యూకే మిగిలిన ప్రపంచానికి అనుసంధానమవుతుంది.

# ట్రంప్, మస్క్‌కు వ్యతిరేకంగా యూఎస్ అంతటా భారీ నిరసనలు

సుంకాల యుద్ధం, వలస విధానాలు, ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపుతో అమెరికన్లలో అసంతృప్తి



వాషింగ్టన్ : కఠిన వలస విధానాలు, ఉక్రెయిన్‌కు నిధులు నిలిపివేయడం, అసలు ఉన్నారో లేరో తెలియని ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపు, యూఎస్ ఎయిడ్ నిలుపుదల, ప్రపంచంపై సుంకాల యుద్ధం ప్రారంభించిన తుంటరి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్,డోజ్‌కు ఇంఛార్జ్‌కు వ్యతిరేకంగా అమెరికా వ్యాప్తంగా ఏకకాలంలో నిరసనలు ప్రారంభం అయ్యాయి. రాజధాని వాషింగ్టన్‌లో గల వైట్‌హౌజ్ ప్రాంగణంలోకి వేలాది మంది నిరసనకారులు ప్లకార్డులు చేతబూని, నినాదాలు చేస్తూ చొచ్చుకువచ్చారు. అక్కడ ఉన్న మైదానంలో మొత్తం నిరసనకారులతో నిండిపోయింది. ఈ ప్రదర్శనలలో దాదాపుగా 20 వేల మంది ప్రజలు పాల్గొన్నారని అంచనా ఉంది. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి దాదాపు 150 సంఘాలు తమ పేర్లను నమోదు చేసుకున్నాయని నిర్వాహకులు అంతర్జాతీయ మీడియాకు వెల్లడించారు.

మెక్సికో సరిహద్దు రాష్ట్రాల నుంచి మొదలు ఉత్తర ప్రాంతం వరకూ విస్తరించి ఉన్న ప్రాంతాలలో ఈ నిరసనలు కనిపిస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడి అధికారాల పెంపుతో పాటు పలు అంశాలను వీరు వ్యతిరేకిస్తున్నారు. ఈ నిరసనలు ఇంతకుముందు క్యాపిటల్ హిల్‌పై జరిగిన దాడిని పోలి ఉంది. అయితే అప్పుడు కేవలం వాషింగ్టన్ లోనే ఇది కనిపించగా, తాజాగా జరిగిన నిరసనలు మాత్రం అన్ని రాష్ట్రాలలో కనిపిస్తున్నాయి. నిరసనల్లో భాగంగా కొంతమంది పాలస్తీనా జెండాలు, మరికొంతమంది ఉక్రెయిన్ జెండాలు, కొంతమంది ఓక్ కల్చర్‌కు సంబంధించిన చిహ్నాలతో ర్యాలీలలో పాల్గొన్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి.

ట్రంప్ విధించిన సుంకాల వల్ల రిపబ్లిక్ స్టేట్‌లలో వ్యవసాయంపై ఆధారపడిన రైతులు తీవ్రంగా నష్టపోతారని కొంతమంది నిరసనకారులు వాదిస్తున్నారు. "సుంకాల వల్ల ప్రజలు ఉద్యోగాలు కోల్పోతారు. ఇది సంవత్సరంలో 401 కే డాలర్లుగా ఉంటుంది" అని హాఫ్ మన్ అనే నిరసనకారుడు ఆందోళన వ్యక్తం చేశాడు. ఆయన నిరసన ప్రదర్శనల్లో పాల్గొనేందుకు న్యూజెర్సీ నుంచి వాష్టింగ్టన్‌కు వచ్చారు.

ట్రంప్ అధికారం చేపట్టిన తరువాత ప్రభుత్వ ఉద్యోగాలలో చాలామందిని ఇంటికి పంపించారు. వీరి సంఖ్య దాదాపు గా 2 లక్షల వరకూ ఉంటుందని ఓ అంచనా. అలాగే శుక్రవారం ఒక్కరోజే ఇంటర్నల్ రెవెన్యూ సర్వీసెస్ నుంచి 20 వేల మందిని తొలగించారు.

ఇది ఆ డిపార్ట్‌మెంట్ మొత్తం కార్మికుల సంఖ్యలో 25 శాతానికి సమానం. చాలా మందికి నోటీసులు ఇవ్వకుండా ఉద్యోగులను తొలగించడం, వారి భవిష్యత్ అగమ్య గోచరంగా మారడంతో నిరసన ప్రదర్శనల్లో వారు ముందు న్నారని తెలుస్తోంది. ప్రతిపక్ష డెమోక్రాటిక్ పార్టీ ఈ నిరసన ప్రదర్శనలకు నాయకత్వం వహిస్తోంది. ఇప్పటికే ట్రంప్ విధానాలతో ఆ పార్టీకి చెందిన డీప్‌స్టేట్ ఉక్కిరిబిక్కిరి అవుతోంది.

**ఉత్సాహంగా గడిపిన ట్రంప్..**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వీకెండ్ చాలా ఉత్సాహంగా తన సొంత రాష్ట్రంగా ఫ్లోరిడాలో గడిపారు. బీచ్ దగ్గరలో ఉన్న తన ఫామ్ హౌజ్‌లో ఆయన సరదాగా గోల్ఫ్ ఆడారు. తరువాత తన కుటుంబ సభ్యులతో కలిసి మాట్లాడారు.

# బిల్‌గేట్స్ సమక్షంలో సంస్థ ఉద్యోగుల నిరసన



వాషింగ్టన్: గాజాలో విధ్వంసం సృష్టిస్తున్న ఇజ్రాయెల్ సైన్యానికి ఏఐ సాంకేతికతను అందించడం మానుకోవాలంటూ మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ సమక్షంలోనే ఆ సంస్థ ఉద్యోగులు నిరసన తెలిపారు. మైక్రోసాఫ్ట్ 50 వసంతాల సందర్భంగా ఆ సంస్థ ఏఐ సీఈఓ ముస్తఫా సులేమాన్ ప్రజెంటేషన్ ఇస్తుండగా ఈ పరిణామం చోటుచేసుకుంది. మైక్రోసాఫ్ట్ ఉద్యోగిని ఇబ్తిహాల్ అబూసాద్ లేచి.. "ముస్తఫా.. ఏఐను మంచి కోసం ఉపయోగిస్తామన్నారు. కానీ ఇజ్రాయెల్ సైన్యానికి విక్రయిస్తున్నారు. ఇప్పటివరకు గాజాలో 50 వేల మంది మరణించారు. ఇది ఆపేయండి" అని గట్టిగా కేకలు వేశారు. ఆమెను బయటకు పంపివేస్తుండగా స్కార్ఫ్ ను ఆమె వేదిక పైకి విసిరేశారు. తర్వాత గేట్స్, సత్యనాదెళ్ల వేదికపై ఉండగా.. మరో ఉద్యోగిని వనియా అగర్వాల్ సైతం నిరసన తెలిపారు.

# నిరవధిక నిరాహార దీక్ష విరమించిన జగ్జీత్ సింగ్ దల్లేవాల్



దిల్లీ: దేశంలోని అన్నదాతల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రైతు నేత జగ్జీత్ సింగ్ దల్లేవాల్ చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షను నేడు విరమించారు. పంటలకు కనీస మద్దతు ధరపై చట్టబద్ధమైన హామీతో పాటు పలు డిమాండ్ల కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు గతేడాది నవంబర్ 26న ఆయన ఈ దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే.

దానిని విరమించుకోవాలని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, కేంద్ర రైల్వేశాఖ సహాయమంత్రి రణ్‌వీత్‌సింగ్ బిట్టు విజ్ఞప్తి చేసిన మరుసటి రోజు ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు పంజాబ్‌లోని ఫతేగఢ్ సాహిబ్ జిల్లాలోని సిర్హింద్‌లో నిర్వహించిన 'కిసాన్ మహ పంచాయత్'లో నిరవధిక నిరాహార దీక్షను విరమిస్తున్నట్లు దల్లేవాల్ ప్రకటించారు.

ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. 'ఆమరణ నిరాహార దీక్ష విరమించాలని మీరంతా నన్ను కోరారు. ఈ ఉద్యమాన్ని జాగ్రత్తగా నడిపినందుకు మీకు రుణపడి ఉంటాను. మీ సెంటిమెంట్లను నేను గౌరవిస్తూ.. మీ ఆదేశాలను పాటిస్తున్నా" అని వ్యాఖ్యానించారు.

సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చా (కేఎంఎం) కలిసి ఏర్పాటు చేసిన వేదికలో కీలక నేతగా ఉన్న జగ్జీత్‌సింగ్ దల్లేవాల్ కేంద్రం తమ డిమాండ్లను అంగీకరించాలని కోరుతూ గతేడాది నవంబర్ 26న నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు.

ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం జనవరిలో రైతులను చర్చలకు ఆహ్వానించడంతో దీక్ష చేపట్టిన స్థలంలోనే వైద్య సాయం తీసుకొనేందుకు ఆయన అంగీకరించారు.

కానీ, తన నిరాహార దీక్షను మాత్రం కొనసాగిస్తూ వచ్చారు. ఈ క్రమంలోనే శనివారం కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ట్వీట్ చేశారు. కేంద్రంతో రైతు సంఘాల ప్రతినిధుల చర్చలు కొనసాగుతు న్నాయని.. మే 4న ఉదయం 11గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. దల్లేవాల్ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

# ఆస్ట్రేలియా కదిలొస్తోంది..!

ఇండియా ఇరుగుపొరుగు దేశాలను ప్రస్తావిస్తూ ఆస్ట్రేలియా పేరు చెబితే ఎలా ఉంటుంది. అదేమిటి ఎక్కడో సముద్రాల మధ్యలో ఉన్న ఆస్ట్రేలియా మనకు పొరుగుదేశం ఏమిటన్న సందేహం వస్తోందా? నిజంగా నిజమే.. కాకపోతే కొన్ని కోట్ల ఏళ్ల తర్వాత ఆ చాన్స్ రానుంది. ఆస్ట్రేలియా ఖండం ఉన్న టెక్టానిక్ ప్లేట్ మెల్లమెల్లగా ఆసియా ఖండం వైపు కదులుతూ వస్తుండటమే దీనికి కారణం. నిజానికి భూమి ఉపరితలం ఎప్పుడూ స్థిరంగా ఉండదు. నీటిపై తేలుతున్న ఆకుల్లా.. మాగ్మా (ద్రవరూప శిలాద్రవం)పై టెక్టానిక్ ప్లేట్లు కదులుతూ ఉంటాయి. సగటున ఏడాదికి 1.5 సెంటీమీటర్ల వేగంతో ఈ కదలిక ఉంటుంది. అదే ఆస్ట్రేలియన్ ప్లేట్ ఏటా ఏడు సెంటీమీటర్ల వేగంతో కదులుతోందని శాస్త్రవేత్తలు గుర్తించారు. ఇది అత్యంత స్వల్పం కావడం వల్ల మనకు తేడా ఏమీ ఏర్పడదు. కానీ మనం నావిగేషన్ కోసం వినియోగించే జీపీఎసలో మాత్రం పెద్ద తేడా వచ్చేసింది. ఆస్ట్రేలియా 1994లో గుర్తించిన అక్షాంశ, రేఖాంశాల కోఆర్డినేట్స్‌నే జీపీఎసలో వాడుతూ వచ్చింది. కానీ 2017లో పరిశీలించినప్పుడు సుమారు ఆరు అడుగుల (1.8 మీటర్లు) తేడా వచ్చింది. అంటే ఆస్ట్రేలియా ఈశాన్య దిశగా అంత దూరం కదిలిందన్న మాట. దీనితో ఆ దేశం జీపీఎస్ కోఆర్డినేట్స్‌ను మార్చుకోవాల్సి వచ్చింది.

# మోదీ శ్రీలంక పర్యటన ఎఫెక్ట్.. భారత మత్స్యకారుల విడుదల



మత్స్యకారుల విషయంలో భారత్, శ్రీలంకల మధ్య తరచూ వివాదాలు తలెత్తుతుంటాయి. తమ జలాల్లో వేట సాగిస్తున్నారంటూ భారత జాలర్లను కొలంబో నౌకాదళ సిబ్బంది అదుపులోకి తీసుకున్న సందర్భాలు అనేకం. ఈ క్రమంలోనే ప్రధాని నరేంద్ర మోదీ తన శ్రీలంక పర్యటనలో భాగంగా రెండు దేశాల మధ్య మత్స్యకారుల వివాదాలకు మానవతా దృక్పథంతో పరిష్కారం చూపించాల్సిన అవసరం ఉందని చాటిచెప్పిన విషయం తెలిసిందే. ఈ పరిణామాల నడుమే సుహృద్భావ చర్యగా భారత్‌కు చెందిన 11 మంది జాలర్లను శ్రీలంక విడుదల చేసింది.

శ్రీలంక పర్యటనలో భాగంగా శనివారం ఆ దేశ అధ్యక్షుడు కుమార దిసనాయకేతో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. ఈ క్రమంలోనే యూఏఈతో కలిసి ట్రింకోమలీని ఇంధన కేంద్రంగా అభివృద్ధి చేయడం, పవర్‌గ్రిడ్ ద్వారా అనుసంధానత వంటివి ఒప్పందాలు కుదుర్చుకున్నారు.

శ్రీలంక నిర్బంధంలో ఉన్న భారత మత్స్యకారుల్ని, వారి పడవల్ని వెంటనే విడుదల చేయాలని ప్రధాని మోదీ కోరారు. నేడు దిసనాయకేతో కలిసి అనురాధపురలోని జయశ్రీ మహా బోధిని సందర్శించారు. అనంతరం మహో- ఒమన్‌తాయ్‌ల మధ్య అప్‌గ్రేడ్ చేసిన రైల్వేలైన్ దిసనాయకేతో కలిసి ప్రారంభించారు. అనంతరం భారత్‌కు పయనమయ్యారు. తన పర్యటన రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు ఊతం ఇస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

**మోదీ రామసేతు సందర్శన**

శ్రీలంక నుంచి తిరుగు ప్రయాణంలో భాగంగా ప్రధాని మోదీ విమానం నుంచి రామసేతును సందర్శించారు. 'ఎక్స్' వేదికగా సంబంధిత వీడియోను పోస్ట్ చేశారు.

"శ్రీలంక నుంచి తిరిగి వస్తుండగా.. రామసేతును దర్శించే భాగ్యం కలిగింది. అయోధ్యలో బాలరాముడికి సూర్య తిలకం సమయంలోనే ఇది జరగడం విశేషం. ఈ రెండింటిని చూసిన అదృష్టం నాకు దక్కింది" అని పేర్కొన్నారు.



# రామసేతు మార్గంలో ఇంజనీరింగ్ అద్భుతం

**పాంబన్ బ్రిడ్జి ఇంజినీరింగ్ ఇన్చార్జి మన తెలుగు వాడే!**

**పర్యాటకాభివృద్ధి - రామేశ్వరానికి పెరగనున్న కనెక్టివిటీ**

**భారతీయ రైల్వే చారిత్రక, కీలక ప్రాజెక్టులను పూర్తి చేస్తోంది. ఇప్పటికే అమృత్ భారత్ పథకంలో భాగంగా దేశ వ్యాప్తంగా రైల్వే స్టేషన్ల ఆధునీకరణ చేపట్టడం తెలిసిందే. తాజాగా ఐఫిల్ టవర్ కంటే ఎత్తైన చీనాబ్ రైల్వే వంతెన, అదే దారిలోని దాదాపు 97 కి.మీ. సొరంగాల నిర్మాణం పూర్తి చేయగా, నేడు పాంబన్ రైల్వే బ్రిడ్జి సైతం ప్రారంభోత్సవానికి ముస్తాబైంది. పాంబన్ కొత్త రైలు వంతెనలో అత్యంత ప్రధానమైంది వర్టికల్ లిఫ్ట్. ఇది అనేక సాంకేతికతల సమాహారం. బ్రిడ్జి లోని కొంత భాగం నిలువునా పైకి లేచేలా లిఫ్టు ఏర్పాటు చేసిన దేశపు తొలి వర్టికల్ బ్రిడ్జి. ఇందుకు సంబంధించిన వివరాలలోకి వెళితే...**

భారతదేశంలోని అత్యుత్తమ ఇంజనీరింగ్ అద్భుతాలలో ఒకటి రామేశ్వరంలోని ఎంతో ప్రశంసలు పొందిన పాంబన్ రైలు వంతెన, ఇది రామేశ్వరం ద్వీపాన్ని ప్రధాన భూభాగానికి కలుపుతుంది. భారతదేశంలో సముద్రం మీదుగా నిర్మించిన మొట్టమొదటి వంతెనగా పాంబన్ వంతెన చారిత్రక ప్రాముఖ్యతను కలిగి ఉంది.

1870ల నాటికే బ్రిటిష్ ప్రభుత్వం శ్రీలంకకు వాణిజ్య అనుసంధానాన్ని విస్తరించాలని నిర్ణయించినప్పుడు పంబన్ రైలు వంతెన నిర్మాణానికి ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. దాదాపు 2.2 కి.మీ. పొడవు, 143 స్తంభాలతో, ఇది అధికారికంగా 1914లో ప్రారంభించబడింది. ముంబైలోని బాంద్రా-వర్లి సముద్ర లింక్ తర్వాత భారతదేశంలో రెండవ పొడవైన సముద్ర వంతెన ఇది. 90 డిగ్రీల కోణంలో పైకి తెరుచుకునే ఫెర్రీ కదలికను అనుమతించడానికి పంబన్ రైలు వంతెన షెర్జర్ రోలింగ్ లిఫ్ట్ టెక్నాలజీపై పనిచేస్తుంది. అరేబియా సముద్రం యొక్క నీలిరంగు విశాలత యొక్క ఉత్కంఠభరితమైన దృశ్యాలను అందించే రైలు ప్రయాణాలలో పంబన్ వంతెన ఎల్లప్పుడూ ఆశ్చర్యకరంగా ఉంటుంది.

భారతదేశంలో అఖాతంపై నిర్మించిన అతి పొడవైన వంతెనగా పరిగణించబడే పంబన్ రైలు వంతెన 1988 వరకు రామేశ్వరం మరియు ప్రధాన భూభాగానికి మధ్య ఏకైక లింక్గా ఉండేది, ఆ తర్వాత దానికి సమాంతరంగా రోడ్డు వంతెన నిర్మించబడింది.

పట్టణంలోని అభివృద్ధి చెందుతున్న ప్రాంతమైన ధనుష్కోడిని తీవ్రంగా ప్రభావితం చేసిన ప్రధాన తుఫానుల నుండి ఈ వంతెన బయటపడింది. తరువాత ఈ వంతెనను కేవలం 46 రోజుల్లో పునరుద్ధరించి పునరుద్ధరించారు. వస్తువుల రవాణా కోసం 2009లో దీనిని మరింత బలోపేతం చేశారు.

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలతో కొత్త పంబన్ వంతెనను కూడా నిర్మిస్తున్నారు, ఇది భారతదేశంలో మొట్టమొదటి నిలువు లిఫ్ట్ రైల్వే సముద్ర వంతెనగా మారుతుంది. ఈ కొత్త వంతెన దాదాపు 2.2 కి.మీ పొడవు ఉంటుంది మరియు దీనిని సముద్ర మట్టానికి 22 మీటర్ల ఎత్తుకు ఎత్తడం సాధ్యమవుతుంది. ఈ కొత్త నిర్మాణం ప్రతి సంవత్సరం రామేశ్వరం మరియు ధనుష్కోడికి యాత్రికుల సందర్శనలను తగ్గిస్తుందని కూడా భావిస్తున్నారు.

### 535కోట్లతో కొత్త బ్రిడ్జి

పాంబన్ పాత వంతెన దెబ్బతినడంతో దాని పక్కనే కొత్త వంతెన నిర్మాణానికి 2019 మార్చి 1న ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. వంతెన నిర్మాణానికి కోసం మొదట రూ. 250 కోట్లు కేటాయించింది. కానీ వంతెన పూర్తయ్యేనాటికి వ్యయం రూ. 535 కోట్లకు పెరిగింది. ఓడల రాకపోకల కోసం పాత వంతెన రెండుగా విడిపోయేది. అయితే కొత్తగా నిర్మించిన రైల్వే వంతెన మార్గం అలా విడిపోకుండా మధ్యలో భాగం లిఫ్టుల ద్వారా నిలువుగా పైకి లేచేలా (వర్టికల్ లిఫ్ట్) రూపొందించారు.మోటార్ల సాయంతో రిమోట్ కంట్రోల్ ద్వారా లిఫ్టు ఎత్తుతారు. 660 టన్నుల బరువైన 72.5 మీటర్ల వంతెన భాగాన్ని ఇప్పుడు కేవలం 5.20నిమిషాల్లో పూర్తిస్థాయిలో పైకి లేపవచ్చు. ఈ వంతెన కింద నుంచి 22 మీటర్లు ఎత్తయిన ఓడలు కూడా వెళ్లగలవు. ఇందులో వర్టికల్ బ్రిడ్జి సాంకేతికతను స్పెయిన్ నుంచి తీసుకురాగా, మిగిలినవి దేశీయంగా సిద్ధం చేశారు. విజయనగరం జిల్లాకు చెందిన రైల్వే సీనియర్ ఇంజనీర్ నడుపూరు చక్రధర్ ఈ వంతెన నిర్మాణంలో క్రియాశీలక పాత్ర పోషించడం విశేషం.

### ఒక్క బోల్టు వాడకుండా

వర్టికల్ లిఫ్టు ఒక్క బోల్టు కూడా వాడకుండా వెల్డింగ్తోనే సిద్ధం చేశారు. వంతెనలో 99 దిమ్మెలున్నాయి. ఇవి పటిష్టంగా ఉండేలా, సముద్రం అడుగున గట్టి నేల తగిలే వరకు 25-35 మీటర్ల లోతున పునాదులు వేశారు. వంతెన నిర్మాణానికి మొత్తం 62వేల టన్నుల స్టీల్, 3.38 లక్షల బస్తాల సిమెంట్, 25వేల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ వాడారు. వర్టికల్ లిఫ్ట్ స్పాన్ను తీరం నుంచి 600 మీటర్ల దూరంలోని ప్రతిపాదిత చోటుకు తీసుకెళ్లేందుకు 5 నెలలు పట్టింది.

సముద్రపు అలలకు కొత్త వంతెన తుప్పు పట్టకుండా జింక్, 200 మైక్రాన్ల ఆప్రోక్సీ సీలెంట్, 125 మైక్రాన్ల పాలీ సిలోక్సేన్తో కూడిన ట్రిబుల్ కోటింగ్ పూత పూశారు.

### పాంబన్ వర్టికల్ సీ లిఫ్ట్ బ్రిడ్జ్ ప్రత్యేకతలు ఇవే :

వంతెన రెండు వైపులా నిలువు స్తంభాలుంటాయి. వాటికి ఇరు పక్కల 310, 320 టన్నుల బరువున్న దూలాలు వేలాడుతుంటాయి. రెండు దూలాల బరువు 625 టన్నులు. కేవలం 35 టన్నుల బరువు ఎత్తడానికి మాత్రమే విద్యుత్ అవసరం. మిగతా భారాన్ని కౌంటర్ వెయిట్లు నియంత్రిస్తాయి.ఇదంతా ఓ గదిలో ఏర్పాటు చేసిన రిమోట్ కంట్రోల్ ద్వారా సింగిల్ క్లిక్తో నడుస్తుంది.



వంతెన మొత్తాన్ని స్కాడా సెన్సర్లతో అనుసంధానించారు. గంటకు 58 కిలోమీటర్ల వేగానికి మించి గాలులు వీస్తే స్కాడా దానంతట అదే ఈ మార్గాన్ని ఆపేస్తుంది.గాలి వేగాన్ని కొలిచేందుకు దిమ్మెలు, టవర్లపై యంత్రాలు ఏర్పాటు చేశారు. పడవలు, నౌకలు ఓడలు వంతెనను దాటాల్సి వచ్చినప్పుడు సిబ్బంది దిమ్మెలపైన ఉన్న గదుల్లోకి వెళ్లి రిమోట్ ద్వారా వంతెనను లిఫ్ట్ చేస్తారు.ఇందులో వర్టికల్ బ్రిడ్జి సాంకేతికతను స్పెయిన్ నుంచి తీసుకోగా మిగిలినవన్నీ దేశీయంగా తయారైనవే.

73 మీటర్ల పొడవుండే వంతెన భాగాన్ని ఆటోమేటిక్ ఎలక్ట్రో మెకానిజం నావిగేషన్ విభాగం 17 మీటర్ల పైకి ఎత్తుతుంది.

660 టన్నులు, 72.5 మీటర్ల పొడవున్న ఈ లిఫ్టును తీరం నుంచి అక్కడికి తరలించడానికి 5 నెలలు పట్టింది.

సముద్రంలో వంతెన వంపుగా ఉండటంతో లాంచింగ్ గర్డర్లు, బేరింగుల సాయంతో పట్టాలపైకి ఎక్కించారు.

రోజూ కొంతదూరం కదిలించి అతి కష్టం మీద ఏర్పాటు చేశారు.

కొత్తగా నిర్మించిన పంబన్ బ్రిడ్జిపై ఇటీవల హైస్పీడ్ ట్రయల్ రన్ నిర్వహించారు. 2.10 కిలోమీటర్ల పొడవైన ఈ వంతెన పై నుంచి రైలు విజయవంతంగా దూసుకెళ్తూ రాకపోకలు సాగించింది. వంతెన నిర్మాణం విజయవంతంగా పూర్తి కావడం భారతీయ రైల్వేల సాంకేతిక ప్రతిభకు నిదర్శనంగా నిలిచేదే.

### వందల ఏళ్ల క్రితం నాటి బ్రిడ్జి

1914లో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన పాంబన్ బ్రిడ్జి 105 ఏళ్ల పాటు సేవలందించి, పగుళ్ల కారణంగా అవసాన దశకు వచ్చింది. 2019లో పాత వంతెనకు సమాంతరంగా నిర్మించే కొత్త బ్రిడ్జికి శంకుస్థాపన చేశారు ప్రధాని మోదీ. రూ.535 కోట్ల వ్యయంతో సాగర జలాలపై సుమారు 2 కి.మీల పొడవున ఈ వారధి నిర్మితమైంది. మధ్యలో 77 మీటర్ల ఎత్తు, 650 టన్నుల బరువున్న వర్టికల్ లిఫ్ట్ రైల్వే సీ బ్రిడ్జి ఇందులోని ప్రత్యేకత.

ఓడలు, పడవలు ఇటు వచ్చినప్పుడు వాటి రాకపోకలకు వీలుగా ఈ వారధికి ఉన్న లిఫ్ట్ బ్రిడ్జి పట్టాలతో సహా పైకి వెళ్తుంది. ఓడలు, పడవలు కింది నుంచి వెళ్లిపోగానే తిరిగి కిందకు చేరుకుంటుంది. బ్రిడ్జి పట్టాల మీదుగా రైలు వెళ్తుంది. 1914లో నిర్మించిన పాత వంతెన రామేశ్వరాన్ని ప్రధాన భూభాగంతో అనుసంధానించింది. 2006-07లో దాన్ని మీటర్ గేజ్ నుంచి బ్రాడ్ గేజ్కు మార్చారు. దాని మధ్య నుంచి పడవలు, షిప్పు వెళ్లాలంటే, 16 మంది కార్మికులు పనిచేయాల్సి ఉండేది. తుప్పు పట్టిన కారణంగా దాని సేవలు నిలిచిపోవడం వల్ల కొత్త వారధిని నిర్మించారు. దీంతో రామేశ్వరం రావాలనుకునే భక్తులు మరింత సులభంగా గమ్యస్థానాన్ని చేరుకోవచ్చు.

### దేశ అభివృద్ధికి సంకేతం'

ఆధునిక సాంకేతికత జోడించి నిర్మించిన పాంబన్ ంతెన ఇంజినీరింగ్ అద్భుతమని, దేశ అభివృద్ధికి సంకేతమని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కొనియాడారు. ఈ మేరకు ఎక్స్లో పాంబన్ బ్రిడ్జి దృశ్యాలను ఎక్స్లో పోస్టు చేశారు. "కఠినమైన సముద్ర వాతావరణం, పెరుగుతున్న రవాణా డిమాండ్లు ఆధునిక బ్రిడ్జి నిర్మాణాన్ని తప్పనిసరి చేశాయి. 2019లో కేంద్ర ప్రభుత్వం సాంకేతికంగా అధునాతనమైన, భవిష్యత్తుకు అవసరమైన పాంబన్ బ్రిడ్జికి సమాంతరంగా మరో నిర్మాణాన్ని మంజూరు చేసింది. " అని రైల్వే శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది.



## బ్రిడ్జ్ స్పెసిఫికేషన్లు - ఇంజనీరింగ్ ఫీచర్లు



మొత్తం పొడవు: 2.07 కి.మీ
నిర్మాణ వ్యయం: ₹700 కోట్లకు పైగా
ఎగ్జిక్యూటింగ్ ఏజెన్సీ: రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ - నవరత్న
డిజైన్ రకం: నిలువు-లిఫ్ట్ వంతెన
లిఫ్ట్ స్పాన్: 72.5 మీటర్లు (నిలువుగా 17 మీటర్ల వరకు ఎత్తవచ్చు)
ఫంక్షన్: నౌకలు సురక్షితంగా కిందకు వెళ్లడానికి అనుమతిస్తుంది
ట్రాక్ కెపాసిటీ: రెండు రైల్వే ట్రాక్ల కోసం రూపొందించబడింది, ప్రస్తుతం ఒకటి నడుపుతోంది
రైలు వేగం మద్దతు: గరిష్టంగా 80 km/h
%అంచనా వేసిన జీవితకాలం: 100 సంవత్సరాలు

**అధునాతన నిర్మాణ సామగ్రి & సాంకేతికతలు**

స్టెయిన్లెస్ స్టీల్ ఉపబల ఉపయోగం
మెరుగైన మన్నిక కోసం పూర్తిగా వెల్డింగ్ చేయబడిన కీళ్ళు
హై-గ్రేడ్ ప్రొటెక్టివ్ పెయింట్ద-సముద్రపు తుప్పును నిరోధించడానికి పాలిసిలోక్సేన్ పూత - కనీస నిర్వహణ డిజైన్

**ప్రాముఖ్యత మరియు ప్రపంచ పోలికలు**

ఐకానిక్ గ్లోబల్ బ్రిడ్జ్తో పోలిస్తే, గోల్డెన్ గేట్ బ్రిడ్జ్ (USA) టవర్ బ్రిడ్జ్ (UK) ఒరెసుండ్ వంతెన (డెన్మార్క్-స్వీడన్)
భారతదేశపు దూరదృష్టితో కూడిన మౌలిక సదుపాయాల పురోగతిని సూచిస్తుంది ఆధునిక ఇంజనీరింగ్ మరియు జాతీయానికి చిహ్నం

## వందలాది మంది కార్మికుల శ్రమ



పాంబన్ వర్టికల్ లిఫ్టు స్పాన్ నిర్మాణానికి విజయనగరం జిల్లాకు చెందిన ఇంజనీర్ వెంకట చక్రధర్ పర్యవేక్షకుడిగా పనిచేశారు. నిర్మాణంలో ఎక్కడా తేడా రాకుండా అత్యంత జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు. పాంబన్ బ్రిడ్జి నిర్మాణంలో రోజూ వందలాది మంది కార్మికులు పనిచేశారు. పాత రైల్వే వంతెనపై రైలు గంటకు10 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేది. అయితే కొత్త వంతెనపై గంటకు 50 కిలోమీటర్ల వేగంతో వంతెన లిఫ్టు దాటేలా నిర్మించాం. పాత వంతెనపై సింగిల్ ట్రాక్ ఉండగా కొత్త వంతెనపై భవిష్యత్తులో డబుల్ ట్రాక్ నూ నిర్మించేలా ఏర్పాట్లు చేశాం. పాత వంతెనపై బ్రిడ్జిలోని భాగాన్ని ఏటవాలుగా పైకి ఎత్తి దించేందుకు గంటన్నర సమయం పట్టేది. దేశంలో ఏ బ్రిడ్జికీ లేని విధంగా అధునాతన వర్టికల్ లిఫ్ట్ ఏర్పాటు వల్ల స్విచ్ నొక్కితే చాలు కొత్త బ్రిడ్జి భాగాన్ని అది కేవలం 5 నిమిషాల్లో పైకి తీసుకెళ్లి మరో 5 నిమిషాల్లో తిరిగి యథాస్థానానికి తీసుకువస్తుంది. గతంలో లిఫ్ట్ ఎత్తేందుకు 16 మంది శ్రామికులు పనిచేశారు. కొత్త బ్రిడ్జి లిఫ్టు ఎత్తడానికి ఒక్కరు చాలు. అన్నారు ఇంజినీర్, వంతెన ఇన్ చార్జి వెంకట చక్రధర్,

suryachitramagazine@gmail.com

సూర్య సినిమా

# ఏప్రిల్ 8న ఓదెల 2 ట్రైలర్



తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'ఓదెల 2'లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్‌లో అలరించడానికి సిద్ధంగా వున్నారు. సూపర్ నాచురల్ థ్రిల్లర్ 'ఓదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్ ఇది. అశోక్ తేజ దర్శకత్వంలో, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్‌పై డి మధు నిర్మించిన ఈ చిత్రం ప్రతి అప్‌డేట్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ఇటీవలి రిలీజిన టీజర్ ఎక్సయి ట్మెంట్ పెంచింది, అంచనాలను మరో స్థా యికి తీసుకెళ్ళింది. ఇప్పుడు మేకర్స్ సినిమా థియేట్రికల్ ట్రైలర్ అప్‌డేట్‌తో వచ్చారు. ఓదెల 2 థియేట్రికల్ ట్రైలర్ ఈ నెల 8న ముంబైలో జరిగే అద్భుతమైన ఈవెంట్ లో గ్రాండ్‌గా లాంచ్ కానుంది. కోర్ టీమ్ హాజరు కానున్న ఈ కార్యక్రమంలో టీమ్ తెలుగు, హిందీ ట్రైలర్‌లను లాంచ్ చేయ నుంది. ఈ సినిమా ప్రారంభోత్సవం కాశీలో జరిగింది. టీజర్‌ను కుంభమేళాలో లాంచ్ చేశారు. ఇప్పుడు, ట్రైలర్‌ను లాంచ్ చేయ డానికి మేకర్స్ ముంబైని ఎన్నుకున్నారు. విడుదల దగ్గర పడుతుండటంతో ఓదెల 2 ప్రచార కార్యక్రమాలు దూకుడుగా జరుగుతు న్నాయి. ఏప్రిల్ 17న థియేటర్లలో విడుదల కానున్న ఓదెల 2 ఈ వేసవిలో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ లో ఒకటిగా నిలుస్తుంది. తమన్నా భాటియా నాగ సాధువుగా అద్భుతంగా నటించి పవర్ ఫుల్ పాత్రకు ప్రాణం పోశారు.

# 'లవ్ యు ఫాదర్'

## సక్సెస్ సెలబ్రేషన్స్

తాజాగా విడుదలైన 'లవ్ యు ఫాదర్' చిత్రం ప్రేక్షకుల మనసులను ఆకట్టుకుంటుంది. ఈ సినిమా విడుదలకి ముందే ట్రైలర్ తో ఒక్కసారిగా భారీ అంచనాలను పెంచింది. ముఖ్యంగా ఈ సినిమా ప్రమోష న్స్‌తో జనాల్లోకి బాగా వెళ్ళింది. రిలీజ్ అయ్యాక కూడా జనాల అంచనాలను అందుకోవడంలో విజయం సాధించింది. ఈ సినిమాలో తండ్రి-కొడుకుల అనుబంధాన్ని భావోద్వేగపూరితంగా చిత్రీకరించారు. ఎస్పిబి చరణ్, శ్రీ హర్ష, కషిక కపూర్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రాన్ని పవన్ కేతరాజు దర్శకత్వంలో మనీషా ఆర్ట్స్ అండ్ మీడియా, అన్నపరెడ్డి స్టూడియోస్ నిర్మించాయి. ఈ సినిమా ఇంత పెద్ద హిట్ అయినందుకు మూవీ టీం సెలబ్రేషన్స్ చేసుకున్నారు. ఈ సినిమాని ఆదరించినందుకు ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా హీరో హర్ష మాట్లాడుతూ.. "ఈ సినిమా ఇంత పెద్ద హిట్ అవుతుందని అస్సలు అనుకోలేదు. మా సినిమాని ఇంత పెద్ద హిట్ చేసినందుకు ప్రేక్షకులకు కృతజ్ఞతలు. ఇంకా సినిమా చూడని వారుంటే ఖచ్చితంగా వెళ్లి చూడండి. తప్పకుండా నచ్చుతుంది" అని అన్నారు. ఇక డైరెక్టర్ పవన్ కేతరాజు మాట్లాడుతూ.." సినిమా చాలా బాగుందని చాలా మంది ఫోన్లు చేస్తున్నారు. ఇంత చిన్న సినిమాని ఆదరించినందుకు ప్రేక్షకులకు కృతజ్ఞతలు. చాలా మంది ఫోన్లు చేసి తమకు ఈ సినిమా చూశాక వాళ్ళ తండ్రి గుర్తొస్తున్నారు అని చెప్పారు. ఇక నిర్మాత కిషోర్ రాఠి మాట్లాడుతూ.. "సినిమా చాలా బాగుందని చూసినవారు అంటున్నారు. చాలా సంతోషంగా ఉంది. మనీషా ఆర్ట్స్ బ్యానర్ లో గత నలభై ఏళ్లుగా ఇలాంటి కుటుంబ కథ చిత్రాలే తీస్తున్నాం. వాటిలో చాలా వరకు ప్రేక్షకుల ఆదరణలు పొందాయి. ఈ సినిమా కూడా మంచి ఆదరణ పొందింది. అందుకు ప్రేక్షకులకు చాలా థాంక్స్. ఇంతమంచి సినిమా తీసినందుకు డైరెక్టర్ పవన్ గారికి కూడా నా ధన్యవాదాలు" అని అన్నారు.



# 'పెద్ది' గ్రౌండ్ బ్రేకింగ్ ఫస్ట్ షాట్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియా ప్రాజెక్ట్ పెద్ది. నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిలిం మేకర్ బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే సినిమా టైటిల్, రెండు అద్భుతమైన ఫస్ట్-లుక్ పోస్టర్ల తో హ్యూజ్ బజ్ సృష్టించాయి. ప్రముఖ పాన్-ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో విజనరీ వెంకట సతీష్ కిలారు తన ప్రతిష్టాత్మక బ్యానర్ వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పవర్ ఫుల్ కొలాబరేషన్, అద్భుతమైన టీంతో 'పెద్ది' భారతీయ సినిమాలో కొత్త ప్రమాణాలను నెలకొల్పడానికి సిద్ధంగా ఉంది. శ్రీరామ నవమి శుభ సందర్భంగా నిర్మాతలు ఫస్ట్ షాట్‌ను రిలీజ్ చేశారు. సినిమా విడుదల తేదీని కూడా అనౌన్స్ చేశారు. పెద్ది కోసం భారీ సంఖ్యలో జనం నినాదాలు చేయడంతో ఫస్ట్ షాట్ ఎక్సయిటింగ్ గా ప్రారంభమవుతుంది. రామ్ చరణ్ పెద్ది పాత్రలో సిగార్ తాగుతూ భుజంపై బ్యాట్ తో క్రికెట్ మైదానంలోకి పవర్ ఫుల్ గా అడుగుపెడతారు. అతని ఎంట్రీ ఐకానిక్ గా వుంది. "ఒకటే పని సేసే నాకి... ఒకేనాక బతికే నాకి... ఇంత పెద్ద బతుకెందుకు... ఏదైనా ఈ నేల మీద ఉన్నప్పుడే సేసేయాల... పుడ్తామా యేటి మళ్ళీ... సెప్మి..."అంటూ పెద్ది చెప్పిన డైలాగ్ అదిరిపోయింది. పరిగెత్తుకుంటూ, విశాలమైన వరి పొలాల గుండా దూకడం, చివరకు క్రికెట్ మైదానంలోకి అడుగు పెట్టడం, క్రీజు నుండి బయటకు అడుగుపెట్టి, బ్యాట్ హ్యాండిల్‌ను నేలకు కొట్టి, బంతిని మైదానం దాటించడం.. గూస్‌బంప్స్ తెప్పించింది. మొదటి షాట్ అడ్రినలిన్-చార్జ్ మూమెంట్ అందిస్తుంది. పొడవాటి జుట్టు, రగ్గడ్ గడ్డం, నోస్ రింగ్‌తో కూడిన రామ్ చరణ్ ఇంటెన్స్ న్యూ లుక్ క్యారెక్టర్ రా నెస్ ని తెలియేస్తోంది. అతని డైలాగ్ డెలివరీ, డిక్షన్, కమాండింగ్ బాడీ లాంగ్వేజ్ అద్భుతంగా వున్నాయి. విజయనగరం మాండలికాన్ని పలికిన విధానం అదిరిపోయింది. ఈ ప్రారంభ సన్నివేశంలోని డైలాగ్స్ పెద్ది పాత్ర లైఫ్ ఫిలాసఫీని తెలియజేస్తోంది. రామ్ చరణ్ స్క్రీన్ ప్రజెన్స్ ఎక్స్‌ట్రార్డినరీగా వుంది.



# 'అర్జున్ S/O వైజయంతి' న్యూ పోస్టర్

నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ అర్జున్ S/O వైజయంతి. ఈ చిత్రంలో విజయశాంతి పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు. ఈ యాక్షన్-ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో ఈ రెండు పాత్రలు మధ్య డైనమిక్స్ కీలకంగా వుండబోతున్నాయి. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించి ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. శ్రీరామ నవమి శుభ సందర్భంగా మేకర్స్ ఈ సినిమా నుంచి కొత్త పోస్టర్ రిలీజ్ చేశారు. కళ్యాణ్‌రామ్, విజయశాంతిలని డైనమిక్‌గా ప్రజెంట్ చేసిన ఈ పోస్టర్ అదిరిపోయింది. ప్రస్తుతం సోషల్ మీడి యాలో వైరల్ అవుతోంది. 'అర్జున్ S/O వైజయంతి' టీజర్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్ సింగిల్ నయాల్ది సాంగ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. ప్రస్తుతం సినిమా ప్రమోషన్స్ ఫుల్ స్వింగ్‌లో జరుగుతున్నాయి. శ్రీరామ నవమి సందర్భంగా స్పెషల్ ఇంటర్వ్యూ చేశారు. ఇది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మేకర్స్ తర్వలోనే గ్రాండ్ ఈవెంట్‌లో ట్రైలర్ లాంచ్ చేయ డానికి ప్లాన్ చేస్తున్నారు. ఈ మూవీ వండర్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందిస్తుందని హామీ ఇస్తుంది. సోహైల్‌ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్, యానిమల్ పృథ్వీరాజ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



# 'సీతా పయనం'

## పవర్‌ఫుల్ గా ధృవ సర్జా

మల్టీ ట్యాలెంటెడ్ అర్జున్ సర్జా దర్శకత్వం వహిస్తున్న లేటెస్ట్ ప్రాజెక్ట్ 'సీతా పయనం'. శ్రీ రామ్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఐశ్వర్యఅర్జున్ ప్రధాన పాత్రలో నటించగా, నిరంజన్, సత్యరాజ్, ప్రకాష్ రాజ్, కోవై సరళ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. అర్జున్ కూడా ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు. ఇప్పుడు ధ్రువ సర్జా పవర్ ఫుల్ పాత్ర పోషించడానికి ప్రాజెక్ట్ లోకి వచ్చారు. శ్రీరామ నవమి సందర్భంగా ధ్రువ సర్జా ఫస్ట్ లుక్‌ను నిర్మాతలు రిలీజ్ చేశారు. పోస్టర్‌లో ధృవ పొడవాటి, జుట్టు, గడ్డంతో మాస్ అప్పీల్‌లో కనిపించారు. హనుమంతుని పేర్లలో ఒకటైన పవన్ పాత్ర అతని మెడలో రుద్రాక్షమాలతో పరిచయం చేయబ డింది, ఇది అతని పవర్ ఫుల్ నేచర్ ని ప్రజెంట్ చేస్తోంది. అర్జున్ సర్జా తన విశిష్టమైన ఫిల్మ్ మేకింగ్ అనుభవంతో, కమర్షియల్ అంశాలతో కూడిన అద్భుతమైన కథను రూపొందించారు. ఈ చిత్రానికి నైపుణ్యం కలి గిన సాంకేతిక నిపుణుల పని చేస్తున్నారు. జి బాలమురుగన్ సినిమాటో గ్రఫీని నిర్వహిస్తున్నారు, అనూప్ రూబెన్స్ సంగీతాన్ని అందిస్తున్నారు. అయూబ్ ఖాన్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ రాస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం హైదరాబాద్‌లో ప్రొడక్షన్ జరుగు తోంది. ధ్రువ సర్జా షూటింగ్‌లో చురుకుగా పాల్గొంటున్నారు.



# చిన్న బడ్జెట్ సినిమాలకి పెద్ద దిక్కుగా అనన్య

తెలుగు సినీ పరిశ్రమలో తెలుగు అమ్మాయిలని తక్కువ చేసి చూస్తారు, వాళ్ళకి హీరోయిన్ ఛాన్సులు ఇవ్వరు అనే భావన చాలా మందిలో ఉంది. కానీ హార్డ్ వర్క్, డెడికేషన్ వంటి వెపన్స్ కలిగి ఉంటే కచ్చితంగా అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చు అని కొంతమంది తెలుగమ్మాయిలు ఎప్పటికప్పుడు ప్రూవ్ చేస్తూనే ఉన్నారు. అలాంటి వాళ్లలో అనన్య నాగళ్ళ ఒకరు. స్వతహాగా సాఫ్ట్ వేర్ ఇంజినీర్ అయినప్పటికీ సినిమాపై ఉన్న ఫ్యాషన్ తో నటిగా మారారు అనన్య నాగళ్ళ.కెరీర్ ప్రారంభంలో 'షాదీ' వంటి షార్ట్ ఫిల్మ్‌లో నటించి నటిగా గుర్తింపు తెచ్చుకున్నారు. వెంటనే 'మల్లేశం'తో ఆమె సినీ ప్రస్థానం మొదలైంది. ఆ సినిమాలో చక్కని కట్టు బొట్టుతో కనిపించి అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించారు. వెంటనే 'ప్లే బ్యాక్' అనే సినిమాలో మరో వైవిధ్యమైన పాత్రలో నటించి మెప్పించారు. దీంతో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన 'వకీల్ సాబ్' సినిమాలో నటించే ఛాన్స్ దక్కించుకున్నారు.అటు తర్వాత 'తంత్ర' 'పొట్టేల్' 'బహిష్కరణ'(వెబ్ సిరీస్) 'శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్' వంటి ఎన్నో వినూత్నమైన సినిమాల్లో వైవిధ్యమైన పాత్రలతో మెప్పించారు. ఇదిలా ఉంటే.. అనన్య నాగళ్ళ ఇప్పుడు స్మాల్ స్కేల్ విమెన్ సెంట్రిక్ సినిమాలకు కేరాఫ్ అడ్రెస్‌గా మారిపోయారు. అనన్యతో రూ.5 కోట్ల బడ్జెట్లో లేడి ఓరియంటెడ్ సినిమాలు చేస్తే అవి ఈజీగా మార్కెట్ అవుతున్నాయి. 'తంత్ర' 'పొట్టేల్' 'బహిష్కరణ' 'శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్' వంటివి ఓటీటీలో మంచి రెస్పాన్స్‌ను రాబట్టుకున్నాయి. ముఖ్యంగా 'తంత్ర' హిందీ వెర్షన్ జియో హాట్ స్టార్‌లో టాప్ 2లో ట్రెండ్ అవుతూ ఉండగా.. 'శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్' అయితే అమెజాన్ ప్రైమ్ వీడియోలో దేశ వ్యాప్తంగా ఇప్పటికీ టాప్ 5లో ట్రెండ్ అవుతుంది. అందుకే ఇప్పుడు దర్శకనిర్మాతలు రూ.5 కోట్ల బడ్జెట్లో తీసే లేడి ఓరియంటెడ్ సినిమాలకు అనన్య నాగళ్ళ బెస్ట్ ఆప్షన్ భావిస్తున్నారు.



# 'బ్యూటీ' నుంచి బ్యూటీఫుల్ సాంగ్ 'కన్నమ్మ'

వానరా సెల్యూలాయిడ్, మారుతీ టీం ప్రొడక్ట్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'బ్యూటీ'. గీతా సుబ్రమణ్యం, హలో వరల్డ్, భలే ఉన్నాడే ఫేమ్ జె.ఎస్.ఎస్. వర్ధన్ మాటలు, దర్శకత్వం వహించిన 'బ్యూటీ' చిత్రాన్ని అడిదాల విజయపాల్ రెడ్డి, ఉమేష్ కె ఆర్ బన్సాల్ నిర్మించారు. ఈ సినిమాకు కథ, స్క్రీన్‌ప్లేని ఆర్.వి. సుబ్రహ్మణ్యం అందించారు. ఈ చిత్రంలో అంకిత్ కొయ్య, నీలఖి పాత్ర హీరో హీరోయిన్లుగా నటించారు. ఇప్పటికే 'బ్యూటీ' చిత్రం నుంచి రిలీజ్ చేసిన పోస్టర్లు, మోషన్ పోస్టర్, గ్లింప్స్, పాటలు అన్నీ కూడా ఆడియెన్స్‌ను ఆకట్టుకున్నాయి. ఇక తాజాగా ఈ చిత్రం నుంచి ఓ బ్యూటీఫుల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. 'కన్నమ్మ కన్నమ్మ' అంటూ సాగే ఈ పాటను సనారే రాయగా.. ఆదిత్య ఆర్కే, లక్ష్మీ మేఘన ఆలపించారు. ఇక విజయ్ బుల్గానిన్ హృద్యమైన బాణీ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. పాట సాహిత్యం గానీ, పిక్చరైజేషన్‌గానీ, హీరో హీరోయిన్ల కెమిస్ట్రీగానీ ఎంతో అద్భుతంగా ఉంది. కన్నమ్మ పాట శ్రోతల్ని ఇట్టే ఆకట్టుకునేలా ఉంది. ఆయ్, మారుతీ నగర్ సుబ్రహ్మణ్యం వంటి హిట్ చిత్రాల్లో తనదైన మార్క్ క్రియేట్ చేసుకున్న అంకిత్ కొయ్య బ్యూటీ చిత్రంలో సోలో లీడ్‌గా అందరినీ మెప్పించేలా ఉన్నారు.

# ఘంటసాల రవికుమార్ కన్నుమూత



గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఘంటసాల రవికుమార్(72) కన్నుమూశారు. దివంగత దిగ్గజ గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు కుమారుడు ఘంటసాల రవికుమార్. ఆయన శనివారం మధ్యాహ్నం కార్డి యాక్ అరెస్టకు గురయ్యారు. వెంటనే ఆయనను ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, వైద్యులు పరీక్షించి ఆయన మృతి చెందినట్లు నిర్ధారించారని ఆయన ఏకైక కుమారుడు మొహీందర్ ఘంటసాల సదరు మీడియా సంస్థకు తెలి పారు. ఘంటసాల రవికుమార్ సౌండ్ రికార్డి స్టుగా ఉన్నారు. దూరదర్శన్‌తో పాటు సన్ టీవీ, జయా టీవీల్లో ప్రోగ్రామ్ మేనేజర్‌గా పనిచేశారు. తన కుటుంబ సభ్యులు విదేశాల నుంచి నగరానికి రావాల్సి ఉందని, అందు వల్ల అంత్య క్రియలు సోమవారం మధ్యాహ్నం జరుగుతాయని మొహీందర్ వెల్లడించారు. ఘంటసాల రెండవ భార్య కుమారుడే రవికుమార్.



**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**